




# న్యూస్-9®

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 57 | వెల : 4 | ఆదివారం 09 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# ఢిల్లీ పీఠంపై కమలదళం

## ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ

- ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం
- ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు
- జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరా మం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవి నతిని ఏర్పేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శని వారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు.

### ఆప్ నుంచి..కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

## ఇది ఢిల్లీ ప్రజలకు ముమ్మాటికీ పండగ రోజే

- ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తాం
- ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ
- బిజెపి కార్యాయలంలో విజయోత్సవ సభలో మోడీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** ఆప్‌నుంచి..కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తామన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢిల్లీ వికాస్ , విజన్ కోసం ముందుకెళ్తామన్నారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢిల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిన విషయం తెలిసిందే. మొత్తం70 కి పైగా అసెంబ్లీ స్థానాలకు బీజేపీ48 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ ను దాటి 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టబోతుంది. బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సాహ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు అమిత్ షా, నడ్డాలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఢిల్లీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..ఆప్ అరాచకాలు.. ఆడంబరాలకు ఇది అంతం అన్నారు.. మూడో సారి లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాం. మోదీ గ్యారంటీలను ఢిల్లీ ప్రజలు నమ్మారు.. షార్ట్ కట్ రాజకీయాలకు షాకిచ్చి ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

### బిజెపికి అభినందనలు తెలిపిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. 47 సీట్లలో బిజెపి ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్య ంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆ యన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఢిల్లీలో మారోమారు

# చేతులెత్తేసిన కాంగ్రెస్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** కాంగ్రెస్ మరోసారి ఢిల్లీలో చేతులెత్తేసింది. ఒకప్పుడు ఢిల్లీ కోటను అప్రతిహతంగా ఏలిన హస్తం పార్టీ వరుసగా మూడో సారి కూడా సున్నా సీట్లకే పరిమితమై రిక్త హస్తాలతో మిగిలింది. చివరకు ఢిల్లీలో ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారిపోయింది. పంతాలకు పోయి తాను అవమానం పాలవడమే కాకుండా ఆప్ పార్టీకి కూడా కష్టాలు తెచ్చిపెట్టింది. 2008లో చివరిసారిగా ఢిల్లీలో అధికారం సాధించిన కాంగ్రెస్ ఆ తర్వాత క్రమంగా బలహీన పడింది. వ్యూహా త్మకంగా కాంగ్రెస్ చేసిన తప్పులు ఆ పార్టీతో పాటు ఆప్‌ను కూడా ఢిల్లీ ఎన్నికల్లో దెబ్బకొట్టాయి. ఇండియా కూటమిలో భాగస్వా ములైన కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్యన కొర వడిన సమన్వయం బీజేపీకి కలిసి వచ్చింది. ఇన్నాళ్లూ ఆప్‌తో కలిసి బీజేపీని తిట్టిన కాంగ్రెస్, ఢిల్లీ ఎన్నికలకు వచ్చే సరికి ఆప్‌ను కూడా తీవ్రంగా విమర్శించింది. ఆ ద్వంద్వ నీతిని చాలా మంది హర్షించలేదు. అలాగే ఎన్నికల్లో నడిపించే నాయకుడు కూడా లేకుండా పోవడంతో కాంగ్రెస్ నామమాత్రపు పార్టీగా మిగిలిపోయింది. ఢిల్లీ పీఠాన్ని 1998లో గెలుచుకున్న కాంగ్రెస్ వరుస విజ యాలు సాధించి తనకు ఎదురు లేదని పించు కుంది. షీలా దీక్షిత్ నాయకత్వంలో 1998, 2003, 2008 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించింది. అయితే ఆ తర్వాత ఢిల్లీలో పరిస్థితి మారింది. 2012లో దేశ రాజధానిలో జరిగిన నిర్భయ ఘటన దేశం మొత్తాన్ని ఉలిక్కి పడేలా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతకు కారణమైంది. ఆ తర్వాత అన్నా హజారే, అరవింద్ కేజ్రివాల్ అవినీతిపై చేసిన వ్యతిరేక పోరాటం ఢిల్లీలోనే కాదు, దేశం మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించింది.

## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

### పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి

ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధు లను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారా మన్ ను భట్టి విక్రమార్క మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సప్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్య వస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్య వస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

## అసెంబ్లీ సాక్షిగా

## మాదిగలను అవమానించారు

### : మందకృష్ణ మాదిగ



**హైదరాబాద్,ఫిబ్రవరి8:** నిండు అసెం బ్లీలో కేసీఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్య మాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే, 40 నిమి షాల ప్రసం గంలో రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ పేరు తీయకుండా అవమాని ంచారన్నారని, ఎన్నో ఏళ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోదీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకు న్నారన్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోటా తనతో పాటే నడిచిందన్నారు. తన 30 ఏళ్ల పోరాటంలో జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాలపై పోరాటం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న నరేంద్ర మోదీని, ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటానని అన్నారు.

## త్వరలోనే పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

# కసరత్తు చేస్తున్న భారతీయ రైల్వే శాఖ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతున్నది. ఇప్పటికే పలుమార్గాల్లో సెమీహైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. సుదూర ప్రయాణాల్లో విప్లవాత్మక మార్పులను వందే భారత్ స్లీపర్ రైలు తీసుకువస్తుందని రైల్వేశాఖ పేర్కొంది. రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తొలి వందే భారత్ స్లీపర్ ముంబయి- అహ్మదాబాద్ మార్గంలో 540 కిలోమీటర్ల దూరం ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించింది. 16 కోచ్‌లతో రైలు పరుగులు తీసింది. త్వరలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. ట్రయల్ రన్‌కు సంబంధించిన డేటాను విశ్లేషించిన అనంతరం ఆర్‌డీఎస్ఓ్ ÷నైల్ ధ్రువీకరణ పత్రం జారీ చేయనున్నది. రైల్వే సేఫ్టీ కమిషనర్ రైలును గరిష్ఠ వేగాన్ని పరిశీలించనున్నారు. ఈ ఏడాది జనవరి తొలివారం రైలు కోటాలో 30-40 కిలోమీటర్ల స్వల్ప దూరంలో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సమయంలో రైలు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకుని వెళ్లింది. వందే భారత్ స్లీపర్ రైళ్లు రాబోయే కాలంలో రాత్రి ప్రయాణాన్ని పునర్నిర్వహించబోతున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రోటోటైప్ విజయవంతమైన ట్రయల్ రన్ పూర్తి చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది మరో తొమ్మిది వందే భారత్ ట్రైన్ సెట్స్‌ను ఉత్పత్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తుంది. ఏప్రిల్, డిసెంబర్ మధ్య ఐసీఎఫ్ డెలివరీ చేయనున్నది. ఈ రైలులో మూడు కేటగిరిలు అందుబాటులో ఉంటాయి. ఇందులో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. మొత్తం 1,128 బెర్తులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. గత నెలలో భారతీయ రైల్వేశాఖ 24 వందే భారత్ స్లీపర్ రైలు 50 రేకుల కోసం ఆర్డర్ వచ్చింది. రాబోయే రెండేళ్లలో సిద్ధమయ్యే అవకాశం ఉంది.

## ఢిల్లీ ఎన్నికల్లో

## కాంగ్రెస్‌కు చావుదెబ్బ

### : హరీశ్‌రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి8:** ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కొట్టారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యా నా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరా జయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడ తాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు.

## కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి

# వెళ్తే వెంటపడి మరీ తంతారు

### అసమర్థ పాలనతోనే వారికి ఈ దుస్థితి

### : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి8:** సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలన వల్ల ఆ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని, ఒకవేళ వెళితే మాత్రం వెంటపడి మరీ తం తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బ యట తిరిగే అవకాశం లేదని చెప్పారు. ప్ర జలు తిడుతున్న తిట్లకు రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్లు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని ఆరోపించారు. తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని చెప్పారు. సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్య కర్తల ఆత్మీయ సమావేశం శనివారం తెలం గాణ భవన్‌లో జరిగింది. స్థానిక ఎన్ని కలపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. 140ఎకరాల భూమి కోసం కొడంగల్‌లోని ఒక ఊరికి 450మంది పోలీసులను సీఎం రేవంత్ పంపించారని ఆరోపించారు. తెలంగాణలో పేదవాళ్లు బతుక వద్దా అని ప్రశ్నించారు. ఖచ్చితంగా వాళ్ల ఇళ్ల ను, దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడతా రని అన్నారు. అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడని.. కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అను బంధం ఉందని తెలిపారు.

## స్థానిక ఎన్నికలకు

### స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం



**హైదరాబాద్,ఫిబ్రవరి8:** స్థానిక సం స్థల ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఎన్నికల సం ఘం స్పీడ్‌ను పెంచింది. ఎన్నికల నిర్వ హణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మా స్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



## అబిడ్స్ పోలీస్ స్టేషన్ డిఐ నరసింహా పై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన డిఐ భార్య సంధ్య

**హైదరాబాద్ :**అదనపు కట్నం కోసం మానసికంగా , శారీరకంగా చిత్రహింసలు పెడుతున్నాడని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన బాధిత మహిళపెళ్లై 12 ఏళ్ళు అవుతుందని , తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని... అదనపు కట్నం తీసుకురకపోతే రెండో పెళ్లి చేసుకుంటానని బెదిరిస్తున్నాడని ఆవేదనగతంలో పాప పుట్టినప్పుడు లక్షన్నర డబ్బులు , తులం బంగారం తీసుకున్నాడంటున్న భార్య

## కుక్కల ద్వారా చిన్నారికి సోకిన వైరస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా :** కోనరావుపేట మండలం కనగర్తికి చెందిన చేపూరి శ్రీమేధ (4) అనే చిన్నారికి జ్వరం, అలర్జీ రావడంతో సిరిసిల్లలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు ఎన్ని పరీక్షలు చేసినా వ్యాధి నిర్ధారణ కాకపోవడంతో చిన్నారిని హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు "బ్రూసెల్లా ఇథిపికల్" అనే వైరస్ సోకిందని, ఇది సామాన్యంగా కుక్కలకు వచ్చే వైరస్ అని తేల్చారు.ఆ వైరస్ వచ్చిన కుక్కల మధ్య ఆడుకోవడంతో చిన్నారికి కూడా సోకి ఉంటుందని వైద్యులు వివరించారు

### ఢిల్లీలో గెలిచాం..

## తెలంగాణ గల్లీలో గెలుస్తాం..

### మహబూబ్ నగర్ ఎంపీ. డీకే అరుణ



**మహబూబ్ నగర్ :** ఢిల్లీలో పార్టీ విజయం తర్వాత జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ. అరుణ రియాక్షన్ – దేశంలో ప్రభంజనం మొదలైంది– ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ– మొత్తం 70 స్థానాల్లో 47 స్థానాలు గెలుచి చరిత్ర సృష్టించింది – హస్తినలో గెలుపు చరిత్రాత్మకం – తాను ప్రచారం చేసిన జనక్పురి, వికాస్పురి, రాజోరి గార్డెన్స్ లలో పార్టీ అభ్యర్థుల గెలుపుపై అరుణ హర్షం..– 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రత్మకమైనది – పదేళ్ల అవినీతి పాలనకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారు – పాలనపై ఈ దేశ ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందనడానికి ఇదే కారణం – ఢిల్లీలో ప్రజలంతా బీజేపీకి అండగా నిలిచారు – అభివృద్ధిని కోరుకుంటూ అవినీతి ఆప్ ను చీపురుతో ఊడ్చేశారు – అభ్యర్థులపై నమ్మకంతో ఓట్లేసిన గెలిపించిన ఢిల్లీ ప్రజలకు రుణపడి ఉంటాం – భారతీయ జనతాపార్టీపై ఢిల్లీ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం– హస్తినలో అవినీతి ఖతమైంది .. అభివృద్ధికి భీజం పడింది– ఇదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా గెలుస్తాం – ఈ దేశంలో మార్పు మొదలైంది.. ఢిల్లీ నుంచి గల్లీ దాక మేమే గెలుస్తాం అందుకే ఆదరించారు.. ఢిల్లీ ప్రజలు అభివృద్ధిని కోరుకున్నారు. గత పదేళ్ల ఆప్ పాలనలో ఢిల్లీలో చాలా ప్రాంతాల్లో మంచి నీళ్లు , కరెంట్ సమస్యలు తీరలేదు.. ఢిల్లీ ప్రజలు డబల్ ఈజీన్ సర్కార్ తో అభివృద్ధి సాధ్యమని నమ్మారు, గెలిపించారు..అభివృద్ధిని కోరుకున్నారు కాబట్టే ని అక్కడి ప్రజలు గెలిపించారు కాంగ్రెస్ ఖతం అయినట్లే– కాంగ్రెస్ పార్టీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదు – దేశంలో ప్రతిపక్ష పార్టీ లా కాంగ్రెస్ పార్టీ వ్యవహించడం లేదు ఇవీ కామనే– గెలిచినప్పుడు చిల్లర ఆరోపణలు చేయడం కాంగ్రెస్, అప్ కు అలవాటే – వాళ్ళు గెలిస్తే ఇవేవి గుర్తుకు రావా..? తప్పులు తెలుసుకోవాలి– కేజ్రీవాల్ చేసిన అవినీ తిని ప్రజలు గుర్తించారు – అందుకే ఓటుతో బుద్ధి చెప్పారు – అధికారం ఉందని విర్రవీగితే ఫలితం తెలంగాణలో బిఆర్ఎస్ ఢిల్లీలో ఆప్ గతే – ఇప్పటికైనా ఆరోపణలు మానుకొని చేసిన తప్పులు తెలుసుకోవాలి – కేజర్విల్ చేసిన మోసాలు, అవినీతే ఆయనకు ఈ పరిస్థితి తెచ్చింది – ఓడిపోయిన వాళ్ళు పిచ్చి మాటలు మాట్లాడటం సదాహరణమే ఢిల్లీ టూ గల్లీ వరకు పక్కా– ఢిల్లీ గెలుపు ప్రభావం తెలంగాణ పై తప్పక ఉంటుంది – కాంగ్రెస్ ఢిల్లీలో ఒక సీటు కూడా గెలవలేకపోయింది – హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ లోనూ కాంగ్రెస్ కు పరభావం తప్పలేదు – మొన్న హార్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ లాగే.. రేపు తెలంగాణలోనూ %దీభీ% జెండా ఎగరేస్తాం

## జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మీ సస్పెండ్

**వరంగల్, 8 ఫిబ్రవరి 2025.** వరంగల్ జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ అదే కార్యాలయంలో పని చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. శోభన్ కుమార్ కు డిటిఓ వరంగల్ గా పూర్తి ఆదనవు బాధ్యతలు ఇస్తూ
రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.
విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిను ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వానికి సరెండర్ చేయగా, ప్రభుత్వం లక్ష్మీ ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ రాష్ట్ర రవాణా కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించింది.

## – వాగ్దేవిలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**హనుమకొండ :** హనుమకొండ లోని ప్రముఖ వాగ్దేవి విద్యాసంస్థల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాల నందు శనివారం ది.వి.08-02-2025 నాడు ఫార్మాడి ఆరవ సంవత్సరం ఇంటర్న్షిప్ విద్యార్థులకు "క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్, వర్క్ షాప్ ఆన్ ఇన్నోవేషన్స్ ఇన్ ఫార్మకోవిజిలెన్స్ మరియు విదేశాలలో విద్యా మరియు ఉద్యోగ అవకాశాలు" అనే అంశంపై డిపార్ట్మెంట్ ఆఫ్ క్లినికల్ ఫార్మసీ అండ్ ఫార్మా డి వారు కార్యశాల నిర్వహించినారు. ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా రాజశేఖర్ దంతా– 4 ఫార్మా సొల్యూషన్స్ హైదరాబాద్, డాక్టర్ ఏ. మహేష్ – క్రిస్టల్ ఓవర్సీస్ కన్సల్ట్స్ మరియు వీ. మహేష్– ప్రైవేట్ లిమిటెడ్ వారు విచ్చేసి విద్యార్థులకు కార్యశాల మరియు క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వివిధ ఫార్మసీ కళాశాలల విద్యార్థులు, ప్రిన్సిపల్ డాక్టర్ కే. శ్రీనివాసరెడ్డి, హెచ్. ఓ. డి. డాక్టర్ బి. ఎస్. శరవణభవ, కోఆర్డినేటర్ డాక్టర్ ఈ. వెంకటేశ్వర్లు, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. పావని, డాక్టర్ ఏ. మకరంద, డాక్టర్ సఫియా నసీర్, డాక్టర్ జి. లావణ్య మరియు డాక్టర్ వి స్నేహప్రియ పాల్గొన్నారు. వివిధ కళాశాలల నుంచి హాజరైనటువంటి పదిమంది విద్యార్థులకు మరియు వాగ్దేవిలో చదువుకున్న ఐదుగురు విద్యార్థులకు ఫార్మా కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకున్నారు. ఈ విద్యార్థులు ఫార్మాడీ కోర్స్ పూర్తి అయిన వెంటనే ఉద్యోగాలలో చేరవచ్చును. క్లినికల్ సాస్ మరియు ఫార్మకోవిజిలెన్స్ యొక్క ప్రాముఖ్యత, నేర్పరితనం మరియు విద్యార్థులు పేషంట్లతో వ్యవహరించవలసిన లక్షణాలు ఈ కార్యశాలలో నేర్చుకొనబడినవి. ఈ కార్యక్రమాలను ఇంత ఘనంగా నిర్వహించినందుకు ప్రిన్సిపల్ డాక్టర్ కే.శ్రీనివాస్ రెడ్డిని, హెచ్.ఓ.డి. డాక్టర్ బి.ఎస్ శరవణభవను మరియు ఫార్మకాలజీ హెచ్.ఓ.డి. డాక్టర్ ఈ. వెంకటేశ్వర్లును కళాశాల సెక్రటరీ కం కరస్పాండెంట్ డాక్టర్ సిహెచ్ దేవేందర్ రెడ్డి గారు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ వాహిని దేవి గారు అభినందించారు.




## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో.. వరంగల్ డీటీసీ అరెస్టు


డీటీసీ పుప్పాల శ్రీనివాస్

**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించిన ఆస్తులున్నాయని గుర్తించి అరెస్టు చేశారు.వరంగల్, జగిత్యాల, హైదరాబాద్లలో ఏకకాలంలో ఏసీబీ సోదాలుఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించిన ఆస్తులున్నాయని గుర్తించి అరెస్టు చేశారు. హనుమకొండ పలివేల్పుల రహదారిలోని దుర్గా కాలనీలో ఉంటున్న శ్రీనివాస్ ఇంటికి ఉదయం 9 గంటలకు చేరుకున్న అనిశా అధికారులు ఆదాయ పత్రాలు, దస్తావేజులు, స్థిర, చరాస్తులకు సంబంధించి విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాస్ స్వస్థలమైన జగిత్యాలతో పాటు హైదరాబాద్లోని ఆయన నివాసంలోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. సుమారు 10 గంటలపాటు ఆయన్ను విచారించారు. ఇంట్లోని పలు దస్తావేజులు పరిశీలించిన అనంతరం హసన్పర్తి మండలం చింతగట్టు క్యాంపులోని జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి తీసుకుని వచ్చి పలు అంశాలపై సమాచారాన్ని సేకరించారు. అనంతరం తిరిగి ఆయన్ను ఇంటికి తీసుకెళ్లారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగాయి.

**రూ.4.04 కోట్ల అక్రమాస్తుల గుర్తింపు**

అనిశా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రూ.4.04 కోట్ల అక్రమాస్తులు గుర్తించారు. ఇందులో ఐదు వేర్వేరు ప్రాంతాల్లో 15 ఎకరాల వ్యవసాయ భూమితోపాటు 16 ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. ఈ మేరకు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి పుప్పాల శ్రీనివాస్ను అరెస్టు చేశారు. గతేడాది ఫిబ్రవరిలో ఉమ్మడి వరంగల్ డీటీసీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన అంతకుముందు హైదరాబాద్ రవాణాశాఖ కార్యాలయంలోపనిచేశారు.

## నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో నిర్మాణాల అనుమతుల కోసం పరిశీలన.....**



**హనుమకొండ :** నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా పరిధిలోని హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో నిర్మాణాల అనుమతుల మంజూరు కోసం దరఖాస్తులు సమర్పించిన నేపథ్యం లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. భవన నిర్మాణ అనుమతుల కోసం హన్మకొండ పరిధి లో హంటర్ రోడ్, కాకతీయ యునివర్సిటీ సమీపం లోగల శ్రీ సాయినగర్ కాలనీ వరంగల్ పరిధి మెట్ల బావి ఆరేపల్లి ప్రాంతాలలో కమిషనర్ పర్యటించి కొలతలు వేసి పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగరవాసులు భవన నిర్మాణాలు చేపట్టడానికి టిజీ–బిపాస్ ద్వారా అనుమతుల జారీ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వారు నమోదు చేసిన వివరాలు సరి పోల్చుకొని వాస్తవ సమాచారం నమోదు జరిగిందో లేదో తెలుసుకొని చట్టం లో పేర్కొన్న నిబంధనల మేరకు నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తే, బడా భవన నిర్మాణాలకు అక్యుపెన్స్ సర్టిఫికెట్ తో పాటు నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడెకర్ ఏసీపీ రజిత తదితరులు పాల్గొన్నారు.

## కె.యు.రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సెమినార్

**– జాతీయ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరించిన కె.యు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాపరెడ్డి**




**హనుమకొండ :**కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి 21, 22 తేదీలలో "భారత సమాజంలో సంకీర్ణ రాజకీయాలు మరియు ప్రజాస్వామ్యం "అనే అంశంపై నిర్వహించబోయే జాతీయ సెమినార్ బ్రోచర్ లను శనివారం కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాపరెడ్డి,కె.యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, కేయూ సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ టి.మనోహర్ లు ఆవిష్కరించడం జరిగింది.ఈసందర్భంగా కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాపరెడ్డి మాట్లాడుతూభారతదేశంలో 1960 చివరి దశకం నుండి నేటి 2025 వరకు ప్రాంతీయ పార్టీల భాగస్వామ్యంతో సంకీర్ణ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇది భారత సమాఖ్య స్ఫూర్తిని మరింత పెంపొందిస్తుందన్నారు. ప్రజాస్వామ్యం మరియు జాతీయ ప్రభుత్వాలకు మూల స్తంభాలుగా ప్రస్తుతం ప్రాంతీయ పార్టీలు కీలకంగా మారాయన్నారు.
ప్రస్తుత రాజకీయ పొత్తులు ప్రాంతీయ స్థాయిలో మరొకటి జాతీయస్థాయిలో కొనసాగుతున్నాయని, జాతీయ కూటమి ప్రభుత్వాల్లో ఎక్కువ వాటాను కలిగి ఉన్న ప్రాంతీయ పార్టీలు తమ ప్రాంతీయ ప్రయోజనాలే ధ్యేయంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు.కానీ ఇటీవలి రాజకీయ పొత్తులు దేశ ఫెడరలిజం లేదా ప్రజాస్వామ్య సమగ్రత యొక్క స్ఫూర్తిని పెంపొందించడం కంటే అధికారాన్ని సాధించడమే ముఖ్యంగా కనబడుతున్నది. ఇలాంటి సందర్భంలో ప్రాంతీయ పార్టీల రాజకీయ అధికార ప్రభావంతో పాటు, రాజకీయ నిర్మాణాలు మరియు జాతీయ అభివృద్ధిపై వాటి ప్రభావం గురించి చర్చించడం చాలా కీలకం అన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రాంతీయ పార్టీలు లేకుండా ప్రభుత్వాలు కొనసాగలేని స్థితి కనబడుతున్నదని అన్నారు.కేయూలో ఐ.సి.ఎస్. ఎస్.ఆర్. న్యూఢిల్లీ, తెలంగాణ హయ్యార్ ఎడ్యుకేషన్ కౌన్సిల్(టిజిసిహెచ్ఈ) మరియు కె.యు.యూజీసీ సహకారంతో రెండు రోజులపాటు నిర్వహించే జాతీయ సదస్సు కు విద్యార్థులు, పరిశోధకులు,మేధావులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సంజీవ, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, రీసెర్చ్ స్కాలర్స్
బి.నరసింహారావు, కేతపాక ప్రసాద్, రూబీనా, కల్లేపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.
హెల్మెట్, రాంగ్రూట్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్..

## రాంగ్రూట్ వెళ్తున్న 74 మంది వాహనాదారులకు జరిమానా




**మంథని /పెద్దపల్లి, చేరాల రవీందర్ నేత , ఫిబ్రవరి - 08 ( న్యూస్ 9):**పెద్దపల్లి పట్టణంలో ప్రధాన రహదారులపై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. గాయల పాలు అవుతున్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దానిలో భాగంగా పెద్దపల్లి లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రాంగ్ రూట్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాంగ్ రూట్ లో వెళ్తున్న 74 మంది వాహనదారుల కు జరిమానాలు విధించడం జరిగింది. అనంతరం వారికి అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు.దగ్గరే కదా.. రాంగ్ రూట్ లో వెళ్దాం, ఏమీ కాదులే అని అనుకుంటున్నారు. అర్జంట్ పని ఉంది రాంగ్ రూట్ లో ప్రయాణం చేయడం మీతో పాటు ఎదుటి వాహనదారులకు చాలా ప్రమాదం అని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు సీఐ అన్నారు . గత జనవరి మాసంలో నెల రోజులు అవగాహన అన్ని వర్గాల ప్రజలకు కల్పించినాము. పట్టణం లో ని జంక్షన్ లలో రాంగ్ రూట్ లో వెళ్లరాదని ఫ్లెక్సీ లు కూడా ఏర్పాటు చేసిన ప్రజలలో మార్పు రావటం లేదని, రేపటి నుండి ఎవరినైనా రాంగ్ రూట్ ప్రయాణం చేస్తే బారీగా జరిమానాలు విధించడం తో పాటుగా వాహనాలు సిజ్ చేయడం జరుగుతుంది, రాంగ్ రూట్ వెళ్లే వారి వలన సరైన మార్గం లో వెళ్లే వారికి ప్రమాదం ఉంది. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

## ఆదివారం నుండి ప్రారంభం కానున్న చెరువుగట్టు పర్వదిన బ్రహ్మోత్సవాలు

భక్తులపై సదుపాయాలపై మరియు శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా కలెక్టర్,ఎస్పీ పరిశీలన...



**నల్గొండ 08 ఫిబ్రవరి, ( న్యూస్ 9 )** నల్లగొండ జిల్లాలోని జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అవరోధాలు,లోపాలు లేకుండా ప్రభుత్వం నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం అధికారులను ఆదేశించారు.శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ తో పాటుగా ఇతర సంబంధిత ప్రభుత్వ అధికారులతో కలిసి స్వయంగా చెరువుగట్టును సందర్శించడం జరిగింది.గతంలో సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఇప్పుడు ఆదేశాల మేరకు తమ తమ వారి బాధ్యతలను నిర్వర్తించేలా మరియు భక్తులకు ఎటువంటి సౌకర్యాలతో కూడిన ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు కల్పించాలని పలు అంశాలను సూచించడం జరిగింది.అలాగే ఆ అంశాలను పునర్వ్యవస్థీకరించడం జరిగింది.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ఫిబ్రవరి - 08 (న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్లో సోమవారం నాడు 2025, ఫిబ్రవరి 10 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు , ప్రజలు దీనిని గమనించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి....

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్ నేత , ఫిబ్రవరి-08 (న్యూస్ 9):** రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి సీజన్ లో సాగు విస్తీర్ణం, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 37000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని ప్రణాళికలు తయారు చేసి సరఫరా కోసం అన్ని మండలాల్లో సమగ్రచర్యలు చేపట్టామని అన్నారు.మార్కెఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, జిల్లా కోపెరేటివ్ మార్కెటింగ్ సోసైటీస్, రైతు ఉత్పత్తిదారుల సంస్థలుద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో యూరియా కొరత ఉందని వచ్చిన వార్త పూర్తిగా అవాస్తవమని, రైతులు యూరియా కొరకు బారులు తీయడం అనేది పెద్దపల్లి జిల్లాలో ఎక్కడా జరగడం లేదని , యూరియా అమ్మకాలు జరిగే ప్రక్రియ లో భాగంగా ఈ–పాస్ మెషిన్ లో రైతుల వేలి ముద్రలు తీసుకొని, తదుపరి కాష్ కౌంటర్ లో నగదు చెల్లించి పక్కన వున్నా గోడౌన్ లో యూరియా బస్తాను తోసుకోవడం జరుగుతుందని, ఈ ప్రక్రియ లో వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయం ఎక్కడైనా లేనపుడు కొంత సమయము పట్టడం జరుగుతుందని అన్నారు.
యాసంగి సీజన్ లో అక్టోబర్ 1,2024 నుండి ఫిబ్రవరి 8,2025 వరకు 28293 మెట్రిక్ టన్నుల యూరియా మన జిల్లాకు రావడం జరిగిందని, రైతులకు ఇప్పటి వరకు 22 వేల 720 మెట్రిక్ టన్నులు అమ్మడం జరిగిందని, జిల్లాలో ప్రస్తుతం 5573 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నాయని, ఫిబ్రవరి మార్చ్ నెలలో మరో 11 వేల 531 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు వస్తుందని కలెక్టర్ తెలిపారు.రైతుల అవసరాలను సకాలంలో తీర్చేందుకు మార్క్ ఫెడ్ వద్ద 2759 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ నిల్వలు సిద్ధంగా ఉన్నాయని, ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. యూరియా సరఫరా అనేది నెల సప్లై ప్లాన్ ప్రకారం ప్రతి రోజు సరఫరా ఉంటుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరంలేదు. జిల్లా యంత్రాగం , జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా మీ 'మండల వ్యవసాయ అధికారిని" సంప్రదించవచ్చని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## కొత్తవారు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

**హైదరాబాద్,ఫిబ్రవరి8:**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించిన పథకాల్లో రైతు భరోసా ఒకటి. ఈ పథకం కింద రాష్ట్రంలోని రైతులకు ఏడాదికి రెండు సీజన్ లలో ఎకరానికి రూ. 6వేలు చెప్పున పెట్టుబడి సాయం అందిస్తోంది. తొలి విడతలో ఎకరం భూమి ఉన్న రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం ప్రారంభించారు. క్రమంగా సాగుకు యోగ్యమైన భూమి ఉన్న అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రైతుల సంఖ్య పెరిగింది.. బీఆర్ఎస్ హాయాంలో తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి సాగుకు యోగ్యం కాని భూములను తొలగించారు. దీంతో రైతు భరోసా నిధుల జమకు కొంత ఆలస్యం అయింది. అయితే పెట్టుబడి సాయం పొందే రైతుల సంఖ్య మాత్రం పెరిగినట్లు అధికారుల లెక్కలు చెప్తున్నాయి. జనవరి 26న రైతు భరోసా పథకం ప్రారంభోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాలో 563 గ్రామాల్లో 9లక్షల 48వేల 333 ఎకరాలకు రూ.4,41,911 మంది అన్నదాతలకు రూ. 6వేల చొప్పున రూ. 569 కోట్ల పెట్టుబడి సాయం అందించారు. తొలుత ఎకరం భూమి ఉన్న రైతులు, ఆ తర్వాత ఆపైన ఉన్నవారికి క్రమంగా నగదు జమ అవుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రైతు భరోసా డబ్బులు రాలేదా..? రైతు భరోసా డబ్బులు జమ కాని రైతులు సంబంధిత ఏఈఓ,ఏఓ లను సంప్రదించాలి. వాళ్లు సాంకేతిక కారణాలు ఏమైనా ఉన్నాయా ? చూసి వాటిని పరిష్కరించి సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని అధికారులు సూచించారు.

## నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన వాహనం ఏర్పాటు





**రావులపాలెం:** రావులపాలెం,అభాగ్యులకు నిరుపేదలకు ఆకలి తీర్చేందుకు మానవత్వంతో ముందుకొచ్చి అన్నదాన వాహనాన్ని ఏర్పాటు చేసిన టీమ్ నేను సైతం సేవా సంస్థ సభ్యులు వాహనాన్ని ప్రారంభించిన బండారు సోదరులు నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన వాహనాన్ని మండలం పరిధిలోని ఊబలంకలో శుక్రవారం నాడు కొత్తపేట నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యానందరావు,జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు చేతులు మీదుగా ప్రారంభించారు.అనంతరం కాలినడకన వాడపల్లి వెళ్తున్న భక్తులకు అల్పాహారం అందజేశారు ఈ సందర్భంగా బండారు సోదరులు మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకోవడానికి నడచి వెళ్లే భక్తులకు ఈ అన్నదాన సదుపాయాన్ని ఏర్పాటు చేసిన సంస్థ సభ్యులను అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని సేవలను ప్రజలకు అందించాలని సత్యానందరావు. శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతురాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ,టీడీపీ మండల అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట స్వామి, తాడి నాగ మోహన్ రెడ్డి, సేవా సంస్థ సభ్యులు అంబటి కిషోర్. అవినాష్ చౌదరి. తిరుమల శ్రీను. జనసేన పార్టీ వీర మహిళ సమాజ సేవకురాలు గంగ్రోతు దుర్గాదేవి. తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి గెలిచిన సందర్భంగా విజయోత్సవాలు

### కాసాలా తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ఘనంగా ఉత్సవాలు





**హత్నూర మండలం ఫిబ్రవరి 8 :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ఘన విజయాన్ని పురస్కరించుకొని బిజెపి పార్టీ నాయకులు కాసాల12వ వార్డ్ తెలంగాణ చౌరస్తా కూడలిలో బాణా సంచలు కాల్చి, సీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు ఘనంగా జరుపుకున్నారు... ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ. అంచనాలకు తగ్గట్లుగానే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యతను చూపిస్తూ విజయం పథంలో దూసుకుపోయింది. బీజేపీకి ఇది చారిత్రాత్మక విజయమని తెలిపారు. ఆప్‌ను చిత్తుగా ఓడించడం గొప్ప ఆనందం ఇచ్చిందని తెలిపారు. గత ఎన్నికల తీర్పునకు భిన్నంగా డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. మరోసారి మోదీ నాయకత్వానికి ఢిల్లీ ఓటర్లు జైకొట్టారని అన్నారు. ఆఫ్ వాగ్దానాలను ప్రజలు విశ్వసించలేదని అన్నారు. అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. ఆప్ నేతలు అధికార దుర్వినియోగం చేశారని విమర్శించారు. సామాన్యుడిని అని చెప్పుకునే కేజ్రీవాల్ ఆడంబరాలకు పోయి అవినీతికి పాలనలో కురుకుపోయారు అన్నారు. పోటీ చేసిన స్థానంలో గెలుపుకోసం ఆరాటపడే స్థాయికి కేజ్రీవాల్ దిగజారిపోయారు. ఢిల్లీ ప్రజలు ఆప్‌కు చెంప పెట్టులాంటి తీర్పు ఇచ్చారని అన్నారు. ఢిల్లీలో బీజేపీ పార్టీ మోడీ నాయకత్వంలో ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తుంది అన్నారు. మోదీ అంటేనే విశ్వాసం, నమ్మకం ఇచ్చిన హామీలను అమలు చేస్తారాని చెప్పారు. ప్రజలకు మేలు చేసేలా బిజెపి పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ అయితే ఒక స్థానంలో కూడా గెలవలేకపోయింది కనీసం ఒక అసెంబ్లీ స్థానంలో కూడా రెండో స్థానంలో లేదు చేసిన ప్రతి చోట మూడో స్థానంలో ఉండిపోయారు అన్నారు. సంబరాలు చేసుకొని పేద ప్రజలకు స్వీట్లు కూడా పంచారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి డిజిటల్ హెల్త్ సెంటర్- ఆరోగ్యమిత్ర అంకుర సంస్థతో ముందడుగు...





**నల్గొండ 08 ఫిబ్రవరి, ( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం గ్రామీణ ప్రాంతంలోని మహిళల ఆరోగ్యాం పట్ల అవగాహణ కల్పించేందుకై అలాగే వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు ఆరోగ్య మిత్ర హెల్త్ కేర్ స్టార్టప్ సంస్థ ద్వారా చేపట్టే కార్యక్రమం అభినందనియమని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై.శేఖర రెడ్డి ఈ సందర్భంగ ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమం నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీటీడీ ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన మినీ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తదనంతరం వారికి సర్టిఫికెట్లను అందించడం జరిగిందని ఈ సర్టిఫికెట్లు పొందిన వారు ఆయా గ్రామాలలోని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అనారోగ్య సమస్యలపై సలహాలు సూచనలు చేస్తూ వారికి సహాయ సహకారాలు అందించడానికి ఎంతగానో ఉపయోగపడతారని తెలియజేయడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆరోగ్య సమస్యలకు సంబంధించిన ప్రభుత్వం అందించే పలు పథకాలను వివరించి వారికి సహకారం అందించడానికి సహకరిస్తారని దీని మూలంగా గ్రామాలలోని పేదలకు ఆర్థిక భారం తగ్గటంతో పాటుగా సరైన సమయంలో సరైన సమాచారం అందించడానికి ఎంతగానో ఉపయోగపడతారని తెలియజేయడం జరిగింది. అలాగే పలు అనారోగ్య సమస్యలపై బాధపడే వారికి సంబంధిత డాక్టర్లకు ఆన్లైన్ల ద్వారా అపాయింట్మెంట్ నమోదు చేసి సమస్యను సత్వరమే పరిష్కరించడానికి ఎంతగానో ఉపయోగపడతారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిటల్ హెల్త్ కేర్ స్టార్ట్ అప్ సీఈఓ డాక్టర్ భారి నరేష్, ఆరోగ్య మిత్ర డైరెక్టర్ వింజం సతీష్, డిపిఎం అరుణ్ కుమార్, డెవలప్ మెంట్ ఆఫీసర్ సీతారామరాజు, దేవులపల్లి పద్మ, ఎస్ ఎస్ ముఖేష్, ఆరోగ్యం మిత్ర శిక్షణ పొందిన సభ్యులతో పాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

## మోడల్ స్కూల్ రీస్ట్రక్చర్ కు అనుమతి



**తిరుపతి,ఫిబ్రవరి 8(న్యూస్9 ప్రతినిధి)** తిరుపతి అర్బన్ మండలంలో మోడల్స్ స్కూల్స్ రిజిస్ట్రక్చర్ చేయడానికి అనుమతి రావడం ఆనందంగా ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (మంగళం ట్రెండ్స్) ప్రధానోపాధ్యాయుడు సి.కేశవులునాయుడు హర్షం వ్యక్తంచేశారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. అర్బన్ మండలంలో మోడల్ స్కూల్స్ రిజిస్ట్రక్చర్ చేయడానికి అనుమతి కోసం తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కె. బాలాజి, మండలంలోని 8 సిఆర్సిహెచ్ఎం లతో కలిసి సవివరంగా వివరించి ఎమ్మెల్యే ఆమోదం పొందడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే తమ విన్నపాన్ని అర్థం చేసుకుని సానుకూలంగా స్పందించినందుకు హెచ్ఎం లందరి తరపున ఎమ్మెల్యేకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కేశవులు నాయుడు తెలిపారు.కార్యక్రమంలో సిఆర్సిహెచ్ఎం లు వంశి రాజు,జి.మునిశేఖర్, జనార్ధన్ రెడ్డి,కృష్ణ కుమార్,ముని శారద పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

### -శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్

**తిరుపతి,ఫిబ్రవరి 8 (న్యూస్9 ప్రతినిధి)**కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగానికి అవసరమైన ఇంగ్లీష్, అలాగే కార్పొరేట్ కంపెనీలకు సంబంధించిన నైపుణ్యం (స్కిల్స్) అలాగే కంప్యూటర్ శిక్షణను 45 రోజులపాటు ఉచితంగా అందించి కార్పొరేట్ సంస్థకు పంపుతామని తిరుపతికి చెందిన శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడానికి ఇంటర్మీడియట్ (పాస్ లేదా ఫెయిల్) చదివిన తిరుపతి, పరిసర ప్రాంతాల యువతీ యువకులు 18 నుండి 20 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. శిక్షణ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి 9వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1-30 గంటలకు స్థానిక తన పల్లి రోడ్డు లోని తాజ్ హోటల్ నందు హాజరు కావాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డ్,పదవ తరగతి మార్క్ లిస్ట్,రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీలు,పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు వ్యక్తిగత మొబైల్ నెంబర్ సమర్పించాలన్నారు. కావున ఆసక్తి కలిగిన అభ్యర్థులు 9000469989(శాంతస్పూర్తి సేవ ఫౌండేషన్) నెంబర్ను సంప్రదించాలని సురేష్ కోరారు.

## 26 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### -ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్



**తిరుపతి,ఫిబ్రవరి 8 (న్యూస్9 ప్రతినిధి)** కరకంబాడి సమీపంలోని నెలవాగు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో డంప్ చేసి ఉంచిన 26 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు తిరుపతి రేంజ్ అటవీ క్షేత్రాధికారి బి.సుదర్శన్ రెడ్డి తెలిపారు.వీరికి అందిన రహస్య సమాచారం మేరకు తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ ఆదేశాలతో శుక్రవారం రాత్రి సిబ్బందితో కలిసి కరకంబాడి వద్ద ఉన్న రైల్వే బ్రిడ్జి వద్దకు చేరుకొని కాపుకాశామన్నారు.రాత్రి 10 గంటల ప్రాంతంలో రెండు ద్విచక్ర వాహనాలలో నలుగురు వ్యక్తులు దాచి ఉంచిన ఎర్రచందనం దుంగలను బయటకు తీస్తుండగా, అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిలో రఘు అనే వ్యక్తి పారిపోయాడని తెలిపారు.రెండు మోటార్ సైకిల్ లను, అలాగే 26 ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు వాహనాలతో సహా ఎర్రచందనం దుంగల విలువ సుమారు 26 లక్షల రూపాయల విలువ ఉంటుందని రేంజ్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ దాడులలో తిమ్మినాయుడుపాలెం సెక్షన్ ఎఫ్ ఎస్ ఓ రమేష్ బాబు,ఎఫ్ బి ఓ లు వెంకటేశ్వరరావు, కిషోర్ కుమార్,సురేష్ బాబు, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు

## పలు శుభకార్యాలకు హరే శ్రీనివాస కోలాట బృందానికి ఆహ్వానం....





**న్యూస్ 9 ప్రతినిధి, మహబూబాబాద్ జిల్లా,** కురవి మండలం, తిరుమలాపురం గ్రామంలో అరే శ్రీనివాస కోలాట బృందం చే గజమహోత్సవం కోలాటం మాస్టర్ పేరాల శ్రీకాంత్ కన్నా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిరుమలపురం గ్రామంలో 26 మంది మహిళలు నెల రోజుల నుండి కోలాటం నృత్యాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుమలపురం గ్రామంలో శుక్రవారం ఉదయం గౌరీ పూజ అనంతరం గద్దె పూజ ఉత్సవ భరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాళ్ళకి గజ్జల ధాత గా బొమ్మగాని నారాయణ (డీలర్ ), చీరల దాతగా దేవి నారాయణ, ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన కళ్లెపు సుధాకర్, ( మాజీ ఉపసర్పంచ్ ), %ఎ ఎ% గౌస్, బొమ్మగాని నారాయణ, గ్రామ పెద్దల సహకారంతో విజయవంతం చేశారు. కోలాట బృందం లీడర్ పూల శ్రీనివాస్, పూల వెంకన్న, కల్లెపు సంపత్, సువర్ణ, కోర్నివినోద కోర్ని సరిత, దేవి రజిత, పూల ఉపేంద్ర, కోర్ని సారక్కసమ్మక్క, ఆదిలక్ష్మి, తిరుపమ్మ, దేవి రజిత, పూల సుమ, వెంకటమ్మ, పూల ఉపేంద్ర, సింధూజ, లలిత, విజయ,దేవి సిర్మానీ, కోర్ని వెంకటమ్మ గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హరే శ్రీనివాస కోలాట బృందం ను పలు శుభకార్యాలకు ఆహ్వానించుటకు సంప్రదించగలరు. సెల్ 9014021044

## కొత్త రేషన్ కార్డుల కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు

**హైదరాబాద్:** కొత్త రేషన్ కార్డుల కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపిన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంఅలాగే.. 'మీసేవ'లో దరఖాస్తుకు వెసులుబాటు కల్పించిన పౌర సరఫరాల శాఖ రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం కల్పించిన కాంగ్రేసు ఇందిరమ్మ ప్రజా పాలన ప్రభుత్వంఏ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఏఐసిసి సభ్యులు,సీనియర్‌కాంగ్రేస్ నాయకులు..

## ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ గా ధరావత్ స్వామి నాయక్




**మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ధరావత్ స్వామి నాయక్ మీద నమ్మకంతో ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ గా ప్రకటించినందుకు స్వామి నాయక్ ప్రత్యేకంగా కేఎల్ఆర్ (మాజీ ఎమ్మెల్యే ) గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..


## ఎమ్మెల్సీ రామచంద్రారావును సన్మానించిన మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్



**మేడ్చల్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపునకు అందరు కృషి చేయాలన్న ఎమ్మెల్సీ రామచంద్రారావు కరీంనగర్ లో నిర్వహించిన బిజెపి సమావేశానికి వెళ్తున్న ఎమ్మెల్సీ రామచంద్రారావును తూంకుంట మున్సిపాలిటీ లోని దొంగల మైసమ్మ చౌరస్తా వద్ద బిజెపి జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ రామచంద్రారావు మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో బిజెపి రోజురోజుకు అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో పటిష్టంగా తయారవుతుందని తెలిపారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపునకు అందరు కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, శామీర్ పేట మండల అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునగనూరులో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవం

**ఇబ్రహీంపట్నం:** కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి: వరికుప్పల సుధాకర్ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరులో కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం



అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి సంకల్పించిన మన గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి లి, ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ లిశ్రీ మల్‌రెడ్డి రాంరెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ మల్ రెడ్డి యాది రెడ్డి, యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,తమ కుటుంబ సమేతంగా హాజరై ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ శుభ సందర్భంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు భారీ సంఖ్యలో హాజరై, ఆలయ నిర్మాణ కార్యక్రమానికి తమ మద్దతు తెలియజేశారు. ఎల్లప్పుడూ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మన గౌరవ ఎమ్మెల్యే మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆలయ నిర్మాణం ద్వారా సమాజానికి శ్రేయస్సు చేకూరాలని ఆకాంక్షించారు.

ఈ మహోత్సవ కార్యక్రమం భక్తుల ఉత్సాహం, భజనలు, మంగళ వాద్యాలతో ఆనందంగా, భక్తి పరవశంగా సాగింది. శంకుస్థాపన అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ నిర్వహించి, ఈ పవిత్ర సందర్భాన్ని మరింత ఘనంగా నిర్వహించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్




**హైదరాబాద్,ఫిబ్రవరి8:** స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎన్నికలకు కేడర్‌ను గులాబీ పార్టీ సిద్ధం చేస్తోంది. శనివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో వికారాబాద్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌కు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని గులాబీ పార్టీ పట్టుదలతో ఉంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్ ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల ఎన్నికలపై కారు పార్టీ దృష్టి సారించింది. మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం ఆదివారం జరగనుంది. ఆదివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. బీసీల కులగణనతోపాటు ప్రస్తుత రాజకీయాలపై బీఆర్ఎస్ తరఫున కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మహాకుంభమేళాకు ప్రత్యేక రైళ్లు నంద్యాల ఎంపీ శబరి



**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 8 :** మహా కుంభమేళాకు వెళ్ళే నంద్యాల జిల్లా భక్తులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పిందని, జిల్లాలోని డోన్, కర్నూలు రైల్వే స్టేషన్ మీదుగా మహా కుంభమేళా కోసం వెళ్ళే భక్తులకు స్పెషల్ రైళ్ల సౌకర్యం దక్షిణ మధ్య రైల్వే కల్పిoచిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.శనివారం ఎంపీ మాట్లా డుతూ.. ట్రెయిన్ నెంబర్ 07117 /07118 తిరుపతి దానపూర్ తిరుపతి రైలు నంద్యాల జిల్లాలోని డోన్ జంక్షన్ రైల్వే స్టేషన్ నుండి ఈనెల 15వ తేది శనివారం 6:30 కు బయలుదేరి ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగరాజ్ కి 16వ తేది ఆదివారం రోజు సాయంత్రం 5:30 గంటలకు చేరుకుం టుందని, అనంతరం మళ్ళీ తిరుగు ప్రయాణంలో 17వ తేది సోమవారం రాత్రి 8:30 గంటలకు ప్రయాగరాజ్ లో బయల్దేరి డోన్ జంక్షన్ కి 19వ తేది బుధవారం ఉదయం 5:45 గంటలకు చేరుకు ంటుందని, ఈ రైలు కర్నూలు, కాచిగూడ, నాగపూర్ మార్గంలో ప్రయాగరాజ్ కు వెళ్తుందని ఎంపీ వివరించారు. ఇదే రైలు కర్నూ లు మీదుగా వెళ్తుందని, కాబట్టి నంద్యాల వాసులు కర్నూలు నుంచి కూడా ప్రయాణం చెయ్యవచ్చునని ఆమె తెలిపారు. నంద్యాల జిల్లా నుంచి మహాకుంభమేళాకు వెళ్లే భక్తులు ఈ రైలును ఉపయోగించుకోవాలని ఎంపీ శబరి కోరారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి..



**తుగ్గలి, ఫిబ్రవరి 8 :** మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఇవాళ ఉదయం కూలీ పనికి వెళ్లిన మధులక్ష్మి (42) ప్రమాదవశాత్తు నీటి బావిలో పడి మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.మధులక్ష్మి నీటి కోసం బావి దగ్గరకు వెళ్లి నీళ్లు ముంచుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలోకి పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని పక్కనే ఉన్న వారి బంధువు గమనించి బావిలో పడ్డ ఆమెను కాపాడాలని ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో ఆమె మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఆ మంత్రం భలే పని చేసింది బీజేపీ గెలుపులో సగం మార్కులు దానికేనా

**ఢిల్లీ:** ఢిల్లీలో మూడు దశాబ్దాల తర్వాత బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుంది. అధికారంలోకి వచ్చేం దుకు 1998 నుంచి ఎంత ప్రయత్నిస్తున్నా బీజేపీకి సాధ్యం కావడంలేదు. దేశ వ్యాప్తంగా తన ఇమేజ్‌తో చారిత్రాత్మక విజయాలు అందించిన ప్రధాని మోదీ సైతం 2015, 2020 ఎన్నికల్లో బీజేపీని ఢిల్లీ



శాసనసభలో గెలిపించలేకపోయారు. ఆప్ దెబ్బకు బీజేపీ తోకముడిచింది. అదే 2025లో మాత్రం సీన్ రివర్స్ అయింది. బీజేపీ కొట్టిన దెబ్బకు ఆప్‌కు సౌండ్ లేకుండా పోయింది. 2015, 2020 ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ప్రధాని ప్రచారం చేసినా.. 2025 ఎన్నికల్లో చేసినంత ప్రచారం చేయలేదు. చిన్న రాష్ట్రం కావడంతో మోదీ పెద్దగా ఫోకస్ పెట్టలేదు. కానీ 2025లో మాత్రం టార్గెట్ ఫిక్స్ చేసుకుని మరీ మోదీ అనుకున్న లక్ష్యం సాధించారు. ఓవైపు ఉచిత హామీలతో పాటు.. గెలిచేందుకు ఏ అవకాశాన్ని విడిచిపెట్టలేదు. ముఖ్యంగా ఢిల్లీ ఎన్నికలకు ముందు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఆ పార్టీకి కలిసొచ్చినట్లు చర్చ జరుగుతోంది. బీజేపీని ఓడించేందుకు ఆప్ విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ వాటిని కమలనాథులు సమర్థంగా ఎదుర్కొన్నారు. యమునా నీటిలో బీజేపీ విషం కలిపిందని కేజ్రీవాల్ స్థాయి నాయకుడు ఆరోపించారంటే ఈ ఎన్నికల్లో గెలుపు కోసం రెండు శ్రమించాయనే చేసుకోవచ్చు.

# ఎగ్జిట్ పోల్స్ 'ఎగ్జాక్ట్' పోల్స్ ఎవరు నెగ్గారు?



**ఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిఈ నెల 5న జరిగిన పోలింగ్ అనంతరం.. పలు సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్‌ను వెలువరించాయి.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిఈ నెల 5న జరిగిన పోలింగ్ అనంతరం.. పలు సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్‌ను వెలువరించాయి. 99 శాతం సర్వే సంస్థలు.. బీజేపీ వైపే మొగ్గు చూపాయి. అయితే.. కేకే సహా మరో సంస్థ మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ మూడో సారి కూడా విజయం దక్కించుకుంటుందని చెప్పాయి. అయితే.. అసలు ఫలితం తాలూకు కౌంటింగ్ జరుగుతున్న క్రమంలో ఎగ్జిట్ పోల్స్ ఎగ్జాక్ట్ పోల్స్ అయ్యాయా? అని చూస్తే.. 99 శాతం సర్వే సంస్థలు చెప్పిన విషయం వాస్తవమైంది.అయితే.. ఇక్కడ కూడా.. కాంగ్రెస్‌కు 1 లేదా 2 స్థానాలు వస్తాయని అన్ని సర్వేలు చెప్పుకొచ్చాయి. ఈ విషయంలో మాత్రం ఈ సంస్థలు తప్పులో కాలేసినట్టు ఓట్లను బట్టి తెలుస్తోంది. పీపుల్స్ పల్స్- కొడిమో సర్వే ప్రకారం.. బీజేపీ 51-60, ఆప్ 10-19 సీట్లు గెలిచే అవకాశం ఉందని పేర్కొంది. దీనిలో బీజేపీ 45 సీట్లలో విజయం దక్కించుకుంది. సో.. ఈ లెక్కల ఎక్కువగానే ఉన్నా.. సర్వే సంస్థ అంచనాలు తప్పలేదు.ఇక, చాణక్య స్ట్రాటజీస్ సంస్థ బీజేపీ 39 నుంచి 44 స్థానాల్లో విజయం దక్కించుకుని అధికారం చేపట్టే అవకాశం ఉందని తెలిపింది. ప్రస్తుతం అంచనాను బీజేపీ దాటేసి 46 స్థానాలను కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఇక, ఆమ్ ఆద్మీ కేవలం 25 నుంచి 28 స్థానాలకే పరిమితం కానుందని చెప్పినా.. ఈ లెక్క కూడా.. 24-25 మధ్య ఊగిసలాడుతోంది. అదేసమయంలో కాంగ్రెస్ పార్టీ 2 నుంచి 3 స్థానాలు గెలిచే ఛాన్స్ ఉందని ఈ సంస్థ పేర్కొంది. కానీ.. కాంగ్రెస్ తుడిచి పెట్టుకుపోయింది. సో.. ఈ సర్వే ఫలితాలు.. బాగానే ఉన్నా.. మిశ్రమంగానే ఉన్నాయని చెప్పాలి.ఇక, గత ఏడాది ఏపీలో ఎన్నికలకు సంబంధించి సర్వే చేసిన కేకే.. సంచలనం సృష్టించింది. దీంతో ఈ సర్వేపైనా అందరి దృష్టి ఉంది. తాజా ఢిల్లీ ఎన్నికల్లో కేకే సర్వే ఆమ్ ఆద్మీ.. ముచ్చటగా మూడోసారి ఢిల్లీ గద్దెపై కూర్చోనుందని తెలిపింది. ఈ పార్టీకి 39 సీట్లలో విజయం పక్కాఅని, బీజేపీ 22 స్థానాలకు పరిమితం కానుందని తెలిపింది. ఇది పూర్తిగా రివర్స్ అయి.. కేకే సర్వే ఫెయిల్ అయింది.ఇక, రిపబ్లిక్ పిమార్క్ కూడా బీజేపీదే అధికారమని చెప్పిన విషయం తెలిసిందే.

# 7 తరాలు కాదు.. 700ం పెళ్లిలో సిబిల్ స్కోర్ కీ రోల్!



**ముంబై:** 'సిబిల్' స్కోరు గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అది ఓ వ్యక్తి ఆర్థిక క్రమశిక్షణకు నిలువుటద్దం అని ఒకరంటే.. 'సిబిల్' స్కోరు గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అది ఓ వ్యక్తి ఆర్థిక క్రమశిక్షణకు నిలువుటద్దం అని ఒకరంటే.. అది ప్రైవేటు సంస్థ చేతుల్లోని అద్దమని, అది బ్రహ్మ పదార్థమని, ఓ వ్యక్తి ఆర్థిక చరిత్ర మొత్తం ఆ ప్రైవేటు సంస్థ చేతుల్లో ఉంటుందని, ఇది చాలా ప్రమాదమని, మధ్య తరగతి ప్రజల జీవితాలను ఈ 'సిబిల్' శాసిస్తుందని మరికొంతమంది చెబుతుంటారు.దీనిపై ఇటీవల పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం కీలక వ్యాఖ్యలు కూడా చేశారు. ఇందులో భాగంగా.. అది ఎలా పనిచేస్తుందో ఎవరికీ తెలియదు.. అది ట్రాన్స్ యూనియన్ అనే ప్రైవేటు కంపెనీ నిర్వహిస్తుంది అంటూ లోక్ సభలో ఆయన ప్రస్తావించారు. ఈ సమయంలో ఆ సిబిల్ స్కోర్ కారణంగా తాజాగా ఓ వరుడికి బిగ్ షాక్ తగిలింది.

అవును... సాధారణంగా ఆడ పిల్లలకు పెళ్లి చేసే ముందు.. వరుడి గురించి ఆమె తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు ఎంక్వైరీ చేస్తుంటారు. ఈ సందర్భంగా.. అబ్బాయి ఎలాంటి వాడు.. చెడు అలవాట్లు ఏమైనా ఉన్నాయా.. ఎంత సంపాదిస్తున్నాడు.. సంపాదిస్తున్నట్లు చెప్పిన మొత్తం నిజమేనా.. ఆ కుటుంబం ఎలాంటిది మొదలైనవి ఆరా తీస్తుంటారు.అందుకే... వివాహం విషయంలో అటు ఏడు తరాలు, ఇటు ఏడు తరాలు చూడాలని పెద్దలు చెబుతుంటారు. అయితే.. ఇప్పుడు మాత్రం తాజాగా సిబిల్ స్కోర్ కనీసం 700 దాటి లేదనే కారణంతోనో.. మరీ 500 కంటే తక్కువుందనే కోపంతోనో.. వరుడికి షాకిచ్చింది ఆడపిల్ల కుటుంబం. సిబిల్ స్కోర్ తక్కువ ఉందనే కారణంతో పెళ్లికి నిరాకరించారు.వివరాల్లోకి వెళ్తే... మహారాష్ట్రంలోని మూర్తిజాపూర్ కు చెందిన ఓ యువతికి అదే ప్రాంతానికి చెందిన యువకుడితో పెద్దలు పెళ్లి సంబంధం కుదిర్చారంట. ఈ క్రమంలో.. ఇరు కుటుంబాలకు అంగీకారం కావడంతో డేట్ కూడా ఫిక్స్ చేసుకున్నారంట. అయితే.. ఈ వివాహానికి కొన్ని రోజుల ముందు వధువు మేనమామ.. వరుడి సిబిల్ స్కోర్ చెక్ చేశారంట.ఈ సమయంలో అతడు పలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నట్లు గుర్తించారని అంటున్నారు. వాటిని సక్రమంగా చెల్లించకపోవడంతో సిబిల్ స్కోర్ తక్కువగా ఉండటం గమనించారట. దీంతో.. వారు పెళ్లికి నిరాకరించారని అంటున్నారు. దీతో... ఈ విషయం వెలుగులోకి రావడం, సోషల్ మీడియాలో దర్శనమివ్వడంతో కామెంట్ సెక్షన్ కళకళాలాడుతోందని అంటున్నారు!ఇందులో భాగంగా... ఇప్పటికే అనేక ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్న వ్యక్తి.. తమ అమ్మాంయికి ఆర్థిక భద్రతను ఎలా కల్పించగలడనే ఆలోచన ఆడపిల్ల పేరెంట్స్ కి కలగడం మంచిదే అని ఈ నిర్ణయాన్ని పలువురు సమర్థిస్తున్నారు. ఇదే సమయంలో.. ఆ రుణాలు కుటుంబ బాధ్యతల కోసమా.. జల్సాల కోసం తీసుకున్నాడా అనేది కూడా పరిగణలోకి తీసుకోవాల్సింది అని ఇంకొకరు అంటున్నారు.ఏది ఏమైనా... ఈ స్థాయిలో పెళ్లిలో అబ్బాయి సిబిల్ స్కోర్ కూడా కీలక భూమిక పోషించే పరిస్థితే అయితే... దేశంలో పెళ్లికాని ప్రసాదుల సంఖ్య అమాంతం విపరీతంగా పెరిగిపోతు ందనడంలో సందేహం లేదని మరికొందరు కామెంట్ చేస్తున్నారు.

# కేజ్రీవాల్ ఓటమి అన్నా హజారే షాకింగ్ కామెంట్స్!



**ఢిల్లీ :** దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు ఈ రోజు ఉదయం నుంచి వెలువడుతున్నాయి. దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు ఈ రోజు ఉదయం నుంచి వెలువడుతున్నాయి. ఈ సమయంలో ఓటింగ్ అనంతరం వెలువడిన మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా ఫలితాలు వస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ సమయంలో బీజేపీ ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ (36) దాటగా.. కేజ్రీవాల్ ఓటమి పాలవ్వడం గమనార్హం.న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ ఓటమి పాలయ్యారు. ఇక్కడ 9వ రౌండ్ కౌంటింగ్ ముగిసే సరికి సమీప భారతీయ జనతాపార్టీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ 1,200 ఓట్ల ముందంజలో ఉండగా.. ఫైనల్ గా ఆ పోరాటం కంటిన్యూ అయ్యింది.. కేజ్రీవాల్ ని ఓటమి పలకరించింది. ఈ సమయంలో అన్నా హజారే స్పందించారు.అవును... ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అధికార ఆప్ కు వ్యతిరేకంగా వెలువడుతున్నాయి. ఇప్పటికే ఆధిక్యంలో కమలం పార్టీ దూసుకెళ్తుండగా.. భారీ లీడ్ దిశగా ఫలితాలు వెలువడే అవకాశాలున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో.. ప్రముఖ సామాజిక కార్యకర్త, కేజ్రీవాల్ గురువు అన్నా హజారే స్పందిస్తూ.. అధికార దాహంతోనే కేజ్రీవాల్ ఓటమి అని అన్నారు.ఇదే సమయంలో... అధికారంలోకి వచ్చిన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయని.. లిక్కర్ స్కాంతో అతడు అప్రతిష్టపాలయ్యారని అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆప్ సర్కార్ అధికారాన్ని దుర్వినియోగం చేసిందని, అందువల్లే కేజ్రీవాల్ ను ప్రజలు ఓడించారని స్పష్టం చేశారు!ఈ సందర్భంగా... ఒక అభ్యర్థి స్వచ్ఛమైన ప్రవర్తన, స్పష్టమైన ఆలోచనలు, త్యాగ స్ఫూర్తి, నిందా రహిత జీవితం కలిగి ఉండాలని తానెల్లప్పుడు చెబుతానని చెప్పిన అన్నా హజారే... ఈ లక్షణాలే ఓటర్ల విశ్వాసాన్ని పొందుతాయని.. దీనిపై అరవింద్ కేజ్రీవాల్ కు తాను సలహాలు, సూచనలు చేసినా అతడు వినలేదని తెలిపారు.చివరికి మద్యం విధానాలకు అతడు ప్రాధాన్యత ఇచ్చాడని.. వ్యాఖ్యలు చేశారు.

# ఉద్యమకారుడిగా ఓకే.. ఎమ్మెల్యేగా నాట్ ఓకే.. ఎవరీ కొలికిపూడి ఏంటీ ఆయన స్టోరీ?



**అమరావతి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యంత వివాదాస్పద ఎమ్మెల్యేగా ముద్రపడ్డారు తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు. నిత్యం చుట్టుముడుతున్న వివాదాలతో ఆయన పేరు నిత్యం పతాక శీర్షికలకు ఎక్కుతోంది. వాళ్లు.. వీళ్లు అని కాకుండా తన వారంటూ ఎవరూ లేకుండా చేసుకుంటున్న కొలికపూడి తీరుపై రాష్ట్రంలో పెద్ద చర్చ జరుగుతోంది. ఎవరీ కొలికిపూడి..? నిత్యం ఆయన చుట్టూ ఎందుకు వివాదాలు నెలకొంటున్నాయి? తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన కొలికపూడి రాజకీయాల్లోకి ఎలా వచ్చారు? ఆయన నేపథ్యం ఏంటీ అని తెలుసుకుంటే? కొలికపూడి నేపథ్యం చాలా ఆసక్తికరంగా కనిపిస్తుంది. బాగా చదువుకుని మంచి ఉద్యోగం చేస్తూ రాజధాని కోసం ఉద్యమం చేసిన కొలికపూడి.. పొలిటీషన్గా ఫెయిల్ అవుతున్నాడని అంటున్నారు.ఎమ్మెల్యేగా వివాదస్పదమవుతూ, ఫెయిల్డ్ పొలిటీషన్ గా ముద్రపడిన కొలికపూడి నిజానికి మంచి టాలెండెడ్ ప్రొఫెసర్. ఆయన దగ్గర శిక్షణ తీసుకుని గ్రూప్-1, సివిల్స్ పరీక్షలు రాసిన ఎందరో ప్రస్తుతం మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. హైదరాబాద్ లో డాక్టర్ కేఎస్ రావ్ ఐఏఎస్ అకాడమీని స్థాపించి గత పాతికేళ్లుగా ఆ సంస్థను సక్సెస్ ఫుల్ గా నడుపుతున్నారు కొలికపూడి. పొలిటికల్ సైన్స్ లో మాస్టర్ డిగ్రీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో పీహెచ్ డీ చేసి డాక్టరేట్ పొందిన కొలికపూడి కొన్నాళ్లు ఆంధ్రా యూనివర్శిటీలో లెక్చరర్ గా పనిచేశారు. హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో మేనేజింగ్ హెడ్గా వ్యవహరించారు. ఆ తర్వాతే తన పేరుతో డాక్టర్ కేఎస్ రావు (కొలికపూడి శ్రీనివాసరావు) ఐఏఎస్ అకాడమీ స్థాపించారు. 2001 నుంచి హైదరాబాద్ లో కేఎస్ రావు ఐఏఎస్ అకాడమీ సక్సెస్ ఫుల్ గా నడుస్తోంది. ఢిల్లీలోని ఎన్నో ఇనిస్టిట్యూట్స్ ను కాదని చాలా మంది హైదరాబాద్ లో కేఎస్ రావు అకాడమీలో చేరుతున్నారు అంటే ఆయన గొప్పతనం ఏంటో తెలుస్తోంది. అలాంటి పేరు ప్రఖ్యాతులు ఉన్న డాక్టర్ కేఎస్ రావు రాజకీయాల్లోకి వచ్చి అనతికాలంలోనే అప్రతిష్ట మూటగట్టుకున్నారు.నిజానికి ఆయన రాజకీయ రంగ ప్రవేశం నాటకీయంగా జరిగింది. డాక్టర్ కొలికపూడి శ్రీనివాసరావు సొంతవూరు రాజధాని అమరావతి పరిధిలోని తాడికొండ. ఉద్యోగ, వ్యాపార రీత్యా హైదరాబాద్ లోనే స్థిరపడిన కొలికపూడి.. గత ప్రభుత్వ హయాంలో రాజధాని ఉద్యమంతో తెరపైకి వచ్చారు. అమరావతి రాజధాని పరిరక్షణ కోసమంటూ హైదరాబాద్ నుంచి ఏకంగా 300 కిలోమీటర్లు పాదయాత్ర చేసి అప్పట్లో సంచలనం సృష్టించారు. ఆయన పోరాట పటిమ చూసి రాజధాని రైతులు కూడా ఆయనకు మద్దతు పలికారు. రాజధాని అమరావతి పరిరక్షణ సమితికి అధ్యక్షుడిగా పనిచేశారు. తర్వాత కొన్నాళ్లకు సొంతంగా ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి పేరుతో మరో ఉద్యమం చేశారు. ప్రస్తుతం దళిత పారిశ్రామిక రంగానికి జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.రాజధాని ఉద్యమకారుడిగా మంచి గుర్తింపు తెచ్చుకోవడం, అప్పటి వైసీపీ ప్రభుత్వం నిర్బంధాన్ని సైతం లెక్కచేయకుండా పనిచేయడంతో కొలికపూడికి టీడీపీతో సంబంధాలు ఏర్పడ్డాయి. టీవీ డిబేట్లు, ఇతర వేదికల్లో రాజధాని వాయిస్ బలంగా వినిపించడంతో కొలికపూడి సేవలను వినియోగించుకోవాలని టీడీపీ అధిష్ఠానం భావించింది. ఎన్నికల ముందు బాగా ప్రోత్సహించింది. ఈ క్రమంలో ఆయన దూకుడు స్వభావాన్ని టీడీపీ పెద్దగా పట్టించుకోలేదు. ఉద్యమ సమయంలోనే టీవీ డిబేట్ లో బీజేపీ నేతపై చెప్పు విసరడం, రామ్ గోపాల్ వర్మ తల తెచ్చినోడికి కోటి ఇస్తానని ప్రకటించడం అప్పట్లో తీవ్ర వివాదమయ్యాయి. అయితే అవి ఆయనలో ఉన్న ఉద్యమ ఆవేశంగానే పరిగణించారు కానీ, స్వతహాగా కొలికపూడి ఆవేశపరుడిగా గుర్తించలేకపోయారని అంటున్నారు.ఇలా రాజధాని ఉద్యమం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన కొలికపూడి తన సొంత నియోజకవర్గం తాడికొండ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించారు. అయితే అక్కడ అప్పటికే టీడీపీకి సీనియర్ నేత శ్రవణ్ కుమార్ ఉండటంతో కొలికపూడిని తిరువూరు టికెట్ ఇచ్చారు. ఎన్నికలకు 20 రోజుల ముందే తిరువూరులో అడుగుపెట్టిన కొలికపూడి 20 ఏళ్లుగా టీడీపీ గెలవని చోట ఆ పార్టీకి విజయం అందించి రికార్డు సృష్టించారు. అయితే గెలిచిన మరునాడు నుంచి ఆయన ప్రతాపం చూపడం మొదలుపెట్టారని విమర్శలు ఎదుర్కొం టున్నారు. వైసీపీకి చెందిన ఎంపీపీ భవనాన్ని దౌర్జన్యం కూల్చేయాలని ప్రయత్నించడం నుంచి సొంత పార్టీ కార్యకర్తలకు వేధింపులు, మీడియాతో గొడవ, సొంత ప్రభుత్వంపై అంటున్నారు.

## మోదీ ఈ జన్మలో తమను ఓడించలేరన్న కేజ్రీవాల్.. పాత వీడియో నెట్టింట వైరల్



**ఢిల్లీ :** మోదీ ఈ జన్మలో తమను ఓడించలేరన్న కేజ్రీవాల్.. పాత వీడియో నెట్టింట వైరల్ ఇంటర్నెట్ డెస్క్: ఢిల్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ సారథ్యంలోని బీజేపీ ఘన విజయం ఆప్‌కు గట్టి షాకిచ్చింది. బీజేపీ తమను ఓడించడం అసాధ్యమంటూ గతంలో ఆప్ అధినేత కేజ్రీవాల్ పలుమార్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. అది 2023 నాటి వీడియో. లిక్కర్ కుంభకోణం కేసులో తన పేరు చేర్చిన సందర్భంగా కేజ్రీవాల్ ఓ సభలో మాట్లాడుతూ మోదీ తమను ప్రజాక్షేత్రంలో ఓడించలేరని ఘంటపథంగా చెప్పుకొచ్చారుపార్టీ వర్గాలను ఉద్దేశించిన ప్రసంగంలో కేజ్రీవాల్ బీజేపీని ఉద్దేశించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "ఆప్ ప్రభుత్వం కూలదోయాలని వారు భావిస్తున్నారు. తద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మోదీ గారు యోచిస్తున్నారు. కానీ నేను మోదీ గారికి చెప్పేదేంటే.. మీరు ఈ జన్మలో మిమ్మల్ని ప్రజాక్షేత్రంలో ఓడిం చలేరు. ఢిల్లీలో విజయం కోసం మీరు మరో జన్మ ఎత్తాలి" అని కేజ్రీవాల్ అప్పట్లో బీజేపీకి సవాలు విసిరారు. ఇక తాజా ఎన్నికల్లో ఆప్ చిత్తుచిత్తుగా ఓడిపోయిన నేపథ్యంలో నాటి వీడియో తెగ వైరల్‌గా మారింది. ఈ వీడియోపై జనాలు పెద్ద ఎత్తున స్పందిస్తూ తమ అభిప్రాయాలను పంచుకుం టున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖరారైపోయిన విషయం తెలిసిందే. మొత్తం 70 స్థానాల్లో 47 బీజేపి సొంతమవడంతో మ్యాజిక్ ఫిగర్ 36ను కమలం పార్టీ సునాయాసంగా అధిగమించింది. మరోవైపు ఆప్ 22 సీట్లకే పరిమితం అయ్యే అవకాశం మెండుగా ఉంది. ఆప్ ఓటమితో పాటు పార్టీ అధినేత అర్వింద్ కేజ్రీవాల్, ఉపముఖ్యమంత్రి మనీశ్ శిశోడియా కూడా ఓటమి చెందడం పార్టీకి భారీ షాక్ మిగుల్చింది. కేజ్రీవాల్‌పై బీజేపీ నేత పర్వేశ్ సింగ్ సాహిబ్, శిశోడియాపై తర్వీందర్ సింగ్ మార్వా విజయం సాధిం చారు. ఇక దేశ రాజధానిలో దాదాపు 15 ఏ ళ్ల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ సా రి కూడా ఖాతా తెరవలేక చతికిల పడింది.


## విసిగిపోయిన ఢిల్లీ ప్రజలు మార్పు కోసం ఓటేశారు: ప్రియాంక గాంధీ

**ఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖరారైపోయింది. ఫలితాల వెల్లడి మాత్రమే మిగిలింది. ఆప్ పార్టీ భారీ ఓటమి చవి చూడగా కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేదు. ఈ పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రియాంకా గాంధీ స్పందించారు. దేశ రాజధాని ప్రజలు ప్రస్తుత పరిస్థితులతో విసిగిపోయి మార్పు కోసం ఓటేశారని వ్యాఖ్యానించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్న విషయం ఎన్నికలకు ముందు కాంగ్రెస్ సమావేశాల



సందర్భంగానే స్పష్టంగా తేలిపోయిందని వ్యాఖ్యానించారు "స్థానిక పరిస్థితులతో ప్రజలు విసిగిపోయారు. మార్పును కోరుకున్నారు. మార్పు కోసమే వారు ఓటేశారని అనుకుంటున్నాను. ఈ ఎన్నికల్లో గెలిచిన వారందరికీ నా శుభాకాంక్షలు. మిగిలిన వారు మరింతగా శ్రమించాలని ఈ ఎన్నికల ఫలితాలు చెబుతున్నాయి. స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలు సమస్యలపై స్పందించాలి" అని ఆమె అన్నారు. కేరళ పర్యటనలో ఉన్న ప్రియా ంకా గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## విజయవాడలోని మరో స్టేషన్ లో ఈ 6 రైళ్లకు స్టాప్..! ఈ తేదీల్లో స్పెషల్



**విజయవాడ :** ఏపీలోని విజయవాడ ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే మరో గుడ్ న్యూస్ చెప్పింది. విజయవాడ జంక్షన్ మీదుగా రాకపోకలు సాగించే ఓ ఆరు రైళ్లకు మరో స్టేషన్ లో ప్రత్యేకంగా ఒక్క నిమిషం పాటు హాల్ట్ ఇస్తూ దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం తీసుకుంది. నగరంలో జరిగే తీసుకుంది.

# ఢిల్లీ సీఎం రేసులో పర్వేష్ వర్మ ?

**ఢిల్లీ :**ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ దూసుకుని పోతుంది. కాషాయం ప్రభంజం ముందు ఆప్ నిలువలేక చతికిలపడింది. సాక్ష్యాత్తూ ఆప్ అధినేత ఢిల్లీ మాజీ సీఎం అయిన అరవింద్ కేజ్రీవాల్ ఓటమిని చవి చూడడం ఆశ్చర్యం కలిగించింది.న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అరవింద్ కేజ్రీవాల్ ని 12 వేల ఓట్ల తేడతో బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహెబ్ సింగ్ వర్మ ఓడించారు. దాంతో పర్వేష్ వర్మ పేరు మారుమోగుతోంది. అంతే కాదు జెయింట్ కిల్లర్ గా రికార్డుకు ఎక్కిన ఆయనే ఢిల్లీకి కాబోయే సీఎం అని అంటున్నారు.అరవింద్ కేజ్రీవాల్ ని ఓడించిన అనంతరం కేంద్ర హెూం మంత్రి అమిత్ షాని ప్రవేష్ వర్మ కలవడం రాజకీయంగా చర్చనీయాంశం అయింది. ఢిల్లీలో కాబోయే సీఎం గా ఆయన పేరు ప్రచారంలో ఉంది. అంతే కాదు కేంద్ర బీజేపీ పెద్దలు కూడా ఆయనకే చాన్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అంటున్నారుఇక పర్వేష్ సాహెబ్ సింగ్ వర్మ సాదా సీదా నాయకుడు కాదు, ఆయనది రాజకీయ కుటుంబం. ఆయన తండ్రి సాహెబ్ సింగ్ వర్మ ఢిల్లీకి నాలుగో సీఎం గా



పనిచేశారు. ఆయన 1996 నుంచి 1998 దాకా రెండేళ్ళ పాటు సీఎం గా ఉన్నారు. ఆయన బీజేపీలో కీలకమైన నాయకుడు, జాతీయ పార్టీకి ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఆయన ఢిల్లీలో బీజేపీని నిలబెట్టడానికి ఎంతో కృషి చేశారు. ఆయన 2007 మరణించారు. అనంతరం ఆయన రాజకీయ వారసుడిగా వచ్చిన పర్వేష్ సాహెబ్ సింగ్ వర్మ 2013లో ఢిల్లీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో ఆయన పశ్చిమ ఢిల్లీ నుంచి లోక్ సభకు పోటీ చేసి తొలిసారి ఎంపీ అయ్యారు. ఆ తరువాత 2019లో అదే పార్లమెంట్ సీటు నుంచి పోటీ చేసి గెలిచారు.పదేళ్ళ పాటు ఆయన ఎంపీగా ఉన్నా 2024లో ఎంపీ టికెట్ ని పార్టీ ఇవ్వలేదు. ఎందుకు అన్న చర్చ నాడు నడచింది. అయితే వ్యూహాత్మకంగా బీజేపీ ఆయనను అసెంబ్లీ బరిలోకి దించేందుకే ఇదంతా చేసింది అని అంటున్నారు.దాంతో ఢిల్లీ అసెంబ్లీ నుంచి తాజా ఎన్నికల్లో పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యే అయ్యారు. దాంతో ఆయన పేరుని బీజేపీ అధినాయకత్వం సీఎం అభ్యర్థిగా పరిశీలిస్తోంది అని అంటున్నారు. సాహెబ్ సింగ్ వర్మ బీజేపీ అగ్ర నేతలకు సమకాలీనుడు. దాంతో ఆయన కుమారుడికి చాన్స్ ఇవ్వాలని బీజేపీ ఆలోచిస్తోందని సమర్ధుడిగా పార్టీ విధేయుడిగా విద్యావంతుడిగా ఉన్న పర్వేష్ సాహెబ్ సింగ్ వర్మ తదుపరి సీఎం అని అంటున్నారు. ఆయనకు ఈ చాన్స్ ఇవ్వడం ద్వారా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని ఫ్రెష్ లుక్ తో ఢిల్లీలో తన సరికొత్త రాజకీయ ప్రస్థానం కొనసాగించాలని బీజేపీ చూస్తోంది అని అంటున్నారు.


# వాలెంటైన్స్ స్పెషల్ ఈ ఏడాది ఈ రాశుల వారికే ప్యార్ ప్రాప్తిరస్తు



**హైదరాబాద్ :**ఈ ప్రేమికుల దినోత్సవం సందర్భంగా కొత్త థియరీ ఒకటి తెర మీదకు వచ్చింది. అదేమంటే..ఒక్కొక్కళ్లది ఒక్కో థియరీ. ఎంత టెక్నాలజీలోకి దూసుకెళ్లిపోయి.. ఏఐ కాలంలోకి వెళ్లినా.. ఇప్పటికి చెక్కుచెదరని పాత విషయాలు కొన్ని ఉంటాయి. వాటిపై ఎంతటి భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికి.. ఆ నమ్మకాలను మిస్ కాకుండా.. వాటికి ప్రయారిటీ ఇచ్చి మరీ ఫాలో అవుతుంటారు పలువురు. మూఢ నమ్మకాలని కొట్టిపారేసే వారు సైతం.. ఫర్లేదు దాని గురించి తెలుసుకుంటే తప్పేంటి? అంటూ ప్రశ్నించటం కనిపిస్తుంది.రాశులు.. జాతక చక్రాలను నమ్మే వారు.. నమ్మని వారు సైతం వాటి పట్ల ఆసక్తి చూపుతుంటారు. పేరు ఆధారంగా కొందరు.. పుట్టిన తేదీకి తగ్గట్లుగా ఇంకొందరు తాము ఏ రాశికి చెందిన వారిమన్న విషయంపై ఫోకస్ చేస్తుంటారు. ఈ ప్రేమికుల దినోత్సవం సందర్భంగా కొత్త థియరీ ఒకటి తెర మీదకు వచ్చింది. అదేమంటే.. జ్యోతిష్య శాస్త్రంలో ఉండే మొత్తం పన్నెండు రాశుల్లో కొన్నిరాశుల వారికే ఈ ఏడాది ప్యార్ ప్రాప్తం ఉంటుందని సెలవిస్తున్నారు. ఇదంతా కేవలం నమ్మకానికి సంబంధించిన విషయమన్నది మర్చిపోకూడదు.మొత్తం పన్నెండు రాశుల్లో కేవలం ఐదు రాశుల వారికే ఈ ఏడాది ప్రేమ ప్రాప్తిస్తుందని.. మిగిలిన వారు కాస్త వెయిట్ చేయక తప్పదంటున్నారు. ఇంతకూ ఆ ఐదు రాశులు వారేంటి? వారి ప్రేమల విషయంలో ఎలాంటి అంచనాల్ని పండితులు చెబుతున్నారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆ వివరాల్లోకి వెళితే..మేషరాశిజిశుల్లో మొదటి రాశిగా సుపరిచితమైన మేష రాశి వారికి ఈ ఏడాది ప్రేమలో తిరుగు ఉండదని చెబుతున్నారు. ఈ రాశి వారు ఎదుటి వారి మనసుల్ని ఇట్టే బుట్టలో పడేసే టాలెంట్ ఉంటుందని సెలవిస్తున్నారు. ఈ ఏడాది వారికి దివ్యంగా ఉంటుందని.. కాబట్టి వారు నచ్చిన వారికి ధైర్యంగా ఈ ఏడాది తమ ప్రేమను ప్రకటించొచ్చని చెబుతున్నారు. ఇక ఆలస్యమెందుకు?మిథునరాశిజిఈ రాశి వారికి ఈ ఏడాది 'ప్రేమ' కలిసి వస్తుందట. తమకు నచ్చిన వారిని వీరు అలవోకగా ఆకర్షించటమే కాదు.. తమ ప్రేమలో భాగస్వాములు అయ్యేలా చేసుకోవటంలో ఈ ఏడాది వారికి కలిసి వస్తుందని చెబుతున్నారు. దూకుడుగా దూసుకెళ్లినా ఫర్లేదంటూనే.. అతి దూకుడు మాత్రం వద్దంటూ సలహా ఇస్తున్నారు.సింహరాశిఈ ఏడాది ఈ రాశి వారి ప్రేమకు తిరుగు లేదంటున్నారు. వారేం చేసినా ప్రశంసలు.. కితాబులతో కాలం గడిచిపోతుందంటున్నారు. అంతేకాదు.. ఏ మాత్రం ఊహించకుండానే వీరు ప్రేమలో పడిపోతుంటారని చెబుతున్నారు. ఈ రాశి వారు ఎవరైనా సరే.. తమకు నచ్చినోళ్లను జీవిత భాగస్వాములుగా తీసుకోవటానికి.. వారిని తమ జీవితాల్లోకి వెల్ కం చెప్పటానికి ఈ ఏడాది ఉత్తమమని చెబుతున్నారు.తుల రాశిఈ రాశి వారు బేసిక్ గానే మాంచి రొమాంటిక్ ఫెలోస్ గా చెబుతారు. తమ చుట్టు నలుగురు ఉంటే ముగ్గురి మనసు గెలుచుకునే రకమని వీరి గురించి చెబుతుంటారు. ప్రేమ ఇవ్వటానికి.. పొందటానికి వీరికి ఈ ఏడాది చాలా చక్కగా ఉంటుందని చెబుతున్నారు. ఇక.. ఆలస్యం చేయాల్సిన అవసరమే లేదట.ధనస్సు రాశిఈ రాశి వారు డేరింగ్ అండ్ డాషింగ్ గా చెబుతుంటారు. ఈ రాశి వారు ఇప్పటికి ప్రేమలో పడకుంటే.. ఈ ఏడాది ప్రేమికుల దినోత్సవానికి లవ్ లో పడే ఛాన్సులు ఉంటాయని చెబుతున్నారు. ఇప్పటికే ప్రేమలో మునిగి తేలే వారికి ఊహించని మలుపులు ఉంటాయని చెబుతున్నారు. లవ్ జర్నీ బాగానే ఉన్నా..కాస్తంత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.ఈ ఐదు రాశుల వారికేనా? మిగిలిన వారి సంగతేమిటన్న ప్రశ్న రావొచ్చు. వారికి ప్రేమ ప్రాప్తం లేదని కాదు. ఈ ఏడాది అంత సానుకూలంగా ఉండదని మాత్రమే. అయితే మాత్రం ప్రయత్నాలు చేయొద్దా? అన్న ప్రశ్న అక్కర్లేదు. ప్రేమ అన్నది నిరంతర ప్రక్రియ.. దాన్ని కొనసాగిస్తూ ఉండొచ్చు. అందుకు ఎలాంటి నమ్మకాల్ని నమ్మాల్సిన అవసరం లేదు.

# భస్మాసు'హస్తాలు' మంత్రివర్గ విస్తరణకు వారే అడ్డంకి?

**ఆదిలాబాద్ :**తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మరోసారి వాయిదా పడింది. 13 నెలలుగా నేడు.. రేపు అంటూ జరుగుతున్న ప్రచారానికి ఇప్పటికీ ఫుల్ స్టాప్ పడలేదు. ఎండింగ్ లేని డైలీ సీరియల్ లా తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అంశం సుదీర్ఘంగా సాగుతోంది. ఈ పరిస్థితికి కొందరు కాంగ్రెస్ సీనియర్ నాయకులే కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకరిద్దరి మొండి పట్టుదల వల్ల ఏడాది క్రితమే మంత్రులు కావాల్సిన ఒకరిద్దరు ఎప్పటికీ ఎమ్మెల్యేలుగానే మిగిలిపోతారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మంత్రివర్గ విస్తరణపై సీనియర్ నేతల తీరు చూస్తే భస్మాసురుడే గుర్తుకు వస్తున్నాడని రాజకీయ విమర్శకులు విశ్లేషిస్తున్నారు. భస్మాసురుడు ఎలా అయితే తనను తాను కాల్చుకుని బూడిద అయ్యాడో.. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా మంత్రి పదవుల కోసం తమను తామే వెనక్కి నెట్టేస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని నిందలు మోస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ నేతల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడమే ఈ పరిస్థితికి కారణంగా చెబుతున్నారు. శుక్రవారం కూడా మంత్రివర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ ఇన్ చార్జి దీప్ దాస్ మున్షీలతో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సమావేశమయ్యారు. ఆయన ముందు కూడా నేతలు ఒక్కో పేరు సూచించడం వల్ల గందరగోళమే ఎదురైందని చెబుతున్నారు.మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉంటే దాదాపు డజనుకు పైగా నేతలు పదవులను ఆశిస్తున్నారు. దీంతో ఎవరికి ఒకే చేయాలో తేల్చుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా చేతులెత్తేసినట్లు చెబుతున్నారు. మంత్రి పదవి ఆశిస్తున్న మల్ రెడ్డి రంగారెడ్డి సీఎం రేవంత్ ను కలవగా, అధిష్ఠానంతో మాట్లాడాలని ఆయన సూచించారని



అంటున్నారు. వాస్తవానికి 2023 డిసెంబర్ 7న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడే ఇలాంటి పరిస్థితులు వస్తాయని ఊహించి మొత్తం మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలని సీఎం భావించారని చెబుతున్నారు. కానీ, ఆ ప్రయత్నాన్ని ఏఐసీసీ అడ్డుకోవడంతో ఇప్పుడు అది చిక్కుముడిగా మారిందని చెబుతున్నారు.ఆరు ఖాళీల్లో రెండింటిపై క్లారిటీ ఉన్నా, మిగిలిన నాలుగు భర్తీ చేయడానికి కాంగ్రెస్ ఆపసోపాలు పడుతోందని అంటున్నారు. ముదిరాజ్ సామాజికవర్గానికి మంత్రి వర్గం చోటు ఇస్తామని ఎన్నికలప్పుడు హామీ ఇచ్చారు. ఆ మేరకు మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ కు లైన్ క్లియర్ గా ఉందని చెబుతున్నారు. అదేవిధంగా సీనియర్ నేత సుదర్శన్ రెడ్డికి చివరి చాన్స్ గా మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ ఇద్దరి విషయంలో పార్టీకి క్లారిటీ ఉన్నా మిగిలిన పదవుల విషయంలోనే పీటముడి వీడటం లేదని అంటున్నారు.ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ నేతలతో మంత్రివర్గ విస్తరణకు బ్రేక్ పడుతోందని విమర్శలు ఎదురవుతున్నాయి. ఈ జిల్లా నుంచి ఒకే సామాజిక వర్గానికి చెందిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రులుగా ఉన్నారు. వీరు కాకుండా ఎన్నికల సందర్భంగా తనకు హామీ ఇచ్చారని కోమటిరెడ్డి తమ్ముడు రాజగోపాల్ రెడ్డి మంత్రి కావాలనుకుంటున్నారు. దీంతో ఒకే కుటుంబంలో ఇద్దరికి పదవి ఎలా అంటూ పార్టీ డైలమాలో పడిపోతోందని చెబుతున్నారు. రాజగోపాల్ రెడ్డి కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచే బీర్ల ఐలయ్య, బాలూ నాయక్ పదవులను ఆశిస్తున్నారు. లంబాడా, ఎస్టీ కోటాలో బాలూనాయక్ తన ప్రయత్నాలు చేస్తుండగా, ఉమ్మడి జిల్లా అన్న కోణం ఆయనకు రూట్ క్లియర్ చేయడంలో ఇబ్బందిగా మారిందని చెబుతున్నారు. దీంతో ఎస్టీల్లో మురళీనాయక్, రామ చంద్రు నాయక్ కూడా పోటీపడుతున్నారు. అదేవిధంగా మైనార్టీల నుంచి అజారుద్దీన్, షబ్బీర్ అలీతోపాటు ఇటీవల ఎమ్మెల్సీగా నామినేట్ అయిన అమిర్ అలీఖాన్ మంత్రి పదవిని ఆశిస్తున్నారు. ఎస్సీ కేటగిరీ నుంచి ఎమ్మెల్యే వివేక్ ప్రయత్నిస్తున్నారు. తనకు కూడా పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామని మాట ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన కుటుంబం నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఓ ఎంపీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అదేవిధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తదితరులు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక ఆదిలాబాద్ నుంచి ప్రేమ్ సాగర్ రావు పట్టుబడుతున్నారు. ఈయనకు పోటీగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పదవిని ఆశిస్తున్నారు.ఇలా మంత్రి పదవుల కోసం పోటీ తీవ్రంగా ఉండటం, అందరినీ ఓ చోట కూర్చోబెట్టి సర్ది చెప్పే ప్రయత్నాలు చేయకపోవడం వల్ల మంత్రివర్గ విస్తరణ ఎడతెగని సీరియల్ గా మారిందని అంటున్నారు. అదేవిధంగా సమన్వయ సంఘంలోని నలుగురు నేతలు నాలుగు వైపులా లాగుతుండటం వల్ల అధిష్ఠానం పెండింగులో పెడుతోందని అంటున్నారు. ఇప్పుడు మంత్రివర్గాన్ని విస్తరిస్తే స్థానిక ఎన్నికల్లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్న అంటున్నారు.

# ఇంట్లో భారీ చోరీ.. 40తులాలా బంగారం అపహరణ

**తాండూరు :** తాళం వేసిన ఇంటికి గుర్తుతెలియని దుండగులు కన్నం వేశారు. ఇంటి తాళాలు పగులగొట్టి సుమారు 40తులాల బంగారం ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఈ సంఘటన తాండూరు పట్టణం సాయిపూర్లో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే సాయిపూర్ కు చెందిన పట్లోళ్ల వెంకటేష్, సరళ దంపతులు ఈనెల 6న కుటుంబ సభ్యులతో కలిసి ధారూర్ మండలం నాగసానిపల్లిలో అక్క కుమారుడు పెళ్లి కోసం ఇంటికి తాళం వేసి వెళ్లారు. పెళ్లి కార్యక్రమాలు ముగించుకుని శనివారం ఉదయం 11 గంటలకు సాయిపూర్ లోని వారి



నివాసానికి చేరుకున్నారు.అప్పటికే ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో ఆందోళన గురయ్యారు. ఇంట్లోకి వెళ్లి చూడగా.. వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండడంతో అంతా పరిశీలించగా, ఇంట్లో ఉన్న సుమారు 40తులాల బంగారం, ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, సిఐ సంతోష్ మాట్లాడారు.

## టీడీపీ కీలక నేతకు విడదల రజనీ మాస్ వార్నింగ్

**చిలకలూరి పేట :**వైసీపీ మాజీ మంత్రి టీడీపీ మాజీ మంత్రికి మాస్ వార్నింగ్ ఇచ్చారు. చిలకలూరి పేటలో కొద్ది రోజు లుకా రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. తన కుటుంబం లక్ష్యంగా పుల్లారావు రాజకీయ వేధిం పులకు పాల్పడుతున్నారని విడదల రజనీ ఆరోపిస్తున్నారు. తనది పురుషోత్తపట్నం అని గుర్తు పెట్టుకోవాలని.. వదిలేది లేదని రజనీ వార్నింగ్ ఇచ్చారు. పుల్లారావు అక్రమాలు చేస్తున్నారని.. ఎక్కువ కాలం ఇవి కొనసాగించలేరని చెప్పుకొచ్చారు. తన పార్టీ.. తన కుటుంబం జోలికి వస్తే వదిల నని రజనీ హెచ్చరించారు.రజనీ వార్నింగ్వైసీపీ వర్సస్ టీడీపీ రాజకీయం ఉత్కంఠగా మారుతోంది. చిలకలూరి పేటలో ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పైన వైసీపీ మాజీ మంత్రి విడదల రజనీ తీవ్ర వ్యాఖ్యలు చేసారు. మాస్ వార్నింగ్ ఇచ్చారు. తన ఏడేళ్ల రాజకీయంతోనే 25 ఏళ్ల పుల్లారావు రాజకీయం తల దించుకునేలా చేసానని చెప్పుకొచ్చారు.



తనది పురుషోత్తపట్నం అని గుర్తు చేసిన రజనీ.. పుల్లా రావు ఇదే రకంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోనని స్పష్టం చేసారు. తాను అయిదేళ్లు చిలకలూరి పేట కు ఎమ్మెల్యేగా.. మంత్రిగా పని చేసానని చెప్పుకొచ్చారు. తానెప్పుడూ ఇలాంటి అరాచక పాలన ప్రోత్సహించ లేదన్నారు.అవినీతి – అక్రమాలుతన కుటుంబ సభ్యులతో పాటుగా వైసీపీ కేడర్ పైన అక్రమ కేసులు పెట్టి.. భయపెట్టాలని చూస్తు న్నారని రజనీ మండిపడ్డారు. ఎవరిని వదిలిపెట్టమని..అందరి సంగతి తెలుస్తామని వార్నింగ్ ఇచ్చారు. అక్రమ కేసులకు భయపడమని.. ప్రతీ కేసు బలంగా ఎదుర్కొంటామని రజనీ చెప్పారు. నియోజకవర్గంలో ఇక తాను మరింత బలంగా పని చేస్తానని ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతులకు గిట్టుబాటు ధరలు లేవని విమర్శించారు. వ్యాపారుల నుంచి అక్రమ వసూళ్ల కోసం వేధిస్తున్నారని ఆరోపించారు. టీడీపీ టాక్స్ లో వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారని రజనీ పేర్కొన్నారు. వైసీపీ శ్రేణులను హింసించాలనే లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.ముదురుతున్న పోరుటీడీపీ నేతలు జేబులు నింపుకోవటానికి అక్రమ సంపాదన కోసం దోపిడి చేస్తున్నారని రజనీ మంది పడ్డారు. తాజాగా జగన్ తిరిగి చిలకలూరిపేట బాధ్యతలను రజనీకి అప్పగించారు. 2024 ఎన్నికల సమయంలో రజనీకి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం కేటాయించారు. అక్కడ పోటీ చేసి ఓడిన రజనీకి తిరిగి 2019 లో గెలిచిన నియోజకవర్గంలో సమన్వయకర్తగా ఖరారు చేసారు. అక్కడ గత ఎన్నికల్లో మాజీ మంత్రి పుల్లారావు గెలుపొందారు. కాగా, నియోజకవర్గంలో ఇద్దరి మధ్య ఉన్న రాజకీయ పోరు తాజా వివాదాలతో మరింత ఆసక్తి కరంగా మారుతోంది. ఇప్పుడు రజనీ వార్నింగ్ పై పుల్లారావు ఏ రకంగా స్పందిస్తారనేది చూడాలి.


## విజయసాయిరెడ్డి -షర్మిల భేటీ వెనుక సీక్రెట్ ఏంటి.. ఓపెన్ అయిన షర్మిల

**అమరావతి:**ఏపీలో మాజీ వైసీపీ నేత విజయసాయి రెడ్డి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. మాజీ సీఎం జగన్ కు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన సాయిరెడ్డి.. పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడం హాట్ టాపిక్ గా మారింది. ఈ క్రమంలోనే ఆయన జగన్ సోదరి, కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో భేటీ కావడం సంచలనంగా మారింది. హైదరాబాద్లో షర్మిల ఇంటికి వెళ్లి.. దాదాపు 3 గంటలపాటు సమావేశం అయ్యారు. తాజాగా విజయసాయిరెడ్డితో భేటీ గురించి షర్మిల స్పందించారు.విజయసాయిరెడ్డితో చాలా విషయాలు మాట్లాడానని.. ఆయన జగన్ వల్ల పడిన ఇబ్బందుల్ని చెప్పారని షర్మిల వ్యాఖ్యానించారు. షేర్లు తనకే చెందాలని, తనపై, తన తల్లిపై జగన్ కేసు పెట్టారని గుర్తు చేశారు.



అప్పట్లో తాను చెప్పిన మాటలు అబద్ధాలు అని జగన్.. విజయ సాయిరెడ్డితో చెప్పించారన్నారు. సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాటలు అసత్యం అని చెప్పారు. విజయసాయిరెడ్డిని పిలిపించి 40 నిమి షాల పాటు.. ఎలా చెప్పాలి, నాకు వ్యతిరేకంగా ఏం మాట్లాడాలో జగనే చెప్పారు. అంత చెప్పినా విజయసాయి రెడ్డి ప్రెస్మీట్ పెట్టక పోవడంతో జగన్ ఆయనపై సీరియస్ అయ్యారట. ఆ విషయాలన్నీ విజయసాయిరెడ్డి నాకు చెప్పారు. అవి విన్నాక నాకు ఏడుపొచ్చేసిందని వైఎస్ షర్మిల వివరించారు.మరోవైపు జగన్ ఇటీవల క్యారెక్టర్ గురించి పెద్ద పెద్ద డైలాగులు చెబుతున్నారు. అసలు క్యారెక్టర్ అంటే ఏమిటో జగన్ మరిచిపోయారు. వైఎస్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిపై ఒత్తిడి చేశారు. నా పరువు పోతుంది.. వదిలేయండి అన్నా.. అని చెప్పినా జగన్ ఊరుకోలేదు. ఏ అబద్ధం ఎలా చెప్పాలో జగన్ చెబితే.. విజయసాయిరెడ్డి రాసుకున్నారట.జగన్, అతని భార్య ఎంత దిగజారిపోయారో బైబిల్ ముందు కూర్చుని ఆలోచన చేయాలన్నారు. దెయ్యాలు వేదాలు వల్లిస్తే ఎంత అసహ్యంగా ఉంటుందో.. జగన్ చెబితే అలా ఉంది. జగన్కు విశ్వసనీయత, విలువలు ఏ మాత్రం లేవని ఫైర్ అయ్యారు. విజయసాయి రెడ్డి ప్రయాణం ఏమిటో తనకు తెలియదని షర్మిల స్పష్టం చేశారు. దీంతో ఓ వైపు అధికారంలో ఉన్న కూటమి.. మరోవైపు సొంత చెల్లితో వైరంతో నలిగిపోతున్న జగన్ కి.. అత్యంత ఆప్తులు కూడా దూరం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## తిరుపతిలో బ్రహ్మోత్సవ శోభ- అదే ప్రత్యేకత



**తిరుమల:**ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి. ఈ పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తుతుంటాయి. శ్రీశైలం, శ్రీకాళహస్తి, మహానంది, క్షీరారామం, సోమారామం, అమరేశ్వర స్వామి, అమరలింగేశ్వర స్వామి, కోటప్ప కొండ, యాగంటి, శ్రీముఖం..వంటి ఆలయాలు భక్తుల సందడితో కోలాహలంగా మారుతుంటాయి.ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తిరుపతి కపిలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ నెల 18వ తేదీన సాయంత్రం అంకురార్పణతో ఈ తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాలు ఆరంభం కానున్నాయి. దీనికి సంబంధించిన రోజువారీ షెడ్యూల్ను విడుదల చేశారు.కపిలతీర్థంలో ఈ నెల ఫిబ్రవరి 19 నుండి 28వ తేదీ వరకు వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తోన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 18న శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమం జరుగనుంది. అలాగే 15వ తేదీన కపిలతీర్థం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు.19న ఉదయం– ధ్వజారోహణం, రాత్రి హంస వాహనంపై స్వామివారు ఊరేగుతారు. 20న ఉదయం– సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలపై దర్శనం ఇస్తారు. 21న ఉదయం– భూత వాహనం, రాత్రి సింహ వాహనంపై కపిలేశ్వర స్వామివారు భక్తులను కటాక్షిస్తారు.22న ఉదయం– మకర వాహనం, రాత్రి శేష వాహనం, 23న ఉదయం– తిరుచ్చి ఉత్సవం, రాత్రి–నంది వాహన సేవను నిర్వహిస్తారు. 24న ఉదయం– వ్యాఘ్ర వాహనం, రాత్రి గజ వాహనంపై కపిలేశ్వర స్వామివారిని ఊరేగిస్తారు. 25న ఉదయం–

కల్పవృక్ష వాహనం, రాత్రి అశ్వ వాహన సేవలు ఉంటాయి.26న ఉదయం రథోత్సవం కన్నుల పండువగా సాగుతుంది. రాత్రి నందివాహనంపై స్వామివారు ఊరేగుతారు. 27న ఉదయం పురుషా మృగవాహనం, సాయంత్రం కల్యాణోత్సవం ఉంటుంది. రాత్రి తిరుచ్చి ఉత్సవాన్ని నిర్వహిస్తారు. 28న ఉదయం త్రిశూల స్నానం, సాయంత్రం ధ్వజావరోహణం, రాత్రి రావణాసుర వాహనంపై స్వామివారిని ఊరేగిస్తారు.

# యూఎస్ లో గల్లంతైన విమానం

## గడ్డకట్టిన సముద్రంలో ప్రత్యక్షం!

**అమెరికా :**అలస్కా నుంచి 10 మందితో వెళ్తున్న విమానం అదృశ్యమైన సంగతి తెలిసిందే. ఈ సమయంలో సముద్రపు మంచు మీద ఒక విమానం శిథిలాలు కనిపించాయని అధికారులు తెలిపారు.అమెరికాలో ఓ విమానం కనిపించకుండా పోయిన సంగతి తెలిసిందే. అలస్కా మీదుగా 9 మంది ప్రయాణికులు, ఒక పైలెట్ తో ప్రయాణిస్తున్న ఆ విమానం గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. గురువారం సాయంత్రం 3:18 గంటల సమయంలో రాడార్ నుంచి విమానం జాడ అదృశ్యమైంది. ఈ సమయంలో తాజాగా ఈ విమానాన్ని గుర్తించినట్లు చెబుతున్నారు.అవును... అలస్కా నుంచి 10 మందితో వెళ్తున్న విమానం అదృశ్యమైన సంగతి తెలిసిందే. ఈ సమయంలో సముద్రపు మంచు మీద ఒక విమానం శిథిలాలు కనిపించాయని అధికారులు తెలిపారు. ఈ సమయంలో ఆ విమానాన్ని పరిశీలించగా.. దాని లోపల మూడు మృతదేహాలు లభించాయి. ఈ సమయంలో మిగిలిన ప్రయాణికుల గురించి సెర్చ్ జరుగుతుంది.తాజాగా ఈ విషయాలపై స్పందించిన యూఎస్ కోస్ట్ గార్డ్ ప్రతినిధి కామెరాన్ స్నెల్.. తమ సిబ్బంది విమానాన్ని ఇంకా పూర్తిగా తెరవలేకపోయారని.. ప్రస్తుతానికి లోపల మూడు మృతదేహాలు ఉన్నాయని.. సెర్చింగ్ చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ఇదే సమయంలో రెస్క్యూ కోసం ఇద్దరు గజ ఈతగాళ్లను దించినట్లు తెలిపారు.కాగా... అలస్కా పబ్లిక్ సేఫ్టీ డిపార్ట్ మెంట్ ప్రకారం.. గురువారం మధ్యాహ్నం 2:37 గంటలకు ఉనలక్లీట్ నుంచి తొమ్మిది మంది ప్రయాణికులు, ఒక పైలట్ తో విమానం బయలుదేరింది.



ఈ సమయంలో ఓ గంటలోనే అధికారు దానికి సంబంధాలు తెగిపోయారు. ఆ సమయంలో మైనస్ 8.3 సెల్సియస్ టెంపరేచర్ తో తేలికపాటి మంచు ఉంది.యూఎస్ సివిల్ ఎయిర్ పెట్రోల్ అందించిన రాడార్ ఫోరెన్సిక్ డేటా ప్రకారం.. గురువారం మధ్యాహ్నం 3:18 గంటల ప్రాంతంలో విమానం ఎ త్తులో వేగంగా తగ్గుదల కనిపించిందని చెబుతున్నారు. దానికి కారణం ఏమిటనేది తెలియాల్సి ఉంది.మరోపక్క... ఈ విమానం అదృశ్యం ఘటనతో అమెరికాలో గడిచిన ఎనిమిది రోజుల వ్య వధిలో జరిగిన మూడో విమాన ప్రమాదం. జనవరి 29న ఓ వాణిజ్య జెట్ లైనర్ – ఒక ఆర్మీ హెలీకాప్టర్ ఢీకొన్న ఘటనలో 67 మంది మరణించగా.. జనవరి 31న ఫిలడెల్ఫియాలో ఒక వి మానం కూలిన ఘటనలో విమానంలోని ఆరుగురు వ్యక్తులు, నేలపై ఉన్న మరో వ్యక్తి మృతి చెందారు.

# కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల కోసం మీసేవా కేంద్రాలకు పరుగులు పెడుతున్నారా?




**హైదరాబాద్ :**రేషన్ కార్డులు లేని నిరుపేద కుటుంబాలకు శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం అంతలోనే షాక్ ఇచ్చింది. ఆన్లైన్ ద్వారా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పి ఎంతో ఆశతో మీ సేవ కేంద్రాలకు వెళ్లిన ప్రజలకు ఊహించని ఝలక్ ఇచ్చింది.మీ సేవా కేంద్రాలకు వెళ్ళిన వారికి నిరాశగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 2021 ఫిబ్రవరిలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వెబ్సైట్ లాగిన్ ప్రక్రియ నిలిచిపోయింది. నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు ఎట్టకేలకు ఆన్లైన్ ఎఫ్ ఎస్ సి లాగిన్ పునరుద్ధరణకు పౌరసరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. అయితే మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మీ సేవ కేంద్రాలకు పరిగెత్తిన వారికి నిరాశ ఎదురయింది.నేటి నుండి మీసేవ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రభుత్వం ఐటి 2/2196/2025 ద్వారా ప్రకటించింది. దీంతో కొత్త రేషన్ కార్డులు కావలసినవారు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు సిద్ధపడుతున్న తరుణంలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు కొత్త రేషన్ కార్డులు మీసేవ కేంద్రాల ద్వారా తీసుకోవడం లేదని కిందిస్థాయి సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో మీ సేవ కేంద్రాల ద్వారా అప్లికేషన్ల స్వీకరణ ప్రక్రియ నిలిచిపోయింది.మీ సేవా కేంద్రాలలో దరఖాస్తులపై కీలక సూచనప్రజా పాలన, ప్రజావాణి అప్లికేషన్ల డేటా ఎంట్రీ పైన వివరణాత్మక సూచనలు త్వరలో జారీ చేస్తామని అందరూ డీఎస్వోలు ఈ ఆదేశాలను కిందిస్థాయి సిబ్బందికి తెలియజేయాలని మెసేజ్ లు పంపించారు ఈ క్రమంలోనే మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవడానికి వెళ్ళినవారు వెబ్సైట్ ఓపెన్ కాకపోవడంతో తీవ్ర నిరాశతో వెనువు తిరుగుతున్నారు అయితే ఈ ప్రక్రియ మళ్ళీ ఎప్పుడు ప్రారంభమవుతుంది అని ఆశగా ఎదురు చూస్తున్నారు.కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియ జాప్యమేనా?ఇదిలా ఉంటే జనవరి 26న తెలంగాణా ప్రభుత్వం కొత్త కార్డుల జారీ ప్రారంభించింది. ఇప్పటికే పలు గ్రామాల్లో లబ్ధిదారులకు రేషన్ కార్డులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పి, మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవటం కోసం వెళ్ళిన వారికి ఇస్తున్న షాక్ తో ప్రజలు ఖంగు తింటున్నారు.

# రైతు భరోసా డబ్బులు ఇంకా పడలేదా..?



**హైదరాబాద్ :**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన పథకాల్లో రైతు భరోసా ఒకటి. ఈ పథకం కింద రాష్ట్రంలోని రైతులకు ఏడాదికి రెండు సీజన్ లలో ఎకరానికి రూ. 6వేలు చెప్పున పెట్టుబడి సాయం అందిస్తోంది. తొలి విడతలో ఎకరం భూమి ఉన్న రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం ప్రారంభించారు. క్రమంగా సాగుకు యోగ్యమైన భూమి ఉన్న అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.రైతుల సంఖ్య పెరిగింది.బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి సాగుకు యోగ్యం కాని భూములను తొలగించారు.

# సీఎం రేసులో ముగ్గురు.. హైకమాండ్ లిస్టులో ఎవరున్నారు?

**ఢిల్లీ :**ఢిల్లీలో బీజేపీ విక్టరీ దిశగా దూసుకుపోతోంది. మేజిక్ ఫిగర్ దాటి మంచి మెజార్టీ సాధిస్తోంది. ఆప్ ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన వారిని మట్టికరిపిస్తోంది. ఇక విజయం లాంఛనమే కావడంతో సీఎం పీఠం కోసం పోటీ తీవ్రమవుతోంది. సీఎం అభ్యర్థులుగా ప్రధానంగా ముగ్గురి పేర్లు వినిపిస్తున్నాయి. సీఎంతోపాటు ఉప ముఖ్యమంత్రిని నియమిస్తారని ప్రచారం నేపథ్యంలో సీఎం, డిప్యూటీ సీఎం చాన్స్ ఎవరికి లభిస్తుందనే చర్చ మొదలైంది.దేశ రాజధాని ఢిల్లీలో కలమం జెండా ఎగురుతోంది. దీంతో ఆ పార్టీ సీఎం అయ్యే చాన్స్ ఎవరకంటూ చర్చ తీవ్రంగా సాగుతోంది. ఎన్నికలకు మందు సీఎం అభ్యర్థిగా ఎవరి పేరూ ప్రకటించలేదు. దాదాపు 27 ఏళ్లుగా ఢిల్లీ పీఠానికి దూరంగా ఉన్న బీజేపీలో సీఎం చాన్స్ కోసం చాలా మంది ప్రయత్నిస్తున్నారు. 1993లో చివరగా అధికారం చేపట్టిన బీజేపీ 1998లో సీనియర్ నేత సుష్మా స్వరాజ్ ను సీఎం చేసింది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆమెతో కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయించారు. కానీ ఫలితం దక్కలేదు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే బీజేపీ అధికారంలోకి వచ్చింది. దీంతో సీఎం చాన్స్ ఎవరికి ఇస్తుందనే చర్చ నడుస్తోంది.ప్రస్తుతం ఢిల్లీ శాసనసభకు ఎన్నికైన పలువురు సీనియర్లతోపాటు ఢిల్లీ నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం




వహిస్తున్న ఒకరిద్దరు ఎంపీలు సీఎం పదవి కోసం పోటీ పడుతున్నారని సమాచారం. ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న వీరేంద్ర సచ్ దేవ్, సీఎం అతిశీపై పోటీచేసిన రమేశ్ బిదూరీ, ఎంపీలు మనోజ్ తివారీ, ప్రవేశ్ వర్మ సీఎం సీటును ఆశిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో బీజేపీ ఎవరినీ సీఎం అభ్యర్థిగా ప్రకటించకపోయినా, మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మాత్రం బీజేపీ సీఎం అభ్యర్థి రమేశ్ బిదూరీ అంటూ వ్యాఖ్యానించారు. ఇప్పుడు బీజేపీ ఆయన వ్యాఖ్యలను నిజం చేస్తుందా? లేక ఇంకెవరికైనా చాన్స్ ఇస్తుందా? అన్నది చూడాల్సివుంది.మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, రాజస్థాన్, ఒడిశా ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ ఆయా రాష్ట్రాల సీఎంలుగా ఎవరి అంచనాల్లోనూ లేని నేతలను ఎంపిక చేసింది. అనూహ్య నిర్ణయాలు తీసుకునే బీజేపీ.. ఢిల్లీలోనూ అలాంటి సంచలన నిర్ణయం ఏదైనా తీసుకుంటుందా? అనే చర్చ సాగుతోంది. అంతేకాకుండా డిప్యూటీ సీఎంను నియమించే అవకాశం ఉందంటున్నారు. దీంతో బీజేపీలో పదవుల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఒకవైపు విజయ సంబరాల్లో మునిగి తేలుతూనే ముఖ్య పదవుల కోసం తమ పేర్లు పరిశీలించాలని అధిష్ఠానానికి విన్నవిస్తున్నారు.మరోవైపు సీఎంగా మహిళలకు చాన్స్ వస్తుందనే అంచనాలు వెలువడుతున్నాయి. చివరగా సుష్మా స్వరాజ్ చేతి నుంచి అధికారం పోయింది. ఢిల్లీ తొలి మహిళా ముఖ్యమంత్రిగా పనిచేసిన సుష్మా మరణం తర్వాత ఢిల్లీలో సమర్థురాలైన మహిళా నేత లేకపోయారని అంటున్నారు. ఆ లోటును పూడ్చేలా ఇప్పుడు మహిళా నేతను సీఎంగా ఎంపిక చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. దీంతో కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ, మీనాక్షి లేఖి, బన్సూరి స్వరాజ్ పేర్లు తెరపైకి వస్తున్నాయి. బన్సూరి స్వరాజ్ దివంగత నేత సుష్మా స్వరాజ్ కుమార్తె కావడం విశేషం. ఇలా బీజేపీలో సీఎం సీటు కోసం తీవ్ర పోటీ కనిపిస్తోంది. అయితే 20వ తేదీ వరకు ప్రభుత్వానికి గడువు ఉండటంతో కేంద్ర తీసుకుంటుందని అంటున్నారు.

# సున్నా ఒకటి మధ్య కొట్టిమిట్టాట

## హస్తానికి మరో హ్యాట్రిక్ తప్పదా?



**ఢిల్లీ :**దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేకెత్తిస్తున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతానికి... ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల సరళి ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ మ్యాజిక్ ఫిగర్ (36) స్థానాలు దాటి ఆధిక్యంలో దూసుకెళ్తుండగా.. ఇప్పటికే హస్తినను మూడు సార్లు పాలించిన ఆప్ కి నాలుగో ఛాన్స్ లేనట్లు కనిపిస్తోంది. ఉదయం 10:30 గంటల ప్రాంతంలో వెలువడుతున్న ఎన్నికల ఫలితాల ప్రకారం.. భారతీయ జనతాపార్టీ 42 స్థానాల్లో ఆధిక్యంలో దూసుకెళ్తుండగా.. ఆప్ 28 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రెండు పార్టీల సంగతి కాసేపు పక్కనపెడితే.. గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ పరిస్థితి కాసేపు ఒక స్థానంలో ఆధిక్యంలో ఉంటే.. మరి కాసేపు అక్కడ సున్నా కనిపిస్తుంది.అవును... ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అత్యంత దారుణంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ వెలువడుతున్న ఫలితాల ప్రకారం సున్నాకు ఒకటికి మధ్య కొట్టిమిట్టాడుతోందని అంటున్నారు. 2013 వరకూ వరుసగా 15 ఏళ్లు పాలించిన ఆ పార్టీ నేడు ఈ స్థితిలోకి చేరుకోవడంపై ఆ పార్టీకి ఉన్న కార్యకర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది.వాస్తవానికి ఈ తరహా ఘోర ఫలితాలు హస్తిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదనే చెప్పాలి. 2015 ఎన్నికల్లోనూ ఇలానే సున్నా స్థానాలకు పరిమితమైన ఆ పార్టీ 2020 ఎన్నికల్లోనూ ఏమాత్రం మార్పు లేకుండా తమ పనితీరు కనబరిచింది! దీంతో.. ఈ సారి పూర్తి ఫలితాలు వెలువడే సమయానికి పరిస్థితి ఇలానే ఉంటే.. సున్నా స్థానాలతో హ్యాట్రిక్ కొట్టినట్లే అని అంటున్నారు.కాగా.. ఢిల్లీలో 2013 నుంచి ఆప్ ప్రభుత్వమే అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వరుసగా నాలుగోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కేజ్రీవాల్ పార్టీ గట్టి పట్టుదలతో ఉంది. అటు ఆ పార్టీని గద్దె దించి 26 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీ పాలనా పగ్గాలు అందుకోవాలని భారతీయ చూస్తోంది.

# బంగ్లాదేశ్ లో ఆగని రచ్చ.. ఎంత తీవ్రమంటే?

**బంగ్లాదేశ్ :**రెండు మూడు రోజుల్నుగా అవామీ లీగ్ పార్టీ మీద ఆందోళనకారులు చేస్తున్న దాడులు అంతకంతకూ తీవ్రమవుతున్నాయి.ఒక రాజకీయ పార్టీ మీద వ్యతిరేకత ఎంతవరకు వెళుతుంది? సదరు పార్టీ అధికార పక్షమైతే ఎన్నికల్లో ఓటమి వరకు వెళుతుంది. కొంతకాలం ఆ పార్టీ మీద వ్యతిరేకత కంటిన్యూ అవుతుంది. కానీ.. బంగ్లాదేశ్ లో సీన్ మాత్రం వేరేగా ఉంది. బంగ్లాదేశ్ ఆవిర్భావానికి కారణమైన పార్టీగా దశాబ్దాల తరబడి బంగ్లాదేశీయుల మనసుల్ని దోచుకున్న అవామీ లీగ్ పార్టీ ప్రస్తుత పరిస్థితి చూస్తే మాత్రం విస్మయానికి గురయ్యేలా మారింది.రిజర్వేషన్ల విషయంలో మాజీ ప్రధాని షేక్ హసీనా వ్యవహరించిన తీరుతో ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ మొదలైన ఆందోళన.. ఆమె ప్రభుత్వాన్ని మునిగిపోయేలా చేయటమే కాదు.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భారత్ కు వచ్చేయాల్సి వచ్చింది. ఆ సందర్భంగా చోటు చేసుకున్న హింస.. రచ్చ ఒక కొలిక్కి రాక ముందే.. తమ పార్టీ నేతలతో ఆందోళన నిర్వహించాలన్న ఆమె తాజా పిలుపు.. ఇప్పుడు కొత్త హింసకు తెర తీసింది. రెండు మూడు రోజుల్నుగా అవామీ లీగ్ పార్టీ మీద



ఆందోళనకారులు చేస్తున్న దాడులు అంతకంతకూ తీవ్రమవుతున్నాయి.దాదాపు 24 జిల్లాల్లో బంగబంధు ముజిబుర్ రెహమాన్ కుడ్య చిత్రాల్ని తొలగించటమే కాదు.. ఆ పార్టీ నేతల ఇళ్లను.. ఆస్తుల్ని దోచేస్తున్నారు. వారిపై దాడులు జరుగుత్నాయి. ఆ పార్టీకి చెందిన వారి ఇళ్లను తగలబెట్టేస్తున్న వైనం అంతకంతకూ ఎక్కువ అవుతోంది. ప్రస్తుతం భారత్ లో తల దాచుకుంటున్న షేక్ హసీనా.. బుధవారం రాత్రి పార్టీ నేతల్ని ఉద్దేశించి సోషల్ మీడియా ద్వారా చేసిన ప్రసంగంపై ఆందోళన మొదలై అధి కాస్తా విధ్వంసంగా మారింది. అది మూడు రోజులుగా కొనసాగుతోంది.ఇదిలా ఉండగా.. శుక్రవారం ఈ హింస మరింత ఎక్కువైంది. శుక్రవారం తెల్లవారుజామున ఢాకాలోని బనానీ ప్రాంతంలోని అవామీలీగ్ అధ్యక్ష మండలి సభ్యుడు షేక్ సలీం ఇంటిని తగలబెట్టారు. పలుచోట్ల ఇళ్ల దోచుకోవటం.. అనంతరం నిప్పు పెడుతున్న ఉదంతాలు అంతకంతకూ పెరుగుతున్నాయి.. ఈ విధ్వంసాన్ని ఆపాలని.. చట్టాన్ని గౌరవించి దేశంలో శాంతిని పునరుద్ధరించాలని మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వం ఆందోళనకారుల్ని కోరినా.. మార్పు రాకపోవటం గమనార్హం. ఇదంతా చూస్తే.. బంగ్లాదేశ్ లో భారత్ వ్యతిరేకతతో పాటు.. షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ఉనికి లేకుండా చేయాలన్న వ్యూహం పక్కాగా అమలవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నిజానికి హింసకు పాల్పడే వారి విషయంలో ప్రభుత్వం కఠినంగా ఉంటే.. ఇలాంటి పరిస్థితులు ఇంతకాలం కొనసాగుతాయా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.

# ఇకపై ‘నో కబ్జా’.. ఏఐ ఆధారిత యాప్ ఆవిష్కరించిన తెలంగాణ స్పీకర్!

**హైదరాబాద్ :**ప్రధనంగా హైదరాబాద్ వంటి నగరాల్లో రెగ్యులర్ గా వినిపించే పదం అని చెప్పినా అతిశయోక్తి కాదేమో. ఈ విషయంలో రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, వ్యాపారస్తులు, ప్రధానంగా ఎన్నారైలు.. వారూ వీరూ అనే తేడాలేమీ లేకుండా అంతా ఏదో ఒకసారి, ఏదో ఒక రూపంలో బాధితులే అని చెబుతుంటారు.ఆ స్థాయిలో భూ కబ్జాలు జరుగుతున్నాయని అంటారు. ఇది అన్ని రకాలుగా అన్ని వర్గాల వారికీ పెను శాపంగా మారిందని చెబుతుంటారు. ప్రధానంగా ఎన్నారైల భూముల సంగతైతే చెప్పే పనేలేదని అంటుంటారు. అయితే.. ఇకపై అది గతం కానుంది! ఇకపై ఆ సమస్యలకు చెక్ పెట్టబోతోంది “నో కబ్జా” యాప్. ఇప్పుడు ఈ విషయం తాజా సంచలనం!అవును... భూస్వాములు, పెట్టుబడిదారుల అక్రమ ఆక్రమణలనుంచి భూ కొనుగోలుదారులను రక్షించేందుకు “నో కబ్జా” యాప్ రూపొందించారు. దీనికి సంబంధించిన బ్రౌచర్ ని జూబ్లీహిల్స్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఇందులో భాగంగా... భూమిని కొనాలనుకునేవారికి, అమ్మాలనుకున్న వారికీ, ఇప్పటికే కొన్నవారికి అందరికి అన్ని రకాలుగా ఉపయోగపడేలా సురక్షితమైన ఓ వ్యవస్థలా ఈ నో కబ్జా యాప్ ఉందని తెలిపారు. ఇది అక్రమ, ఆక్రమణలు, భూకబ్జాలు, నకిలీ లావాదేవీల నుండి కొనుగోలుదారులను రక్షించే ఏఐ



ఆధారిత భూ పరిశీలన, భద్రతా సేవ యాప్ అని పేర్కొన్నారు.ఎన్నారైలకు భూసంరక్షణలో కీలక పాత్ర!:ఇటీవల కాలంలో దేశంలో, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో, చాలా మంది ఎన్నారైలు తమ దేశం పట్ల ప్రేమతో, తమ ఊరి పట్ల గౌరవంతో, భవిష్యత్తు తరాలకు భరోసా కల్పించే ప్రయత్నంలో తాము పుట్టిపెరిగిన ప్రాంతాల్లో భూముల్లో పెట్టుబడులు పెడుతున్నారు. అయితే, వారి భూములను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం వారికి చాలా కష్టతరంగా మారిన పరిస్థితి!
ఈ సమస్య మోసగాళ్లకు ఓ అస్త్రంగా మారింది. దీంతో.. ఇటీవల కొందరు దళారులు భూములపై అవగాహన లేని వ్యక్తుల ఆస్తులను, ఎన్నారైల భూములను లక్ష్యంగా చేసుకుని భూ దందాలను యదేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ఇటువంటి భూ అక్రమ లావాదేవీలకు చెక్ పెట్టేందుకు “నో కాబ్జా” సమగ్ర భూ పర్యవేక్షణ యాప్ పరిష్కారం చూపనుంది!భూస్వాముల భద్రతకు సాంకేతిక పరిష్కారం!:
ఈ నో కబ్జా యాప్ ప్రతి ఆస్తిని క్రమంగా ట్రాక్ చేసి.. ఆక్రమణలు, మోసాలను నిరోధించడంతో పాటు భూస్వాములకు ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ యాప్ డ్రోన్ నిఘా, ఉపగ్రహ చిత్రాలు, ఆవర్తన సైట్ తనిఖీలు, సమయానుసార హెచ్చరికలు అందించడం ద్వారా భూమి అనధికార కార్యకలాపాల నుండి రక్షితంగా ఉందని నిర్ధారిస్తుంది.ఇదే సమయంలో... భూమిని కొనుగోలు చేసే ముందు ఎన్నారైలు, భూములపై అవగాహన లేని పెట్టుబడిదారులు అన్ని అంశాలలో స్పష్టమైన అవగాహన పొందే విషయంలో నో కాబ్జా దిక్సూచిలా పనిచేస్తుంది. ముఖ్యంగా.. భూమి చట్టపరమైన స్థితిని, యాజమాన్య చరిత్రతో పాటు సర్కార్ వర్గీకరణలను వెల్లడిస్తుంది.
అంతేకాకుండా.. భూములను కొనుగోలు చేసే వారు మోసాల భారిన పడకుండా ఉండేందుకు నో కబ్జా యాప్ లోతైన శోధన చేసేందుకు ప్రత్యేకంగా రూపొందించబడిన “సెర్చ్ రిపోర్ట్” సేవను అందిస్తుంది. దీని ద్వారా.. భూమి చట్టబద్ధంగా స్పష్టమైనదా..? వివాదాస్పదమైనదా..? నిరోధిత జాబితాలో ఉందా..? అనే విషయాలను ముందుగానే తెలుసుకోవచ్చు.మోసాల రహిత భూకొనుగోలు, అమ్మకాలకు పూర్తి రక్షణ!:భూమిని కొనాలని లేదా అమ్మాలని చూస్తున్న వారికి, నో కబ్జా యాప్ చట్టబద్ధంగా ధృవీకరించబడిన, సురక్షితమైన భూముల జాబితాను అందిస్తుంది. ఇందులో భాగంగా... ప్రతి లావాదేవీ పారదర్శకంగా ఉండటంతో పాటు.. నిజమైన భూమి యజమానులను మాత్రమే లిస్టింగ్ కు అనుమతిస్తుంది. ఇదే సమయంలో.. ప్రతి జాబితా కఠినమైన ధృవీకరణ ప్రక్రియలోకి వెళ్తుంది.ఫలితంగా... వినియోగదారులు మోసాలకు గురికాకుండా చూడబడుతుందని చెబుతున్నారు. ఒకవేళ వెంచర్, వ్యవసాయ భూమి లేదా నివాస ప్లాట్లను కొనుగోలు చేసినా, నో కాబ్జా ఒక మోస రహిత వేదికను అందిస్తుంది.రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ కాదు.. ‘ల్యాండ్ ప్రొటెక్టర్స్’!:తెలుగు రాష్ట్రాల్లో చాలామంది కొనుగోలుదారులు అమ్మకపు దారులు మధ్యవర్తుల సహాయంతో భూముల అమ్మకాలు, కొనుగోళ్లు జరుపుతుంటారు. మధ్యవర్తి సహాయం లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ఊహించలేరని చెబుతారు. అయితే.. వీటిలో చాలా భూముల తాలూకు ఖచ్చితమైన సమాచారం మధ్యవర్తులుకు తెలియవనే చెప్పాలి.దీంతో వీరు మోసపోవడమేగాక.. వీరిని ఆశ్రయించిన వ్యక్తులు మోసపోవడానికి, నష్టపోవడానికి వీరు ఒక కారణం అవుతున్నారు. కొన్ని సందర్భాల్లో మధ్యవర్తులు ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నారు.. సమస్యల పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో.. ఇలాంటి సమస్యలన్నింటికి నో కబ్జా పరిష్కారం చూపే వేదిక కానుంది!సాధారణంగా ఈ భూముల క్రయ, విక్రయాలను జరిపేవారిని రియల్ సంగతి తెలిసిందే.

# రైతు దీక్ష సభను విజయవంతం చేయాలి



**మద్దూరు, (ఫిబ్రవరి 08) :** కోస్గి పట్టణ కేంద్రంలో ఈ నెల 10న జరగ నున్న రైతు దీక్ష సభను విజయవంతం చేయా లని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కోరారు. శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలోని కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా విషయంలో రైతులను నెట్టేట ముంచిందన్నారు. దీనికై నిరసనగా కోస్గి పట్టణంలో సోమవారం చేపట్టబోయే రైతు దీక్షకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నారని,

కావున కొత్తపల్లి మండలం నుండి రైతులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద మొత్తంలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కొత్తపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మద్దూరు మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్, మద్దూరు మండల సీనియర్ నాయకులు సలీం, వీరారెడ్డి తదితరులు హాజరయ్యారు.

## వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం నాటికి నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను సిద్ధం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు







**తేదీ, ఫిబ్రవరి 08, 2025 నిర్మల్:** జిల్లా శనివారం రోజున దిలావార్ పూర్ మండలంలోని న్యూ లోలం గ్రామంలో పర్యటి ంచారు. మొదట గ్రామంలో గల నర్సరీని సంద ర్శించి నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీ లించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సంవత్సరం వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభోత్సవం నాటికి మొక్కలను అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. ఎప్పటికప్పుడు మొక్కలకు నీరును, పోషకాలను అందిస్తూ, మొక్కల ఎదుగుదలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అనంతరం గ్రామ ంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగ న్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యంగా ఉన్నా యని నిర్వాహకులను అభినందించారు. ఎల్లప్పుడు పిల్లలకు నాణ్య మైన ఆహారాన్ని అందిం చాలన్నారు. అంగన్వాడీలో పిల్లలను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు, పెయిం టింగ్స్ తదితర సౌకర్యాలపై అంగన్వాడి టీచర్ ను అభినం దించారు. అంగన్వాడీ పరిసరాల్లో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. చిన్నపిల్లలతో అదనపు కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. ఆ తర్వాత గ్రామంలో గల చెత్త సెరిగేషన్ కేంద్రాన్ని పరిశీలించి పలు సూ చనలు చేశారు. సరిగేషన్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్య్ర కమాలలో నిర్మల్ సిడిపిఓ నాగమణి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఉపాధి హామీ క్షేత్ర సహా యకులు మహేష్, అంగన్వాడీ టీచర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా పొల్ట్రీ లెజెండ్ ఎంపీ శేషయ్య 4 వ వర్ధంతి వేడుకలు



**షాద్ నగర్ ఫిబ్రవరి 08:** పౌల్ట్రీ పితామహుడు, పౌల్ట్రీ లెజెండ్ మన్నవ పెద్ద శేషయ్య గారి 4 వ వర్ధంతి సందర్భంగా పౌల్ట్రీ రైతులు ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు నెలకొల్పిన ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ కార్యదర్శి పాతూరి వెంకట రావు మాట్లాడుతూ షాద్ నగర్ ప్రాంతం చటాన్ పల్లి గ్రామ శివారులో 1980 లో సుమారు 120 ఎకరాలలో 100 కోళ్ల ఫారాలను ఏర్పాటు చేసి అనేక కుటుంబాలలో వెలుగుని నింపిన మహానుభావుడు. తన జీవితాన్నే కోళ్ల రైతుల సంక్షేమం కోసం ఉపయోగించిన మహోన్నత వ్యక్తి అన్నారు. నీతి నిజాయితీలతో, రైతుల సంక్షేమ, పౌల్ట్రీ అభి వృధి కొరకు నిత్యం పనిచేశారనీ, ఆయన లక్ష్యం, ఆశయాల కోసం అందరం నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు పాతూరి సత్యనారాయణ,

వసంత రావు , మలినేని శ్రీ ను, బంధారుపల్లి నాగేశ్వర రావు, కృష్ణ రావు, కుకుట్ల సత్యనారాయణ, ప్రభాకర్, కోటేశ్వర రావు, వెంకట రావు, పూర్ణ, నువ్వుల నాగేశ్వర్ రావు, కొర్రపాటి శ్రీను ,శివమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియమైన సహోదరులు, పార్టీ కార్యకర్తలు మరియు ఢిల్లీ ప్రజలకు అభినందనాలు



**షాద్ నగర్ ఫిబ్రవరి08:** ఇంతగొప్ప విజయాన్ని అందించిన మీ అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు! ఇది కేవలం ఒక ఎన్నికలో విజయమే కాదు, ఇది ఢిల్లీ ప్రజల విశ్వాసానికి ప్రతీక, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నడిచే అభివృద్ధి మార్గానికి ప్రజలు చూపించిన మద్దతుమేము ఎప్పుడూ ప్రజా సేవనే మా ధ్యేయంగా పెట్టుకున్నాం. ఈ విజయంతో మా మీద మీరు ఉంచిన బాధ్యత మరింత పెరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయ కత్వంలో దేశం ముందుకు సాగుతున్న ఈ యాత్రలో, ఇప్పుడు ఢిల్లీ కూడా మరింత బలం గా భాగస్వామ్యమవుతుంది. మా ప్రాముఖ్య లక్ష్యాలు: ఢిల్లీకి శుద్ధమైన తాగునీరు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ట్రాఫిక్ సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారాలు యువతకు ఉద్యోగ అవకాశాలు, వ్యాపార అభివృద్ధికి మెరుగైన పథకాలు మహిళా భద్రతకు మరింత కట్టుదిట్టమైన చర్యలు

ఆరోగ్యం విద్యా రంగాల్లో విప్లవాత్మక మార్పులుఇది కేవలం బీజేపీ గెలుపు మాత్రమే కాదు, ఇది "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" సిద్ధాంతానికి ప్రజలు ఇచ్చిన మద్దతు. మీ ఆశీర్వాదంతో, మీ మద్దతుతో, ఢిల్లీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నేను, మా పార్టీ నాయకులు, ప్రతి కార్యకర్త కృషి చేస్తాము. భారత మాతా కి జై! వందేమాతరం!.

## ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై అక్షరను ఆశీర్వదించిన మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్



**:-మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలంలోని వెంకటియా తండా మాజీ సర్పంచ్ సూర్య నాయక్ కుమార్తె అక్షర ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై అక్షరను ఆశీర్వదించిన మాజీ మంత్రి, శాసనమండలి బిఆర్ఎస్ పార్టీ విప్ శ్రీమతి సత్యవతి రాథోడ్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు బండ బిక్షం రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బోడా శ్రీను, బొమ్మకంటి వెంకట్ గౌడ్, రాము గౌడ్, సంకిపల్లి నరసింహారెడ్డి, నవీన్ తదితరులుపాల్గొన్నారు

# ఫిబ్రవరి 24,25 తేదీలలో షాద్ నగర్ పట్టణంలో జరిగే రంగారెడ్డి 26వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం నిరసనగా,రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలనే డిమాండ్ ఫిబ్రవరి10న ప్రజాసంఘాల ఛలో ఇందిరాపార్కు మహాధర్నా విజయవంతం చేయగలరు**



**షాద్ నగర్ ఫిబ్రవరి08:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం స్థానిక సిఐ టియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కె.వై.ప్రణయ్ అధ్యక్షత జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మా ట్లడారు. కేంద్రం ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దేశ విద్యా రంగానికి తీవ్ర అన్యాయం చేసిందని, అరకొర నిధులు కేటాయించి విద్యఅభివృద్ధి చేయకుండా, కార్పోరేట్, ప్రైవేటు రంగానికి విద్యను అప్పజెప్పే కుట్రలు చేస్తోందని కేంద్ర బడ్జెట్లో విద్యకుబడ్జెట్ నిధులు కోతలు పెట్టడాన్ని నిరసనగా అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్కులో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఈ మహా ధర్నాకు విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి తీసుకుని వచ్చిన నూతన విద్యావిధానం అమలు చేయాలంటే దేశంలో 4లక్షల 82వేల కోట్లు అవసరం కాగా 1,25,000 కోట్లు అంటే కేవలం మొత్తం బడ్జెట్లో 2.32% మాత్రమే కేటాయింపు జరిపారు, జిడిపి లో 0.2% మాత్రమే నిధులు కేటాయించారు. విద్యను కార్పోరేట్ సెక్టార్ కోసం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. మోడీ విద్యకు నిధులు ఇవ్వకుండా ఐఐటిలు, సెంట్రల్ యూనివర్శి టీలు, ఐఐఎం లకు కనీస నిధులు ఇవ్వలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ములుగు ట్రైబల్ యూనివర్శిటీలకు నిధులు ఇవ్వలేదు. జిల్లాకో నవోదయ, ఏకలవ్య, పాఠశాలలు ప్రస్థావన లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా విద్యకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రానున్న బడ్జెట్లో 30% నిధులు కేటాయింపు చేయాలని, విద్యశాఖకు మంత్రిని నియమి ంచాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 24,25 తేదీలలో షాద్ నగర్ లో రంగారెడ్డి జిల్లా మహాసభలు జయప్రదం చేయండి: బి.శంకర్ ,జిల్లా కార్యదర్శి. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రంగారెడ్డి జిల్లా26వ మహాసభలు ఫిబ్రవరి 24,25 తేదీలలో షాద్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి బి.శంకర్ కోరారు. జిల్లాలో విద్యారంగ పరిస్థితి చర్చించి భవిష్యత్ పోరాటాలకు దిక్సూచి కోసం జిల్లాలో అన్ని స్థాయిలో మహాసభలు జరుపుకోని జిల్లా మహాసభలు షాద్ నగర్ లో జరుపుతున్నామని ఈ మహాసభలకు విద్యార్థులు, మేధావులు, పురప్రముఖులు, ప్రజలు తోడ్పాటును అందించాలని కోరారు. రాష్ట్రంలో ఫీజు రీయంబర్స్ మెంట్స్, వసతిగృహాలు సమస్యలు, మెస్ ఛార్జీలు, ప్రైవేటు, కార్పోరేట్ ఫీజులను నియంత్రణ కోసం తదితర తీర్మాణాలు ఈ మహాసభలలో చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చరణ్, శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు శ్రీకాంత్, స్టాలిన్, అరుణ్, జిల్లా నాయకులు వేణు తదితరులు పాల్గొన్నారు..

# వలస ఆదివాసీ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



**పినపాక :** పినపాక మండలంలోని వలస ఆదివాసి గ్రామం పిట్టతోగు గ్రామంలో వలస ఆదివాసీల చదువు కోసం ఏర్పాటుచేసిన శ్రీ సత్య సాయి పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, ఇతర విద్యా ఉపయోగిత సామా గ్రిని అందజేశారు. శనివారం మహర్షి స్వచ్ఛ ంద సేవా సంస్థ సంస్థ ఆధ్వర్యంలో ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం ఉద్యోగి రమణ అంద జేశారు. అనంతరం స్వచ్ఛంద సేవ అధ్యక్షులు తొలేం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని ఉద్దేశంతో శ్రీ సత్య సాయి పాఠశాల ఆదివాసి గ్రామాలలో విద్యా సౌకర్యాలను మెరుగు పరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి అనూష, గ్రామస్తులు సంతోష్, మహేష్, ఎర్రయ్య, బద్రి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు

# పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న అన్యాయాలను అరికట్టాల్సిందే


**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం**



**పినపాక :** పినపాక మండ లంలో కొన్ని పెట్రోల్ బంకుల్లో మోసాలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్న వాటిని అరికట్ట డంతో అధికార యంత్రాంగం విఫలం అవుతోందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆరోపించారు. శనివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బంకుల్లో తనిఖీలు తూతూమ ంత్రంగానే కొనసాగుతున్నాయని ఇదే అదునుగా భావించిన కొందరు బంక్ నిర్వాహకులు అధికారులతో లోపాయికారిగా ఒప్పందాలు చేసుకొని ఈ మోసాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. తూనికలు, కొలతల శాఖ అధికారులు ఈ బంక్లను విధిగా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. లీటర్ పెట్రోల్లో ఏమైనా కోత వేస్తున్నారా? పూర్తి స్థాయిలో పాయింట్లు వస్తున్నాయా..? ఎక్కడైనా పాయింట్లు జంప్ అవుతున్నాయా? పెట్రోల్ నాసి రకంగా వస్తుందా? అనేవీ తరచూ పరిశీలించాలని కోరారు.

పెట్రోల్ బంకుల్లో తప్పుగా డెన్సిటీ చూపించి అమ్మకాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించినట్లుగా తెలిపారు. ఈ విషయంలో అధికారులు నిజా నిజాలు తేల్చి , తప్పుగా డెన్సిటీ చూపించిన బంకులపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దారుకు వినతి పత్రం అందించినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోడి రెక్క ల సాయికుమార్,పినపాక మండల యూత్ ప్రెసిడెంట్ సింహాద్రి మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంతత



**తొర్రూరు :** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని జగద్గురు గీతా ఆశ్రమ వ్యవస్థాపకులు జ్ఞాన చైతన్యానంద స్వామి తెలిపారు. శనివారం మండలంలోని వెలికట్ట గ్రామ శివారులో నెలకొల్పిన జగద్గురు గీత ఆశ్రమ 20వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాకవి బమ్మెర పోతన విగ్రహాన్ని ప్రతిష్టించారుచీరాలకు చెందిన ప్రణవానంద స్వామి, కోరుట్లకు చెందిన జగదీశ్వర్ ఆనం దగిరి స్వామి ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా చైతన్యానంద స్వామి మాట్లాడుతూ.. ఈర్ష్య, అసూయ, ద్వేషాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని,ప్రజల్లో భక్తిభావం పెరిగినప్పుడే మానసిక అశాంతి తొలుగుతుందన్నారు. మనకు అందించిన అమూల్య సంపద భగవద్గీత అని, అది చదివినంతలో సరిపోదని, వంట పట్టిం చుకోని ఆచరించాలన్నారు. భారతదేశం ఎంతో గొప్పదో చెప్పడానికి భగవద్గీత ఒకటి చాలు నన్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సభ్యులు గురిజాల సోమిరెడ్డి, ప్రతి కంఠం వెంకటేశ్వర రాజు, బోయిన రవీ ంద ర్,చిత్తలూరి సతీష్, పబ్బోజు వెంకటాచారి, వెంకటేశ్వర్లు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి గిట్టుబాటు ధర కల్పించాలి

## తెలంగాణ రైతు సంఘం డిమాండ్



**మరిపెడ :** మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తం గా నాఫేడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కందాల రమేష్ అన్నారు. ఈరోజు ప్రజా సంఘాల కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. మద్దతు ధర క్వింటాలుకు ఇరవై ఐదు వేల రూపాయలు నిర్ణయం చేసి ప్రభుత్వ కొనుగోలు చేయాలి అని అన్నారు,. తెలంగాణ రాష్ట్రం లో మిర్చి సాగు చేస్తున్న రైతులకు తామర పురుగు తెగుళ్ల తీవ్ర నష్టం చేస్తుంటే మరొకవైపున సగానికి పైగా తగ్గిన మిర్చి ధర రైతులను ఆర్థికంగా కుంగ తీస్తుంది అన్నారు ,2023 జనవరి సీజన్లో 25 వేల రూపాయల ధర పలికిన మిర్చి 2024 జనవరిలో 19వేలకు 2025 జనవరిలో 12,13 వేల రూపాయలకు తగ్గిపోయి సగం ధర కూడా మార్కెట్లో రైతులకు లభించడం లేదని భారీ పెట్టుబడులతో వ్యవసాయం చేసిన మిర్చి రైతులకు అప్పుల భారం పెరిగి ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 4 లక్షల ఎకరాల విస్తీర్ణం నుంచి 2,34,000 ఎకరాలకు విస్తీర్ణం పడిపోయి అందులో30- 40 శాతం పంట తెగుళ్లతో దెబ్బతిన్న 60 -70శాతం పంట విస్తీర్ణం లో దిగుబడి వచ్చిన కనీస ధర లభించక రైతుల లక్షల రూపాయలు నష్టపోతున్నారు అని అన్నారు. రైతు భరోసా విడుదల అంటూ రైతులు సంబరపడిన నిమిషాలు వ్యవధిలో ఆశలు ఆవిరి అవుతున్నా పరిస్థితి నెలకొంది అని ఒక ఎకరం వెంట రెండవ ఎకరాకు భరోసా విడుదల లేదు అన్నారు. రుణమాఫీ పూర్తి చేయడం లేదని రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న రైతులు బ్యాంకు రుణాలు చెల్లించిన తిరిగి అప్పు ఇచ్చే పరిస్థితి లేదు, రుణమాఫీ రాదు ఆ రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది అన్నారు, జిల్లా లో ధాన్యం బోనస్ విడుదల కాకపోవడం తో రైతులు బ్యాంకు లో చూట్టూ తిరుగుతున్నారు అని వెంటనే రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం బోనస్ విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ రైతులకు పేదలకు కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్ అనుకూల వైఖరి తో ఉందని వ్యవసాయ రంగం సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు తగ్గించి కోత పెట్టి అన్యాయం చేస్తున్నారు అని అన్నారు, కేంద్ర బడ్జెట్ కి ప్రత్యామ్నాయ విధానాలు,సవరణలు సూచిస్ ఫిబ్రవరి 10 ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు అల్లీ శ్రీనివాస్, యామిని నారాయణ, షేక్ షరీఫ్, రాజశేఖర్,స్వామి, నరేష్, మహేష్, యలయ్య, తదితరులు పాల్గొన్నారు

# బాదావత్ వెంకన్న భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

**మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**:-మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ పట్ట ణకేంద్రం లొని మాకులతండా లోని బాదావత్ వెంకన్న స్వర్గస్తులయ్యారు వారి నివాసం వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మృతి పట్ల ప్రగడ సానుభూతి తెలియపరిచి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించిన బోడ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్లావత్ బాల నాయక్,బోడ బావుసింగ్ నాయక్,బోడ రమేష్ నాయక్,బానోతు నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వాన్ని చాటుకొని ముందడుగు వేసిన లారి డ్రైవర్ శ్రీను



**:-మరిపెడ :** మహబూ బాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా శివారు, ఖమ్మం వెళు ్ళ మార్గంలో కాకతీయ కళాతో రణం దాటాక రోడ్డు మధ్యలో ఏర్పడిన గుం త కారణం వలన నిన్న లారి- ఆటో ఢి కొట్టి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తోటి లారి డ్రైవర్, మరిపెడ మండలం, గిరిపురం గ్రామానికి చెందిన బానోతు శ్రీను,ఈ రోజు ఆ యొక్క మధ్యలో కర్రకు ఎర్ర కలరు క్లాత్ కట్టి,తట్ట చేత పట్టి ఆ యొక్క గుంత పూడ్చి మానవత్వాన్ని చాటుకున్నాడు.

వీరు చేసిన మంచి పనికి గాను తోటి డ్రైవర్లు, ప్రయాణికులు, ప్రజలు అభినందించినలు తెలుపుతూ, హర్షం వ్యక్త పరుస్తున్నారు.

# అచ్చమ్మ అక్కను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**:-మరిపెడ** :మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బీచ్ రాజుపల్లి గ్రామపం చాయతీ పరిధిలో జర్పుల తండ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అచ్చమ్మ బాయ్ అమ్మ వారి గుడి ఆలయంలో విగ్రహ పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంటి కొమ్మ యుగంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరిపెడ బంగ్లా మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్ మరియు తండ నాయకులు గ్రామ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు

# అప్, కాంగ్రెస్ పార్టీలను ఈడ్చిపడేసిన కమలం

## జి.రమేష్ బీజేపీ మండల అధ్యక్షులు



**ఉట్కూర్ మండలం** :దేశ ప్రజలు బిజెపి ఆనంద సంబరాలు.ఈరోజు దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దీటైన సమాధానంతో అప్ మరియు కాంగ్రెస్ పా ర్టీలను ఎదుర్కొని ఘనవిజయం సాధించింది.బిజెపి ఘనవిజయంతో దేశంలోని ప్రజల సంబ రాలు ఆకాశాన్ని తాకుతున్నాయి, అలాగే రాబోయే ఎన్నికల్లో ఇదేవిధంగా తెలంగాణలో కూడా బిజెపి జెండా తప్పకుండా ఎగురుతుంది. దేశ ప్రజలందరి చూపు బిజెపి వైపు.
ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నారాయణపేట్జిల్లా బీజేవైయం అద్యక్షులు భరత్ బీజేపీ మండల సీనియర్ నాయకులు,కె.గోపాల్, రమేష్ సందీప్, ఆశప్ప, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## కూల్చిన పాఠశాల స్థలంలో కొంత స్థలాన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలకు కేటాయించాలి

### కురవి ఎమ్మార్వో కి పిడిఎస్యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

**ఆ స్థలంలోనే కొత్త పారిగోడ నిర్మించాలి**

**ప్రైవేటు కమర్షియ అవసరాలకు స్థలాన్ని కేటాయించకూడదు**

**పాత ఫర్నిచర్ ను ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలంపాట నిర్వహించాలి**

**వేలంపాట ద్వారా వచ్చిన నిధులను విద్యార్థుల సంక్షేమానికి ఉపయోగించాలి**

**ఈ స్థలాన్ని ఇతర ప్రయోజనాలకు వాడితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్**



**:-కురవి** :మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కూల్చివేసిన స్థలంలో కొంత భాగాన్ని కురవి గిరిజన ఆశ్రమ పాఠశాలకు కేటాయిం చాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో మండల ఎంఆర్ఓ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ. పాఠశాల పారిగోడను కూల్చి కొంత స్థలాన్ని కేటాయించి, అదే ప్రదేశంలో కొత్త పారిగోడను నిర్మించాలని కోరారు. గత 70 సంవత్సరాలుగా విద్యార్థులకు సేవలందించిన ఈ స్థలాన్ని ప్రైవేట్ కమర్షియల్ అవసరాలకు వినియోగించకూడదని, ఇది విద్యారంగానికి కేటాయించాల్సిన ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. ఈ స్థలాన్ని విద్యా ప్రయోజనాల కోసమే ప్రభుత్వ అధికారులు కేటాయించకపోతే, ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. పాత పాఠశాల భవనంలోని ఫర్నిచర్, తలుపులు, కిటికీలు, బల్లలు, కుర్చీలు మొదలైన వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం పాట నిర్వహించి, వచ్చిన నిధులను విద్యార్థుల సంక్షేమానికి వినియోగించాలని డిమాండ్ చేశారు. అక్రమ ప్రయోజనాలకు వాడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించిన పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్. విద్యార్థుల హక్కులను కాపాడేందుకు ఎప్పుడైనా ఉద్యమానికి సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ యొక్క స్థలాన్ని కురవి గిరిజన ఆశ్రమ పాఠశాలకు కొంత స్థలాన్ని కేటాయించి పారి గోడను నిర్మించిన కృషి చేయాలని అధికారులను కోరారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న పిడిఎస్యు నాయకత్వం, ఈ డిమాండ్లను త్వరలోనే నెరవేర్చాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగీత, రమాదేవి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్న బీజేపీ నాయకులు



**మద్దూరు, (ఫిబ్రవరి 08) :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో కొడంగల్ నియోజకవర్గంతో పాటు మద్దూరు మండల కేంద్రంలో శనివారం సాయంత్రం పాత బస్టాండ్ చౌరస్తాలో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల తో పాటు ఢిల్లీలో కూడా విజయం సాధించడం చాలా గర్వంగా ఉందన్నారు. తెలంగాణలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బిజెపి నాయకులు శంకర్, వెంకటయ్య, భరత్, రాఘవేందర్, రాము, కాశీనాథ్, హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దూస్ కల్ లో ఘనంగా స్వపరిపాన దినోత్సవం



**షాద్ నగర్ ఫిబ్రవరి08:**రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం దూస్ కల్ ఉన్నత పాఠశాల యొక్క విద్యార్థులు ఈ రోజు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం జరిగి ంది.ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా వెన్నెల, మండల విద్యాధికారిగా మణివర్ధన్, జిల్లా విద్యాధికారిగా తరుణ్ మరియు ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి కింది తరగతుల వారికి బోధించడం జరిగింది. బోధనభ్యసన పిదప సాయంత్రం విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, శైలజ, భాగ్య, సతీష్, రేడ్యా లాల్ లు జరిగింది.

# హస్తిన పీఠంపై బీజేపీ జెండా ఎగురవేసిన నరేంద్రుడి సైన్యం

**ఒక్కొక్కటిగా కమలం గూటికి చేరుతున్న రాష్ట్రాలు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా,లక్ష్మణ్ రెడ్డి**



**నారాయణపేట జిల్లా** :మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు హస్తిన ఇలా ఒక్కొక్క రాష్ట్రం బీజేపీ ఖాతాలో చేరుతున్న వైనం చేసేదేమీలేక నిట్టూరుస్తూ కుదేలైన ప్రతిపక్ష పార్టీలు, దిక్కు తోచని స్థితిలో కాంగ్రెస్నరేంద్రమోడీగారు తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిండు అని చెప్పిన గుంపు మేస్త్రీ,ఢిల్లీలో ఆర్భాటంగా ప్రచారం చేసి తెలంగాణలో 6 గ్యారంటీలు, 66 హామీలు ఇచ్చేసినం అని జూటా మాటలను చెప్పి హస్తిన ప్రజలను మోసం చేయాలనీ, తెలంగాణ రైతుల శ్యాపనార్థాలతో హస్తినకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రికి ఢిల్లీ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడమే కాకుండా,గాడిద గుడ్డు రూపంలో గుండు సున్నానే ఇచ్చారు.విశ్వ గురువుగా శ్రీ నరేంద్ర మోడీగారిని ప్రపంచ దేశాలు కొనియాడుతుంటే, నాకు ఎదురే లేదని, నన్ను ఓడించాలంటే మోడీ గారు మల్లి జన్మించాలని విర్రవీగి,లిక్కర్ స్కాములో, అవినీతి స్కాములో ఇరుక్కుపోయిన శ్రీ కేజ్రీవాల్,ఓటమి చవి చూసి ఇంటిబాట పట్టారు.బి ఆర్ ఎస్ నాయకులతో లిక్కర్ దోస్తాన్ చేసిన ఆమ్ ఆద్మీ పార్టీకి గుణపాఠం చెప్పిన హస్తిన ఓటర్లు.ఢిల్లీలో బీజేపీని గెలిపించింది రాహుల్ గాంధీ , అని బీజేపీ గెలుపుపై చవకబారు మాటలు మాట్లాడిన కే టీ ఆర్ గారూ తెలంగాణాలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మీ పార్టీకి కూడా గుండు సున్నానే వచ్చింది కదా, అంటే బీజేపీని గెలిపించింది బి ఆర్ ఎస్ పార్టే అని అనుకోవాలా, మీ అహంకారపూరితమైన మాటలవల్లే తెలంగాణాలో మీ పార్టీకి పుట్టగతులు లేకుండా పోయినయ్, మీ బాటలో నడిచిన ఆమ్ ఆద్మీ పార్టీకి హస్తిన ప్రజలు చరమ గీతం పాడారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం గ్రామపంచాయతీ పూసల తండాకు కు చెందిన బానోతు బాలాజీ (50) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయం పనులు చేసుకునే బాలాజీ మద్యం తాగే అలవాటు ఉంది. ఈ క్రమంలో తీవ్ర మనస్థాపానికి చెంది పురుగుల మందు తాగడం జరిగింది. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం మహబూబాద్ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం బాలాజీ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలాజీ కి భార్య ఒక కూతురు, కుమారుడు ఉన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కాలేజీల పై చర్యలు తీసుకోవాలి

**యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు**



**-మరిపెడ** :యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ గార్ల తొర్రూరు కేసముద్రం పెద్ద గూడూరు మహబూబాబాద్ కొరవి మండలాల్లో ప్రైవేటు కళాశాలలో విద్యార్థుల కు సర్టిఫికెట్స్ ఇవ్వాలంటే మేము ఇవ్వాలంటే విద్యార్థుల దగ్గర ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కళాశాల పైన చర్యలు తీసుకోవాలని వీరబాబు డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై తక్షణమే చర్యలు చేపట్టాలి నీ లేనియెడల కళాశాల ఎదుట యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని వీరబాబు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్లు ఫీజు రియంబర్మెంటు స్కాలర్షిప్లు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని అని అన్నారు ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చలర్లకు యాజమాన్యాలు నెలసరి వేతనాలు ఇవ్వలేక తీవ్రమైనటువంటి ఇబ్బందులకు గురవుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్లు తక్షణమే విడుదల చేయాలని వీరబాబు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు క్రాంతి సంజయ్ శ్రీకాంత్ ఉమేష్ సుధీర్ గర్ల్స్ కమిటీ నాయకులు ఉమా ప్రియాంక శ్రావణి లహరి సుజాత నజీమా అగ్రా సుప్రియ నిహారిక మమత స్వాతి తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీలో బిజెపి గెలుపుతో నాయకుల సంబరాలు



**-తొర్రూరు** :ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలిచిన సందర్భంగా తొర్రూరు అర్బన్ మండల అధ్యక్షులు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ లో పాటకులు కాల్చి స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా తొర్రూరు అర్బన్ అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి 27 సంవత్సరాల తర్వాత ఈ రోజు అధికారం చేపట్టడం చాలా సంతోషం కలిగించే అంశంగా చెప్పవచ్చు అని అన్నారు. ఇంతటి చారిత్రాత్మక విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లోజిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శిలు కాగు నవీన్,ప్రశాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు శీలం శ్రీనాథ్, బీజేవైఎం కాలేజ్ కన్వీనర్ నూకల నవీన్,జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు,పులెందర్,మండల నాయకులు గడల శేఖర్,గట్ల భరత్, జలగం రవి,విష్ణువర్ధన్ చారి,గంధం రాజు, సత్యనా రాయణ,చలపతి రాజు,సందీప్,జగదీశ్, శ్రీకాంత్,శివ,ఉదయ్,సారయ్య, మహేష్,విజయ్ కుమార్, శ్రీనివాస్ చారి,సందీప్, రాజశేఖర్,కొంపెల్లి హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# ఇది ఢిల్లీ గర్వపడే రోజు అబద్ధపు హామీలకు మోసపూరిత రాజకీయాలకు తిప్పికొట్టిన రోజు

**బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్**



**షాద్ నగర్ ఫిబ్రవరి08:**ప్రియమైన ఢిల్లీ ప్రజలారా మా బీజేపీ జ
సైనికులారాఈ విజయోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక నమస్కా రంఈరోజు ఢిల్లీ గర్వపడే రోజు ఈరోజు సత్యం, సమర్థత, అభివృద్ధి గెలిచిన రోజని మీరు నిరూపించారుఢిల్లీ మోసపూరిత రాజ కీయాలను తిరస్కరించింది అభివృద్ధిని గెలిపించిందిఈ గెలుపు ఒక్క ఎన్నిక గెలిచిన గెలుపు కాదు ఇది విప్లవ గర్జనఇది నరేంద్ర మోదీ గారి అభివృద్ధి మార్గానికి ప్రజలు ఇచ్చిన మద్దతు ఇది కుటుంబ రాజకీయాలకు ఢిల్లీ చెప్పిన గుడ్బై ఇది తప్పుదారి పట్టించే హామీలను ప్రజలు తిప్పికొట్టిన రోజు ఇది బీజేపీ కేవలం ఓ పార్టీ కాదు, ఒక శక్తి అనే నిజాన్ని ఢిల్లీ మరోసారి చూపిన రోజుఇప్పుడే నిజమైన పని ప్రారంభంఢిల్లీని అవినీతి, అబద్ధపు హామీల నుండి పూర్తిగా విముక్తం చేస్తాంరాత్రి 12 గంటలైనా, మహిళలు భయపడకుండా తిరిగేలా భద్రత పెంచుతాంయువత కోసం ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలను విపరీతంగా పెంచుతాంముస్లింలను మోసం చేసే మత రాజకీయాలను భయటపెట్టేసి, సత్యాన్ని ప్రదర్శిస్తాంచివరి వ్యక్తి అభివృద్ధి చెందేలా, ప్రధాని మోదీ గారి మార్గంలో ముందుకు సాగుతాంఈ విజయం ప్రజలదిఈ గెలుపు ఢిల్లీ భవిష్యత్తు కోసంఈ గర్జన మరోసారి ఢిల్లీని ప్రపంచంలో నెంబర్ 1 నగరంగా మార్చేలా నరేంద్ర మోదీ జిందాబాద్! బీజేపీ జిందాబాద్భారత మాతా కి జై! జై శ్రీరామ్

## కౌటాల :టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన కౌటాల యూత్ అధ్యక్షుడు



**కౌటాల :ఫిబ్రవరి 8.**
:హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సిర్పూర్ టి నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌటాల మండల యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి కార్తీక్. కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.కౌటాల యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గం లోని పలు సమస్యలు ప్రధానంగా కౌటాల మండలంలోని సమస్యలన్నీ కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కేటీఆర్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గం లో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నా వంతు కృషి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని కోరారు.

## పేకాట స్థావరం పై దాడి చేసి పలువురి పై కేసు నమోదు చేసిన సిర్పూర్ (టి) ఎస్సై కమలాకర్



**సిర్పూర్ టౌన్:ఫిబ్రవరి 8**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండ లంలో పేకాట స్థావరంపై దాడి చేసి పలువురిపై కేసు నమోదు చేసిన పోలీసులు. జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు, కాగజ్నగర్ డిఎస్పీ రామా నుజం,కౌటాల సిఐ రమేష్ ఆదేశాల మేరకు సిర్పూర్ (టి) పోలీసులకు అందిన పక్క సమాచారం మేరకుసిర్పూర్(టి)పోలీసు స్టేషన్ పరిధిలోని హుడికిలి గ్రామ శివారులో పేకాట ఆడు తుండగా అట్టి పేకాట స్థావరంపై దాడి చేయగా పేకాట ఆడుతున్న కొంద రు పారిపోవడంతో దొరికిన ఇద్దరిని అదుపులో తీసు కొని విచారించడంతో మొత్తం తొమ్మిది మంది పేకాట ఆడుతున్నట్లు తెలిపారు.సిర్పూర్ (టి) ఎస్ఐ కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం పేకాట ఆడుతున్న పాల్ రమేష్, ఎల్ములే సాగర్ లను అదు పులో తీసుకోని విచారించ గా, ఏడుగురు పారిపోయా రని అన్నారు.పారిపోయిన వారిలో కిర్మిరే బాపురావు, చౌదరి సాయినాథ్, చౌదరి బంర్, చౌదరి ప్రవీణ్, కిర్మిరే నవీన్, కుర్సంగి మారుతి, చందన్ కర్ సుధాకర్ లు పారిపో యారని అన్నారు. పట్టు బడ్డ ఇద్దరితో పాటు పారిపోయిన ఏడుగురిని కలిపి మొత్తం 9 మంది వ్యక్తులు పై కేసు నమోదు చేసి వీరి వద్ద నుండి 800/- రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్, రెండు పేకాట సెట్స్ స్వాధీనం చేసుకోని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కమలాకర్ తెలిపారు. మండలంలో పేకాట, క్రికెట్ బిట్టింగ్ లు, జూదం, కోడి పందాలు, మాట్కా, ఆటల ను సహించేది లేదని అన్నా రు.ఇలాంటి కార్య కలాపాలను ఎవరైనా నిర్వ హిస్తున్నారని తెలిస్తే కేసు లు నమోదు చేసి చట్టపర మైన చర్యలు తీసుకుంటా మని అన్నారు. పేకాట, జూదం మట్కా,క్రికెట్ బెట్టి ంగ్లు,కోడి పందాలు వాటితో జీవితాలు నాశ నం చేసుకోవద్దని ఎస్సై కమలాకర్ అన్నా రు.ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టి) ఎస్ఐ కమలాకర్ తో పాటు పోలీసులు పాల్గొ న్నారు.

# పిల్లల్లో పోషణ లోపాలపై సదస్సు

**బెజ్జూర్: ఫిబ్రవరి 8** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు పిల్లల్లో పోషణలోపం తగ్గించడం, నివారణపై వీవోఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సును నిర్వహించినట్లు ఏపీఎం మోహన్ లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎం మోహన్లాల్, చంద్రశేఖర్ మాట్లాడుతూ... గ్రామాల్లో పిల్లలు పోషణ లోపం పెరుగుతున్నట్లుగా అనేక



పరిశోధనల్లో తెలిపాయన్నారు. పోషణ లోపం ఉంటే పిల్లలు శారీరకంగా, మాన సికంగా ఎదగలేరని తెలిపారు. వారి మెదడు వృద్ధి చెందాక రోగ నిరోధక శక్తి తగ్గిపోయే ప్రమాదాలు ఉన్నాయన్నారు. దీనివల్ల తరచూ ఆ పిల్లలు జబ్బు పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ దశలో సరైన పోషక ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత సంబంధించిన కొన్ని చిన్నపాటి పద్ధతులు పాటించడం ద్వారా పిల్లల్లో పోషణ లోపం నివారించవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా సమైక్య అధ్యక్షులు పోర్తేటి శ్రీదేవి మాట్లాడుతూ... వివోఏలు అంగన్వాడి టీచర్ల సహాయంతో గ్రామాల్లోని రెండేళ్లలోపు పిల్లలున్న కుటుంబాలను గుర్తించి, రెండు నెలల వ్యవధిలో మూడుసార్లు ఆ కుటుంబాలను సందర్శించి పిల్లల పోషణ మరియు సంరక్షణ గురించి చర్చించాలన్నారు. అవసరమైతే వారి సమస్యలు అంగన్వాడి టీచర్, ఆశ, మహిళా స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలలో పరిష్కరించడానికి వీవోఏలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సంఘం సామాజిక కార్యకర్తలు ( వివోఏ),ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జాతీయ నులిపురుగుల దినోత్సవ అవగాహన సదస్సు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : ఫిబ్రవరి 8, :** ఆసిఫా బాద్ జిల్లా బెజ్జూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ దవఖానలో సి హెచ్ ఓ గణేష్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10వ తేదీన నిర్వహిం చుకునే నులిపురుగుల జాతీయ దినోత్సవం సం దర్భంగా ఆశా వర్కర్లకు, ఏఎన్ఎం లకు ఔష ధాల గురించి వివరించడం జరిగింది. చిన్నపి ల్లలకు వచ్చే నులిపురుగులను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను, ఔషధాలను సమయానికి ఇచ్చే విధంగా ఆశ వర్కర్లకు, ఏఎన్ఎం లకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా ప్రతి ఇంటిలో ఉన్న చిన్న పిల్లలకు, పాఠశాలలో చిన్నపిల్లలకు సమయానికి ఔషధాలను అంద జేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ రాజా వర్ధన్, సురేఖ, సుచిత్ర,వివిధ గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు

# ఏకలవ్యలో దరఖాస్తుల ఆహ్వానం




**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 08** :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గల తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల (సిబిఎస్సి) సిర్పూర్ (టి) లో కామర్స్ పిజిటి బోధించడానికి అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోగలరని పాఠశాల ప్రిన్సిపాల్ కనిక వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను కాగజ్నగర్లోని ఎకలవ్య పాఠశాల నందు అందజే యాలని, స్థానిక పాఠశాల నందు సోమవారం ఉదయం 10.00 గంటలకు అభ్యర్థుల విద్యా అర్హతలతో పాటు మార్కులు ఆధారంగా డెమో నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఇతర వివరాలకు ప్రిన్సిపాల్ నీ సంప్రదించాలని కోరారు.

# చింతల మానేపల్లి మండలకేంద్రంలో వాహనల తనిఖీలు చేపట్టిన పోలీసులు

## ఎస్సై నరేష్ ఆదేశాల మేరకు



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 08** :కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండల కేంద్రంలో నిచౌం ్స్తాలో వాహనలు ఎస్సైనరేష్ ఆదేశాల మేరకు వాహనలు తనిఖీలు చేస్తున్నట్లు పోలిసులు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్,సరైన పత్రాలు, కల్గివుండాలని,తల్లి తండ్రులుమైనర్లకు వాహనాలు ఇవ్వకూడదనిసూచించారు. నంబర్ ప్లేట్లు లేని, మద్యం తాగి వాహనాలు నడుపుతే చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు.

# భాగ్యలక్ష్మి కి రెస్కో చైర్ పర్సన్ పదవి



**కుప్పం బీ ఫిబ్రవరి, 08 :**భాగ్యలక్ష్మి త్రిలోక్ కు రెస్కో చైర్మన్ పదవి దక్కుతుందని కుప్పంలో చర్చ జరుగుతోంది. ఉన్నత విద్యావంతురాలు అయిన భాగ్యలక్ష్మి తొలి నుంచి టిడిపి పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతర కృషి కొనసాగించారు. భాగ్యలక్ష్మి భర్త త్రిలోక్ నాయుడు గత మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థిగా రంగంలోకి దిగినప్పటికీ కాలం కలిసి రాకపోవడంతో ఓటమి పాలయ్యారు. అప్పట్లో పార్టీ పటిష్టత కోసం సొంత నిధులు వెచ్చించి పార్టీని నడిపించడంలో కీలక పాత్ర పోషించిన త్రిలోక్ ఒక రోడ్డు ప్రమాదంలో అనారోగ్యం బారిన పడి కోలుకోలేకపోతున్నారు. పార్టీ కోసం ఎంతో కష్టం అనుభవించి పార్టీని ముందుండి నడిపించేందుకు కృషి చేసిన తన కుటుంబానికి న్యాయం చేయాలని భాగ్యలక్ష్మి కూడా గతంలో చంద్రబాబు నాయుడు ను కలిసి విన్నవించారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం కూడా భాగ్యలక్ష్మి కి కీలక పదవి ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు కుప్పంలో చర్చ నడుస్తుంది. ఇప్పటికే మున్సిపల్ చైర్ పర్సన్ పదవి భాగ్యలక్ష్మి త్రిలోక్ కు దక్కనుందని ప్రచారం సాగుతున్నప్పటికీ ఉన్నత విద్యావంతురాలు అయిన భాగ్యలక్ష్మీ త్రిలోక్ కుప్పం నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన రెస్కో కు చైర్ పర్సన్ గా నియమిస్తే గ్రామీణ ప్రాంతాలకు భాగ్యలక్ష్మి సేవలు అందుతాయి అని ప్రజలు చర్చించుకుంటున్నారు. టిడిపి అధిష్టానం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం అయిన కుప్పంలో కీలక పదవులు ఇచ్చేందుకు అన్ని వర్గాల ప్రజల మద్దతును తీసుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. భాగ్యలక్ష్మి త్రిలోక్ లకు సంబంధించిన సామాజిక వర్గం కూడా భాగ్యలక్ష్మి వైపు మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. రెస్కో లాంటి ఉన్నత విలువలు కలిగిన సంస్థకు భాగ్యలక్ష్మి న్యాయం చేస్తారని ప్రజలు భావిస్తున్నారు. అధిష్టానం కూడా సమర్థనీయతను ఆధారంగా తీసుకొని నియామకాలు చేపట్టనున్నట్టు తెలిసింది.

# బిజెపి మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సంబరాలు



**గుర్రంపోడు: ఫిబ్రవరి 8,** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిన సంద ర్భంగా గుర్రంపోడ్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ ఆధ్వ ర్యంలో టపాకాయలు పేల్చి, స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ప్ర ధా న కార్యదర్శి ముసుగు పృథ్వీ ,మండల సీనియర్ నాయకులు తెలుకుంట్ల రవి, బిజెవైఎం మండల అధ్యక్షులు తూటుపల్లి రామకృష్ణ, బైరి గణేష్ ,జినుకల వెంకటేష్, వడ్డేగోని మణి ,నరేష్,,కట్టెబోయిన రమేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

## యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ కొత్త నాగరాజు



**గుర్రంపోడు: ఫిబ్రవరి 8** :త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గుర్రంపోడు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లా డుతూ గ్రామాలను అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని,పదేళ్లుగా కుంటుపడిన అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని పరుగులు పెట్టిద్దామని ఆయన అన్నారు.యువ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పరితపిస్తున్నాడని, నిత్యం వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ అన్ని రంగాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని ఆయన అన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, గ్రామాలు సమస్యలకు నిలియంగా మారాయని ఆయన అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేస్తే దున్నపోతుకు గడ్డి వేసి మేపిన చందం అవుతుందని ఆ యన అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకుపోతుందని అన్నారు.యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎన్నికల్లో చురుగ్గా పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

# ఎస్సీ కార్పొరేషన్ లోన్ లను వెంటనే మంజూరు చేయాలి

## సిపిఐ నాయకులు కామ్రేడ్ సిర్రా దేవేందర్




**ఆదిలాబాద్ : ఫిబ్రవరి 8,** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో సిపిఐ జిల్లా సహా య కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ 20 21-22 సంవత్సరంలో 234 మంది సబ్సిడీ లోన్ లకు అప్లై చేసుకున్నారన్నారు. ముగ్గురికి ఇచ్చి 231 మందికి నేటి వరకు వరకు సబ్సిడీ లోన్ లు రాలేదని తెలిపారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ లు అభివృద్ధి చెంద కుండా కుట్రలు చేసిందని,
ఎస్సీ కార్పొరేషన్ నిధులను వేరే పథకాలకు వాడుకొని ఎస్సీ కార్పొ రేషన్ ను తుంగలో తొక్కిందని మం డిప డ్డారు. ఇప్పుడున్న ప్రజా పాలనా ప్రభుత్వం దృష్టి సారి ంచి 231 మందికి సబ్సిడీ లోన్ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిప ్క్షంలో రానున్న రోజులలో అర్హుల అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి డి.హెచ్.పి.ఎస్ మరియు భారత కమ్యూనిస్టు పార్టీ పార్టీ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.హెచ్.పి.ఎస్ జిల్లా కన్వీనర్ నిమ్మల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి విజయ ఉత్సవం సందర్భంగా వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్లో ఘనంగా బిజెపి ఉత్సవాలు



**వర్ధన్నపేట ప్రతినిధి: ఫిబ్రవరి 8** ఢిల్లీ లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం తో శనివారం వం ్ధన్నపేట పట్టణం కేంద్రం లోని అంబేత్కర్ సెంటర్లో మండల్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, మీటా యిలు పంచి సంబురాలు జరుపుకున్న బీజేపీ నాయ కులు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు కొండేటి అనిత,జిల్లా ఉపా ధ్యక్షులు కొండేటి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్ రావు, నంపెల్లి యాకయ్య, పెద్దురి రాజు, బొంపెల్లి దేవేందర్ రావు, వి కే రాజు, విష్ణు, సోమిరెడ్డి, ఎలీషాలా రాకేష్, మల్లెపాక అనిల్, కొండేటి బాబు, ఆకోజు సాంబయ్య, కొండేటి మధు, మణికంఠ, మహంత్, దినేష్, నజీర్, వేణు, చందు, కొండేటి శ్రీనివాస్, శివ, అజయ్, రాజశేఖర్, ఎల్లస్వామి, ఆకోజు సాంబయ్య, నాగరాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో (బీజేపీ) విజయం సాధించడంతో

**మధ్యప్రదేశ్ లో ఎన్ హెచ్ 52 హైవే మద్నూర్ బిజెపి నాయకులు సంబరాలు**

**మద్నూర్: ఫిబ్రవరి 08,** కామారెడ్డి జిల్లా మద్నూర్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడంతో శనివారం రోజున మధ్యప్రదేశ్ లో ఎన్ హెచ్ 52 హైవే మీద మద్నూర్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా మద్నూర్ మండల్ బిజెపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ:- ఢిల్లీ దేశంలో మోడీ పరిపాలనను గమనించిన ప్రజలు బీజేపీకి విజయ రథం పడతున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తెప్పవర్ తుకారాం జిల్లా సెక్రటరీ కృష్ణ పటేల్, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ తులవార్ సంతోష్, శ్రీపద్ పటేల్, లూటే ప్రవీణ్ పాటిల్, గంగాధర్, బండివార్ ప్రవీణ్, గోవింద్ రాజ్,గడిగే శ్రీనివాస్, గాలప్ప,తదితలు పాల్గొన్నారు.

# బిటి రోడ్ పూర్తయిన సందర్భంగా కోనేరు కోనప్ప చిత్రపటానికి పాలాభిషేకం తీసిన గ్రామస్తులు



**సిర్పూర్ టౌన్: ఫిబ్రవరి 8,** కొముర‌ం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని కౌటాల మం డలం కుంబారి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి బీటీ రోడ్డు పూర్తయిన సందర్భంగా కోనేరు కోనప్ప చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామస్తులు, నాయకులు,అభిమానులు, కార్య కర్తలు.

# ఆర్టీసీ బస్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్న దహెగాంమండలవాసుల ఆవేదన

**ఏళ్ల తరబడి కలగా మిగిలిన ఆర్టీసీ బస్టాండ్**
**బస్టాండ్ నిర్మించండి,ప్రజల,**
**ప్రయాణికుల,కష్టాలు తీర్చండి.మహా ప్రభో**
**వారసంత భూఅక్రమణ కబ్జా**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 08** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గందహెగాం మండలం మారుమూల దట్టమైన అటవీ ప్రాంతలైనచుట్టూ గ్రామాలు. గత సంవత్సరాలనుండి బస్టాండ్ లేకఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండలం చుట్టూ ప్రక్కల గ్రామస్తులు నిత్యావసర సరుకుల కొరకు, వారసంత, ప్రభుత్వ కార్యాలయలకు వస్తుంపోతుంటారు. కనీసం ప్రభుత్వాలు, పాలకులు,మారిన బస్టాండ్ కొరకు ప్రతి పాదనలు పంపినా దాఖాలు లేవు. బస్టాండ్ లేక చెట్ల కింద, రోడ్ల ప్రక్కన, హోటల్లా,దుకాణాల ఎదుట బస్సుల కోసం నిరక్షస్తూ తీవ్ర ఇబ్బందులు ప్రయాణికులు, ప్రజలు ఎదుర్కొంటున్నామని, బస్సులు రోడ్డు పై నిలుపుతున్నారని,ఆవేదన వ్యక్తం చేసారు.అదే విదంగా వారసంతకుకేటాయించిన 5ఎకరాల స్థలము కబ్జాకు గురి యిందని, వారసంత కబ్జా చేసి అక్రమంగాకొంతమంది స్వాధీనం చేసుకున్నారని, ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు తెలిపారు ..ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకోని బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేయాలనీ స్థానికులు కోరుతున్నారు.

# వివాహ మహొత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట: 8 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం ముతోజీపేట గ్రామానికి చెందిన నర్సంపేట సొసైటీ మాజీ అధ్యక్షులు దూపటి అరుణ-ఆనంద్ గౌడ్ దంపతుల పుత్రిక సాయి ప్రసన్న గౌడ్ మరియు దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన సీనియర్ సాక్షి బ్యూరో చీఫ్ కోల జ్యోతి-వెంకటేషశ్వర్లు గౌడ్ దంపతుల ప్రథమ పుత్రుడు భరత్ కళ్యాణ్ గౌడ్ తో గిర్నీబావిలోని జి.ఆర్.బీ.ఏసీ ఫంక్షన్ హల్ లో శనివారం జరిగిన వివాహ వేడుకకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బీరం సంజీవరెడ్డి, టీ.యు.డబ్ల్యూ (ఐజెయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిఎచ్. శ్రీనివాస్, నాంపల్లి నంబూద్రిపాద్, పెండెం రామానంద్, తోకల శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ కార్పొరేషన్ చైర్మన్ గుండు సుధారాణి, వైస్ చైర్మన్ గుండేటి నరేందర్, పోలా నటరాజ్, సాక్షి జర్నలిస్ట్ బృందం గూడ రాజిరెడ్డి, అబ్బు వెంకట్ రెడ్డి, వీరగోని రాజు గౌడ్, ఆంధ్రజ్యోతి బ్యూరో తడుక రాజనారాయణ గౌడ్, నాడెం శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు:ఫిబ్రవరి 08** :గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన మోపూరి యాదగిరి రెడ్డి- పున్నమ్మ దంపతుల కనిష్ట కుమారుడు రవీందర్ రెడ్డి-ధరణి ల వివాహ మహొత్సవం శనివారం కొప్పోలు క్రాంతి ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ వివాహ మహొత్సవానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేకల నాగిరెడ్డి,
వరుడి సోదరుడు మోపూరి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలి




**రాయపర్తి: 8 ఫిబ్రవరి :** వరంగల్ జిల్లా, రాయపర్తి మండల కేంద్రంలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకా రంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమ్యూనిటీ కో' ఆర్డినేటర్ వెంకన్న మరియు యు.బి.ఐ.లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి. వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి హాజరయ్యారు.వెంకన్న మాట్లాడుతూ: ఆర్.బి.ఐ సహకారంతో రాయపర్తి మండల ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ నేరల పైన శ్రీధరణి స్వచంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం గ్రామ ప్రజలకు చాలా శ్రేయస్కారం.ఇప్పుడున్న సమాజంలో సైబర్ నేరాలు మిత్తిమీరిపోయాయి సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎక్కువ శాతం యువత ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు గురవుతున్నారని, యువత మాత్రమే కాకుండ సమాజంలో చాలావరకు కొందరు నష్టపోతున్నారని, కాబట్టి ప్రతి ఒక్కరు సైబర్ నేరగాళ్ల వలలో పడి నష్టపోకూడదని తెలిపారు. అనంతరం ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతూ: అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి.ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ రిసోర్స్ రమేష్ మాట్లాడుతూ: సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని, బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ రాజిరెడ్డి, వేంకటేశ్వర స్వయం మహిళ సంఘ అధ్యక్షురాలు ప్రావిణ్య, ప్రతినిధులు జానకి, బింద, మాలతి, రైతు క్లబ్ సభ్యులు కృష్ణ, సురేష్, సంస్థ ఫీల్డ్ ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, ప్రజలు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సుస్థిర పాలన.. దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు పట్ల హర్షం.. పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్**



**నారాయణతే డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 8** పెద్ద శంకరంపేట్... భారతదేశ అభివృద్ధి.. సుస్థిర పాలన భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోనం విట్టల్ అన్నారు.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో అత్యధిక స్థానాలు గెలుచుకోవడంతో శనివారం బిజెపి పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి.. నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.. మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని.. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే అగ్రగామి దేశం గా నిలుస్తుందని పేర్కొన్నారు.. ఢిల్లీలో ప్రజలు బిజెపికి అధికారం ఇవ్వడంతో అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ.. బి జె వై ఎమ్ అధ్యక్షులు బొగుడాల కృష్ణ.. టెన్కటి మాజీ సర్పంచ్ సుధాకర్.. రాజు పటేల్ సురేష్ ఆంజనేయులు వెంకటేశం అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులు స్మార్ట్ ఫోన్ లకు బానిసలు కావద్దు

**పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్**



**నారాయణఖేడ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8** మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ జిల్లా మేలుకొలుపు పోలీస్ కళాబృందం పెద్ద శంకరంపేట లోని సంస్కార్ విద్యాలయంలో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు.. పేట ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు వారి వ్యక్తిగత వికాసానికి అవసరమయ్యే ఆహారపు అలవాట్లు సోషల్ మీడియాలో విషయాలను సైబర్ నేరగాల నుండి అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.. స్మార్ట్ ఫోన్ లను జాగ్రత్తగా వాడాలని సూచించారు.. పోలీసులు సమాజాన్ని రక్షించడమే కాదు సమ సమాజ మార్గదర్శకులు అని, విద్యార్థులకు మంచి స్నేహితులని వివరించారు.. ఈ కార్యక్రమంలో మేలుకొలుపు కళాబృందం కోఆర్డినేటర్ ఏఎస్ఐ సురేందర్.. ఎస్ బి రాములు.. పాఠశాల కరస్పాండెంట్ సీతారాం రావు దేశ్పాండే విద్యార్థులు పాల్గొన్నారు..

# సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 8 పరిగి :** సంత్ శ్రీ సత్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి (ఫిబ్రవరి 15) రోజున సెలవు దినంగా ప్రకటించాలి.వికారాబాద్ జిల్లా తెలంగాణ గిరిజన లంబాడీల ఐక్యవేదిక ఇన్చార్జి..విస్లావత్ రమేష్ నాయక్, ఆయన మాట్లాడుతూ....గిరిజన బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సత్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఆప్షనల్ హాలిడే కాకుండా సాధారణ హాలిడే ప్రకటించి సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సేవాలాల్ మహారాజ్ జయంతిలి లిజరుపుకోవడానికి ఒక్కకొక జిల్లాకు ఐదు కొట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని, డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బంజారాలను గుర్తించి సంత్ శ్రీ సత్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.....ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించకపోవడం శోచనీయమన్నారు ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బంజారాల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా సంత్ శ్రీ సత్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలన్నారు.

# మా అమ్మను గృహనిర్బంధం చేశారు

**శ్రీనగర్:** తనను, తన తల్లి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీలను శనివారం గృహ నిర్బంధంలో ఉంచినట్లు పిడిపి నాయకురాలు ఇల్టిజా ముఫ్తీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో వీడియోను పోస్టు చేసారు. బుధవారం సైన్యం కాల్పుల్లో మరణించిన ట్రక్ డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించడానికి పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ సోపోర్‌కు వెళ్ళాలని అనుకున్నారు. ఆమె మాట్లాడతూ 'నా తల్లిని, నన్ను గృహ నిర్బంధంలో ఉంచారు. సైన్యం వసీం మీర్‌ను కాల్చి చంపిన సోపోర్‌ను సందర్శించడానికి ఆమె వెళ్లాల్సి ఉన్నందున మా గేట్లు మూసివేశారు' అని ఇల్టిజా ముఫ్తీ ఎక్స్ లో ఒక పోస్ట్‌లో తెలిపారు. మఖాన్ దిన్ కుటుంబాన్ని కలవడానికి నేను కథువాను సందర్శించా లనుకున్నాను. నన్ను బయటకు వెళ్లడానికి కూడా అనుమతించడం లేదు. ఎన్నికల తర్వాత కూడా కాశ్మీర్‌లో ఏమీ మారలేదు.

# కన్నుల పండుగగా మత్స్య గిరీంద్ర స్వామి కళ్యాణం

**– నిలబడే కళ్యాణం వీక్షించిన భక్తులు**







**శంకరపట్నం/ ఫిబ్రవరి 08** శంకరపట్నం మండలం కొత్తగట్టు మత్స్య గిరీంద్ర స్వామి కళ్యాణం భూదేవి లీలాదేవితో వేద పండితుల వేద మంత్ర మంత్రోత్సవాల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. మాఘమాసం ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం,నిత్యారాధన పంచామృత అభిషేకం ఉదయం 9 గంటలకు విశ్వక్సేన ఆరాధన, భగవత్ పుణ్య ఆలోచనము, రక్షాబంధనము,రుత్విక్ వరుణము, దీక్షా స్వీకరణ,దేవత వ్యానవము,వానస్తు పూజ,పటాధివాసం,ధ్వజారోహణం గరుడభలి కార్యక్రమాలు అర్చకులు జరిపించారు.మత్స్య గిరింద్ర స్వామి కళ్యాణం మృగశిర నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశ సుముహూర్తమున భూదేవి లీలాదేవితో యజ్ఞచార్యులు చిమిరాల రామకృష్ణమాచార్యులు ఆలయ అర్చకులు శేషం మురళీధర చార్యులు శేషం మాధవచార్యులు జరిపించారు.వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన విడపు వంశస్థులు స్వామివారికి పుస్తె మట్టెలు అందజేశారు.అందజేయగా ఆలయ అర్చకులు దేవాదాయశాఖ ధర్మకర్తలు పాలకవర్గం సభ్యులు ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.కళ్యాణం మహోత్సవానికి తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు కళ్యాణాన్ని ఎండలోనే నిలబడి వీక్షించారు.దేవాదాయ శాఖ అధికారులు పాలకమండలి తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.లికళ్యాణంలో పాల్గొన్న మహిళల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారని పలువురు మహిళలు తెలిపారులి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి మార్కెట్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,ఈవో సుధాకర్,ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఏపీవో శారద,ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# తాండూర్ లో రెచ్చిపోతున్న దొంగల ముఠా

**– వరుస చోరీలతో భయాందోళన గురవుతున్న ప్రజలు**





**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 8 తాండూరు :** పట్టణంలో వరుస చోరీలు కలవర పెడుతున్నాయి. పట్టపగలే దొంగతనాలు పాల్పడుతూ రెచ్చిపోతున్న దొంగలు.వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో మరో చోరీకి పాల్పడ్డారు. తాండూరు పట్టణానికి చెందిన ప్రజాతంత్ర రిపోర్టర్, ఇంట్లో భారీ చోరీకి పాల్పడ్డారు. శనివారం అంగన్వాడీ టీచర్ గా పని చేస్తున్న తన భార్య విధులకు వెళ్లిపోగా ఇతను ఇంటికి తాళం వేసి ఇతను వెళ్ళగా తాళం ఇరగొట్టిన దొంగలు ఇంట్లో చొరబడి 15 తులాల బంగారంతో పాటు నగదు ఎత్తుకెళ్లిన పరిస్థితి నెలకొంది. తిరిగి ఇంటికి వచ్చిన భార్యాభర్తలు ఇద్దరూ ఇంటి తాళం విడగొట్టడంతో లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో సామాన్లు అన్ని చిందరవందరంగా పడి ఉండడంతో బంగారము నగదు చూడగా లేకపోవడంతో ఇంట్లో దొంగలు పడ్డారని గమనించి పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూజ్ టీంతో పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు తెలిపారు. పరిగి పట్టణంలో వరుస చోరీలతో దొంగలు రెచ్చిపోవడంతో భయాందోళనకు గురవుతున్న పట్టణ ప్రజలు ఇదివరకే పట్టణంలో పలుమార్లు ఈ ఘటన చోటు చేసుకున్నప్పటికీ దొంగలను పట్టుకోవడంలో పోలీసులు లక్ష్యం వాయిస్తున్నారంటూ పలు ఆరోపణలు అయితే ఉన్నాయి నిఘాలోపంతోనే దొంగలు రెచ్చిపోతున్నారు. పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అందరు పట్టణంలో పోలీసుల నిఘాపించి చోరీ అనే అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.ం

# ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం జరిగింది

**పూడూరు మండల్ ఫిబ్రవరి 8** పూడూరు మండల్ వర్గీకరణ సమస్య ముగిసిందాలిరాజ్యాధికారం వైపు బహుజనులతో , దళితులు కలిసి అడుగులు వేస్తారాలిమీ మంచనపల్లి శ్రీనివాస్ (జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత) ఉపాధ్యాయులు అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి, పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులులి30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి పరిష్కార మార్గం చూపినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రివర్గ ఉప సంఘానికి దళిత సంఘాల, మేధావుల పక్షాన ముందుగా ధన్యవాదాలు.భారతదేశంలో కుల/వర్ణ వ్యవస్థఎన్నో వేల సంవత్సరాల నుండి గుడికి బడికి సమాజానికి దూరంగా ఉంచినటువంటి మన ధర్మ శాస్త్రం ఈ సమాజంలో నుండి దళిత బహుజనులను వారి యొక్క హక్కులను హరించింది అనడంలో అతిశయోక్తి లేదు. నేడు భారతదేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి మురుముకు గర్భగుడిలో ప్రవేశం లేదు అన్న అంశం మీ అందరికీ విదితమే. ఈ సమాజంలో అందరికీ సమానమైన సంపద ఉండాలని అందరూ సమానమని పోరాటం చేసిన కమ్యూనిజం ఈ దేశంలో అట్టడుగు వర్గాల కోసం పని చేసిందని తెలియజేసుకుంటూ, ఈ దేశంలో అన్ని వర్గాలకు విద్యను అందించాలని సమాజంలో వారికి సమానమైనటువంటి హక్కులు కల్పించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బోధించు! సమీకరించు!! పోరాడు!!! అనే నినాదంతో దళిత వర్గాల్లో ఒక ఆశను కేదెక్కించి అందుకోసం ఎన్నో నిద్రలేని రాత్రులు కలిపి రాజ్యాంగ రచనల్లో దళిత బహుజనులకు, మహిళలకు ప్రత్యేకమైనటువంటి హక్కులు కల్పించినటువంటి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ . సమాజంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం వారికి చేయూతనివ్వాలి రిజర్వేషన్లు కల్పించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో చూపించిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుచుకుంటున్నాయి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఈ దేశంలో ఉన్నటువంటి ప్రతి సమస్యకు పరిష్కారం మార్గం చూపినటువంటి మహా మేధావి.

వర్గీకరణ ఉద్యమం భారత రాజ్యాంగం ప్రకారం అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు అందాలని గౌరవ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఈదుమూడి లో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం పురుడు పోసుకుంది రాజ్యాంగం ప్రకారం రాజ్యం కల్పించిన అవకాశాలు అందరికీ అందాలని ఎస్సీ సామాజిక వర్గంలో వర్గీకరణ ఉద్యమం మాల సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కువగా లబ్ధి పొందారని ,మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు తక్కువగా లబ్ధి పొందుతున్నారని , ఎందుకోసం గత 30 సంవత్సరాల నుండి వర్గీకరణ ఉద్యమాన్ని తన భుజస్కంధాలపై వేసుకొని వివిధ పార్టీల, వివిధ కులాల ప్రతి ఒక్కరి సపోర్టును కూడగట్టుకొని వర్గీకరణ ఉద్యమాన్ని నడిపినటువంటి ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉంది. ఇందులో భాగంగానే 1996 సెప్టెంబర్ 10న ఉమ్మడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జస్టిస్ పి రామచంద్ర రాజు నేతృత్వంలో ఏక సభ్య కమిషన్ వేయడం జరిగింది, 2007 ఉషామేహర కమిషన్ వేయడం జరిగింది. అదేవిధంగా 2024 ఆగస్టున సుప్రీంకోర్టు సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షమీ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేయడం జరిగింది. సుప్రీంకోర్టు ఎస్సీ సామాజిక వర్గంలో ఉప కులాలు ఉన్నాయి అవి అన్ని హెూమోజీనియస్ కులాలు కావు (సజాతికావు) అందుకని ఎస్సీలలో వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని సూచన చేయడం జరిగింది.ఇందులో భాగంగా షమీ అక్తర్ గారు2011 జనాభా లెక్కల ప్రకారం, ఎస్సీ కులాలను మూడు విధాలుగా విభజించి వారికి రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది ఎస్సీ ఏ గ్రూపుకు 1 శాతం , గ్రూపుకు 9 శాతం, సి గ్రూప్ కు 5 శాతం, రిజర్వేషన్లు ఇచ్చి వర్గీకరించడం జరిగింది. అందులో భాగంగా ఎస్సీ మాల ఉపకులమైన నేతకాని కులం మాకు మాల సామాజిక వర్గం కులాల కేటాయింపులో అన్యాయం జరిగిందని మేము మాలలతో కలిసి ఉండమని మాల ఉపకులమైన నేతకాని సామాజిక వర్గానికి చెందిన పార్లమెంటు మాజీ సభ్యులు నేతకాని వెంకటేష్ బహిర్గతంగా తన నిరసనను గౌరవ మందకృష్ణ ఆధ్వర్యంలో తెలియజేయడం జరిగింది.అదేవిధంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న బైండ్ల మాదిగ ఉపకులం చెందిన కడియం శ్రీహరి గారిని మాదిగ మాతృ కులం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారు కడియం శ్రీహరి మా మాదిగ సామాజిక వర్గం కాదని మంత్రివర్గంలో మా మాదిగలకు స్థానం లేదని మాదిగకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని మాదిగ ఉపకులాన్ని మాదిగ మాతృ కులం ఉప కులాన్ని యాక్సెప్ట్ చేయలేదు.ఈ రెండు సందర్భాలలో వర్గీకరణ ఉద్యమం ఇంతటితో ఆగిపోతుందని వీరు ఇరువురు కలిసి బహుజన రాజ్యాధికారం కోసం పనిచేస్తారనేటటువంటి నమ్మకం ఎస్సీ సామాజిక వర్గంలో కనిపించడం లేదు, ఇందుకోసం దళిత బహుజన మేధావులు ఆలోచించి బహుజన రాజ్యాధికారం కోసం ప్రయత్నం చేయాలని కోరుతూ షమీ అక్తర్ చూపించిన విధంగా క్రిమిలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టాలిరిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలనే ఉద్దేశంతోనే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం మొదలైంది ఒకసారి అవకాశం తీసుకున్నవారు వారి సామాజిక వర్గ అభివృద్ధి కోసం వారు రిజర్వేషన్లను వదులుకోవాలని తద్వారా ఆ కులంలో ఉన్నటువంటి ఉపకులాలకు న్యాయం జరుగుతుందని చాలా సందర్భాలలో దళిత మేధావులు ఉద్యమకారులు మాట్లాడినటువంటి మాటలు విన్నాం. ఇందుకోసం గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు దళిత పక్షపాతి అదేవిధంగా మంత్రివర్గం అన్ని కులాలలో ఉన్నటువంటి మేధావులు, ప్రజా సంఘ నాయకులు ,ప్రతి ఒక్కరూ కలిసి రేవంత్ రెడ్డి గారిని ఒప్పించి వేరే రాష్ట్రాలలో వర్గీకరణ చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తూ హర్యానా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలు ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 20 శాతానికి పెంచి వర్గీకరించడం జరిగింది అదేవిధంగా తెలంగాణ లో ఉన్న మేధావులు ప్రజాస్వామ్యవాదులు ఇట్టి విషయం పై ప్రభుత్వాన్ని ఒప్పించి ఎస్సీ సామాజిక వర్గంలో ఉన్నటువంటి జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలని కోరుతూ.ఏది ఏమైనా ఎస్సీలలో మాల మాదిగ సామాజిక వర్గాలు వారి ఉపకులాల కన్నా ఎక్కువ ఫలాలు ఎక్కువ అభివృద్ధి చెందారు అన్న విషయం వాస్తవం. కాబట్టి ఎస్సీ ఉపకులాలను వారి యొక్క భావ భిప్రాయాన్ని బట్టి గ్రూపులుగా విభజించి ఎస్సీ మాదిగ ఉప కులాలను వర్గీకరించి ప్రభుత్వ పథకాలు అదేవిధంగా, అభివృద్ధి చెందని ఒక కులాలను ఒక గ్రూపుగా చేసి వారి జనాభా ప్రకారం కన్నా ఎక్కువ రిజర్వేషన్లు ఇస్తే ఆ ఉపకులాలు అభివృద్ధి చెందుతాయి. అదేవిధంగా మాల ఉపకులాలను విభజించి వారిని ఏ ఉపకులం ప్రభుత్వ పథకాలు సామాజికంగా ఆర్థికంగా వెనకబడి ఉన్నదో గ్రహించి వారికి ఒక గ్రూప్ చేసి వారి జనాభా కన్నా వారికి ఎక్కువ రిజర్వేషన్ కల్పించి ఉపకులాల అభివృద్ధి కోసం మాతృ కులాలు తమ రిజర్వేషన్లను తగ్గించుకోవాలని తదనంతరం ఎస్సీ సామాజిక వర్గం అభివృద్ధి చెందుతుందని ఈ విధంగా అభివృద్ధి చెందుతే ఎస్సీ ఉపకులాలలో వర్గీకరణ అంశం మళ్లీ పునరావృతం కాదని ఆశిస్తూ.



ఉపకులాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలిలిమనందరికీ తెలుసు ఏది ఏమైనా ఎస్సీ సామాజిక వర్గంలో మాల మాదిగ కులాలు ఎక్కువగా అభివృద్ధి చెందినది ఉపకులాలు వారి మాతృ కులాల కన్నా తక్కువ ఫలాలు తక్కువ అభివృద్ధి చెందిందన్న విషయం అందరికి తెలుసు కావున ప్రభుత్వాలు వారికి సరైనటువంటి సదుపాయాలు అవకాశాలు కల్పించి వారి అభివృద్ధి కోసం పాటుపడాలని కోరుకుంటూ ధన్యవాదాలు తో మీ మంచనపల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయులు అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి

# పల్లెల్లో మొదలైన స్థానిక సందడి

**- మార్చి లో గ్రామాల్లో కొత్త పాలకులు**
**- ప్రజల్లోకి ఆశావహులు**
**- బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు పార్టీల వ్యూహాలు**

**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 8 :** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి శుక్రవారం రాత్రి విడతలవారీగా స్థాని క సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించడంతో గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల అయినా పోటీలో ఉండేలా ఆశావాహులు సన్నద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కసరత్తులో భాగంగా వార్డులు, పంచాయతీల వారీగా ఓటరు జాబితా ఇప్ప టికే విడుదల కావడంతో ఒక్కసారిగా పల్లెల్లో ఎన్నికల వాతా వరణం వేడెక్కింది. ఓటరు జాబితా పట్టుకుని ఆశావాహ నేతలు సామాజికవర్గాల వారీగా లెక్కలు వేసుకుంటున్నారు.రిజర్వేషన్లు ఖరారు అయిన తరువాత అందుకు అనుగుణంగా ఆయా పంచాయతీలు,వార్డులనుంచి అభ్యర్థులను బరిలో దింపేందుకు ప్రధానరాజకీయ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. అదే విధంగా ఏ సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినా




సమర్థవంతంగా నిర్వహించేందుకు అ?ధికారయంత్రాంగం సైతం సిద్ధ మవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

**- ప్రజల్లోకి ఆశావాహులు..** గ్రామపంచాయతీ ఎన్నికల తేదీలను ఖరారు చేయడంతో ఆయా గ్రామాలలో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల వద్దతు కూడగట్టుకునే ప్రయత్నలు చేస్తున్నారు. ఇందుకోసం ఆశావహులు ప్రజల్లోనే ఉంటూ గ్రామాల్లో చిన్నా చితక శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా తాము పోటీల్లో ఉంటామనే సంకేతాలు ఇస్తున్నారు.

**- ఒక్కోగ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు**

కొన్నిచోట్ల ప్రజల్లో పేరున్న తాజామాజీలు మళ్లీ ప్రజల మధ్యే ఉంటుండగా మరికొన్ని చోట్ల అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తమదేనని తాము ఉంటేనే పనులు అవుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కోగ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో అదే పార్టీకి చెందిన సర్పంచ్‌లే 90శాతం నెగ్గారు.

**- అధికారం మాదే అంటున్న కాంగ్రెస్ శ్రేణులు**

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఈ సారి తమను ప్రజలు ఆదరిస్తారని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మరోపక్క అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే ప్రజా వ్యతిరేకత మూట కట్టుకుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను నమ్మే పరిస్థితిలో లేరని ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. చూడాలి మరి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీ అత్యధికంగా సర్పంచులు,ఎంపీటీసీలలు,జడ్పిటిసి లను కైవాసం చేసుకుంటుందో మరి కొద్ది రోజులు వేచి చూడాల్సిందే

# రుణగ్రహీతలకు రిలీఫ్ శుభవార్త. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ



**ముంబై:** రుణగ్రహీతలకు శుభవార్త. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లతో పాటు ఇప్పటికే తీసుకున్న రెపో ప్రామాణిక రుణాలపై ఈఎంఐల భారం కూడా తగ్గనుంది. ఎందుకంటే, కీలక వడ్డీ (రెపో) రేటును 0.25 శాతం తగ్గిస్తున్నట్లు ఆర్‌బీఐ శుక్రవారం ప్రకటించింది. దాంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగివచ్చింది. రెపో రేటును తగ్గించడం ఐదేళ్ల (2020 మే) తర్వాత ఇదే తొలిసారి. రెండున్నరేళ్ల సుదీర్ఘ యథాతథ స్థితి తర్వాత రెపోను సవరించడం కూడా ఇదే మొదటిసారి. అంతేకాదు, ఆర్‌బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టాక నిర్వహించిన తొలి ద్రవ్యపరపతి సమీక్షలోనే రేటు తగ్గింపునకు శ్రీకారం చుట్టడం మరో విశేషం. ద్వైమాసిక ద్రవ్యపరపతి సమీక్షలో భాగంగా సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన ఆరుగురు సభ్యుల మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) మూడు రోజులపాటు సమావేశమైంది. వృద్ధికి ఊతమిచ్చేందుకు వడ్డీ రేటును పావు శాతం తగ్గించాలని సభ్యులు ఏకగ్రీవంగా ఓటేశారు. పరపతి విధానంపై తటస్థ వైఖరిని మాత్రం అలాగే కొనసాగించాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. అత్తెసరు ఆదాయం, ధరాఘాతంతో సతమవుతున్న మధ్య తరగతి వర్గాలపై కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్లో వరాల జల్లు కురిపించింది. కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే వారికి రూ.12 లక్షల వరకు వార్షికాదాయంపై పన్ను ఊరట కల్పించింది. తాజాగా ఆర్‌బీఐ సైతం రుణగ్రహీతల కోసం వడ్డీ భారాన్ని తగ్గించింది. ఈ ఏడాది ఏప్రిల్ 7-9 తేదీల్లో తదుపరి సమీక్షను నిర్వహించనున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. చాలాకాలంగా ఎదురుచూస్తున్న రుణగ్రహీతలకు రెపో తగ్గింపుతో కొంత ఉపశమనం లభించనుందని, ఆర్థిక వృద్ధికి సైతం ఈ నిర్ణయం దోహదపడనుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఆర్‌బీఐ నిర్ణయాన్ని పారిశ్రామిక వర్గాలు స్వాగతించాయి. ముున్ముందు రెపో మరింత తగ్గేందుకు పునాదులు వేసిందన్నారు. పన్ను ఊరట ద్వారా వినియోగం పెంచేందుకు బడ్జెట్లో ప్రకటించిన చర్యలకు రెపో తగ్గింపు మరింత తోడ్పడనుందన్నారు. ఆర్థిక పునరుద్ధరణకు దోహదపడనుందన్నారు. రెపో పావు శాతం తగ్గింపుతో రియల్టీ రంగానికి ప్రత్యక్ష ప్రయోజనం కొంతేనని.. గృహాలకు డిమాండ్ పుంజుకునేందుకు వడ్డీ రేట్లు మరింత తగ్గాల్సిన అవసరం ఉందని క్రెడాయ్ అభిప్రాయపడింది. వాహన రంగం మాత్రం సంతోషం వ్యక్తం చేసింది. టూవీలర్లు, చిన్న కార్ల విక్రయాలు పెరిగేందుకు తోడ్పడవచ్చని అభిప్రాయపడింది. ధరలు తగ్గుముఖంవచ్చే ఆర్థిక సంవత్సరంలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం సగటు 4.2 శాతానికి తగ్గవచ్చని ఆర్‌బీఐ అంచనా వేసింది. 2024-25 ద్రవ్యోల్బణం అంచనాను మాత్రం యథాతథంగా 4.8 శాతంగా కొనసాగించింది. సరఫరా అవాంతరాలు ఎదురుకాని పక్షంలో, మెరుగైన ఖరీఫ్ దిగుబడితో ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టవచ్చని ఆర్‌బీఐ గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ట్రంప్ సుంకాల దెబ్బకు అంతర్జాతీయ మార్కెట్లో కమోడిటీలు, ఇంధన ధరల పెరుగుదల అవకాశాలు, వరదలు, తుపాన్లు వంటి ప్రకృతి విపత్తులతో ధరలు మళ్లీ పెరిగే ప్రమాదం లేకపోలేదన్నారు. 7 శాతానికి పైగా వృద్ధి సాధ్యమే..భారత్ 7 శాతానికి పైగా వృద్ధిని సాధించగలదని, మనం అందుకోసం ఆకాంక్షించాలని ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా అన్నారు. కాగా, వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో జీడీపీ వృద్ధి రేటు 6.7 శాతానికి పెరగవచ్చని ఆర్‌బీఐ అంచనా వేసింది. మెరుగైన రబీ దిగుబడితో పాటు పారిశ్రామికోత్పత్తిలో పునరుద్ధరణ ఇందుకు దోహదపడనున్నాయని మల్హోత్రా అన్నారు. అలాగే, ఈసారి బడ్జెట్లో ప్రకటించిన పన్ను ఊరటతో ప్రైవేటు వినియోగానికి ఊతం లభించనుందని, ఇది కూడా వృద్ధికి చోదకంగా పనిచేయనుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో మాత్రం వృద్ధి రేటు 6.4 శాతానికి పరిమితం కావచ్చని ప్రభుత్వం ఈ మధ్యనే అంచనాలను విడుదల చేసింది. బ్యాంకులకు ప్రత్యేక డొమైన్ నేమ్స్‌దేశీయ ఆర్థిక సేవల రంగంలో భారీగా పెరిగిన డిజిటల్ మోసాలకు మోసాలకు చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. భారత బ్యాంకులకు 'బ్యాంక్.ఇన్', నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలకు (ఎన్‌బీఎఫసీ) 'ఫిన్.ఇన్' ప్రత్యే కడొమైన్ నేమ్‌లను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ ఏప్రిల్ నుంచి బ్యాంకులకు బ్యాంక్.ఇన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం కానుందని, ఆ తర్వాత ఎన్‌బీఎఫసీలకు ఫిన్.ఇన్ డొమైన్ నేమ్‌లను ప్రవేశపెట్టనున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. కాగా, కార్డు లేకుండా ఆన్‌లైన్‌లో జరిపే అంతర్జాతీయ చెల్లింపుల్లో అదనపు ధ్రువీకరణను ప్రవేశపెట్టాలని కూడా ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది. భారత్‌లో జారీ చేసిన కార్డులతో జరిపే అంతర్జాతీయ చెల్లింపులకు అదనపు ధ్రువీకరణ ఇప్పటికే అమలులో ఉంది. జలాన్ కమిటీ సిఫారసులపై అంతర్గత సమీక్షఆర్‌బీఐ మిగులు నిధుల బదిలీకి సంబంధించి ఎకనామికల్ క్యాపిటల్ ఫ్రేమ్‌వర్క్ (ఈసీఎఫ)పై ఆర్‌బీఐ మాజీ గవర్నర్ బిమల్ జలాన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ చేసిన సిఫారసులపై అంతర్గత సమీక్ష కొనసాగుతోందని మల్హోత్రా తెలిపారు. ప్రస్తుతం ఈ ఫ్రేమ్‌వర్క్‌లో ఆకస్మిక అవసరాలు, నష్టాల కోసం బ్యాలెన్స్‌షీట్‌లో గరిష్ఠంగా 6.5 శాతం వరకు నిల్వను కేటాయించవచ్చు. గత ఏడాది ఆర్‌బీఐ రికార్డు స్థాయిలో రూ.2.11 లక్షల కోట్ల మిగులు నిధులను ప్రభుత్వానికి బదిలీ చేసింది. కేవలం ఈసారే పాలసీ సడలింపు!ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కేవలం ఈ సమావేశంలో ద్రవ్య పరపతి విధానాన్ని కాస్త సడలించడం జరిగిందని, తద్వారా రెపో రేటును 0.25 శాతం తగ్గించగలిగామని ఆర్‌బీఐ గవర్నర్ స్పష్టం చేశారు. ముున్ముందు సమీక్షల్లోనూ ఇదే వైఖరి ఉండబోదన్నారు. వృద్ధికి మద్దతిస్తూనే ద్రవ్యోల్బణాన్ని లక్ష్యం మేరకు నియంత్రించే దిశగా పరపతి విధాన వైఖరి ఉంటుందన్నారు. దీర్ఘకాలం పాటు ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి కట్టడి చేయాలని ఆర్‌బీఐ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితులు ఆందోళనకరంరూపాయి విలువ క్షీణత కూడా ద్రవ్యోల్బణంపై ఒత్తిడి పెంచుతోందన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే, దిగుమతుల భారం పెరిగి ద్రవ్యోల్బణం 0.30 శాతం మేర పెరిగే అవకాశం ఉందన్నారు. అయితే, రూపాయి మారకం విలువలో హెచ్చుతగ్గుల కంటే అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితులు ఆర్‌బీఐ పాలిట అతిపెద్ద ఆందోళనకర అంశంగా మారిందన్నారు. ఎందుకంటే, అంతర్జాతీయ అనిశ్చితులు ఆర్థిక వృద్ధి, పెట్టుబడి నిర్ణయాలు, వినియోగంపై ప్రత్యక్ష ప్రభావం చూపతాయన్నారు. బడ్జెట్ భళావచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా బాగుందని ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా అన్నారు. బడ్జెట్ ప్రకటనలు ఆర్థిక వృద్ధికి ఊతమివ్వడంతోపాటు ఆర్‌బీఐ ద్రవ్యోల్బణ నియంత్రణ లక్ష్యా నికి తోడ్పడేలా ఉన్నాయన్నారు. భారీ పన్ను ఊరటతో మధ్య తరగతి వర్గాల చేతుల్లోకి అదనంగా రూ.లక్ష కోట్లు అం దుబాటులోకి రానున్నాయని.. తద్వారా మార్కెట్లో వినియోగం పెరగనుందన్నారు.

# గృహ రుణాలపై తగ్గనున్న భారం

ఐదేళ్ల తర్వాత ఆర్‌బీఐ గృహ రుణాలు తీసుకునే వారికి శుభవార్త చెప్పింది. శుక్రవారం జరిగిన భేటీలో రెపో రేటును 6.5 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. దీంతో బ్యాంకులు కూడా గృహ, ఇతర రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించనున్నాయి. రెపో రేటు తగ్గింపుఐదేళ్ల తర్వాత ఆర్‌బీఐ గృహ రుణాలు తీసుకునే వారికి శుభవార్త చెప్పింది. శుక్రవారం జరిగిన భేటీలో రెపో రేటును 6.5 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. దీంతో బ్యాంకులు కూడా గృహ, ఇతర రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించనున్నాయి. రెపో రేటు తగ్గింపు ప్రభావం గృహ రుణాల ఈఎంఐలపై ఎలా ఉంటుందంటే? ప్రస్తుతం బ్యాంకులు మంచి పరపతి రేటింగ్ ఉన్న వ్యక్తులకు ఇచ్చే గృహ రుణాలపై కనీసం 9 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఇది 8.75 శాతానికి తగ్గనుంది. మంచి పరపతి రేటింగ్ ఉన్న ఒక వ్యక్తి 20 ఏళ్ల కాలానికి తాను తీసుకున్న రూ.30 లక్షల గృహ రుణంపై ప్రస్తుతం 9 శాతం వడ్డీ రేటు



చొప్పున నెలకు రూ.26,992 ఈఎంఐగా చెల్లిస్తున్నారు. బ్యాంకులు ఈ వడ్డీ రేటును 8.75 శాతానికి కుదిస్తే ఈ ఈఎంఐ భారం రూ.26,551కు తగ్గనుంది. అంటే నెలకు చెల్లింపు భారం 1.78 శాతం (రూ.480) తగ్గనుంది. ఏది బెటర్: ప్రస్తుతం గృహ రుణాలు తీసుకున్న వారి ముందు రెండు మార్గాలున్నాయి. అందులో ఒకటి తగ్గే వడ్డీ రేటుకు అనుగుణంగా ఈఎంఐల భారం తగ్గించుకోవడం. రెండోది ఈఎంఐ చెల్లింపు మొత్తాన్ని అలాగే ఉంచుకుని రుణ చెల్లింపు కాలపరిమితి తగ్గించుకోవడం. రెండో ఆప్షన్‌తో గృహ రుణం త్వరగా తీరిపోయి ఇల్లు పూర్తిగా సొంతమవుతుంది. ఇది ఎలాగంటే: ఒక వ్యక్తి ఏడాది క్రితం 20 ఏళ్లల్లో చెల్లించేలా తొమ్మిది శాతం వడ్డీ రేటుతో రూ.50 లక్షల గృహ రుణం తీసుకున్నాడనుకుందాం. ఈ వడ్డీ రేటు ప్రకారం రుణ కాల పరిమితి తీరేసరికి అతడు చెల్లించాల్సిన ఈఎంఐల మొత్తం దాదాపు రూ.58 లక్షలు. ఇప్పుడు వడ్డీ రేటు అర శాతం తగ్గితే 20 ఏళ్లలో చెల్లించాల్సిన ఈఎంఐల మొత్తం రూ.50 లక్షలకు తగ్గుతుంది. పాత ఈఎంఐనే కొనసాగిస్తే చెల్లింపు కాలపరిమితి 240 నెలల నుంచి 222 నెలలకు తగ్గుతుంది. అదే వడ్డీ రేటు పావు శాతం మాత్రమే తగ్గి, పాత ఈఎంఐ కొనసాగిస్తే చెల్లింపుల కాలపరిమితి 240 నుంచి 230కి తగ్గుతుంది.

# పైపైకి పసిడి, వెండి రేట్లు.. ఎంతకు చేరాయంటే..

దేశంలో బడ్జెట్ 2025 తర్వాత బంగారం వెండి ధరలు క్రమంగా పైపైకి చేరుతున్నాయి. దీనికి ముందు బులియన్ మార్కెట్లో 80 వేల లోపు ఉన్న పసిడి ధరలు, ఇప్పుడు 85 వేలు దాటి దూసుకెళ్తున్నాయి. ఈ క్రమంలోనే నేడు (ఫిబ్రవరి 8, 2025న) ఉదయం 6.25 గంటల నాటికివెబ్‌సైట్ ప్రకారం ఇంఫాల్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 85,210కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 78,109కు చేరింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి రేటు రూ. 84,710కి చేరగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 77,651కు చేరుకుంది. ఇదే సమయంలో హైదరాబాద్, విజయవాడలో 10 గ్రాముల బంగారం 24 క్యారెట్లకు రూ. 84,990గా ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.77,908 స్థాయికి చేరుకుంది. వెండి రేట్లు ఎలా ఉన్నాయంటే..ఇక నేటి వెండి రేట్ల విషయానికి వస్తే వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 95,300కి చేరుకోగా, హైదరాబాద్, విజయవాడలో కేజీ వెండి రేటు రూ. 95,610కి చేరింది.

దేశంలోని ప్రధాన నగరాల్లో 22 క్యారెట్, 24 క్యారెట్ బంగారం ధరలు చెన్నైలో రూ. 78,008, రూ. 85,100 ముంబైలో రూ. 77,779, రూ. 84,850 కోల్‌కతాలో రూ. 77,678, రూ. 84,740
బెంగళూరులో రూ. 77,843, రూ. 84,920 మధురైలో రూ. 78,008, రూ. 85,100
మణిపూర్‌లో రూ. 78,109, రూ. 85,210 ఢిల్లీలో రూ. 77,651, రూ. 84,710
హైదరాబాద్‌లో రూ. 77,908, రూ. 84,990 విజయవాడలో రూ. 77,908, రూ. 84,990
పాట్నాలో రూ. 77,743, రూ. 84,810 హాల్‌మార్క్ ఉన్నవి కొంటున్నారా లేదా..బంగారాన్ని కొనుగోలు చేసేటప్పుడు, ప్రజలు దీని నాణ్యత గురించి ఆలోచించాలి. కస్టమర్లు హాల్‌మార్క్ గుర్తు ఉన్న పసిడి మాత్రమే కొనుగోలు చేయాలి.



హాల్‌మార్క్ అనేది బంగారంపై ప్రభుత్వ హామీతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ద్వారా నిర్ణయించబడుతుంది. ఈ క్రమంలో బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి %×ూా% (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్క్ ఇస్తుంది. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 వంటి నంబర్లను ఇస్తారు. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9% రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను కలిపి ఆభరణాలు తయారు చేస్తారు.

# అంధుల క్రికెట్‌కు అజయ్ వీడ్కోలు



**హైదరాబాద్ :** అర్జున అవార్డు గ్రహీత, భారత అంధుల జట్టు మాజీ కెప్టెన్ ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 34 ఏళ్ల అజయ్ స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడుజిల్లా మాచర్ల. అజయ్ క్రికెట్ కెరీర్‌లో వన్డే, టీ20ల్లో కలిపి 101 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అజయ్ కెప్టెన్సీలో టీమిండియా 2016 ఆసియా కప్, 2017 టీ20 వరల్డ్‌కప్, 2018 వన్డే ప్రపంచకప్, 2022 టీ20 వరల్డ్‌కప్ సాధించింది. ఇక, 28 రాష్ట్రాలు పాల్గొన్న నగేష్ జాతీయ టీ20 క్రికెట్ టోర్నీలో ఆంధ్ర జట్టు విజేతగా నిలిచింది. శుక్రవారం బెంగళూరు వేదికగా ఢిల్లీతో జరిగిన ఫైనల్లో ఆంధ్ర 67 పరుగుల తేడాతో నెగ్గి, ట్రోఫీ సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆంధ్ర 20 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 251 పరుగులు చేసింది. అజయ్ 45 బంతుల్లో 104 పరుగులతో తన చివరి మ్యాచ్‌లో సెంచరీ కొట్టి కెరీర్‌ను ఘనంగా ముగించాడు. ఛేదనలో ఢిల్లీ 9 వికెట్లకు 184 పరుగులే చేసి ఓడింది. 19 ఏళ్ల తన సుదీర్ఘ కెరీర్‌లో సహకరించిన కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు అజయ్ కృతజ్ఞతలు తెలిపాడు.

# వచ్చేసింది..'ముక్కోణం'



**లాహోర్:** హెూరెత్తుతున్న టీ20 యుగంలో పూర్తిగా మసకబారిన ముక్కోణపు వన్డే సిరీస్‌కు మరోసారి రంగం సిద్ధమైంది. ఈనెల 19 నుంచి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తున్న చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఈ ముక్కోణపు సిరీస్ జరుగుతుండడం ఒకింత ప్రా ధాన్యతను సంతరించుకుంది. పాకిస్థాన్, న్యూజిలాం డ్‌తో పాటు దక్షిణాఫ్రికా ఈ సిరీస్‌లో తలపడుతున్నా యి. మూడు జట్లు ఒక్కో మ్యాచ్‌లో తలపడతాయి. ఆపై ఫైనల్ ఉంటుంది. ఇక..శనివారం జరిగే ప్రారంభ మ్యాచ్ లో పాకిస్థాన్-న్యూజిలాండ్ ఢీకొంటాయి. చాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు జరిగే వేదికలైన లాహెూర్, కరాచీల్లోనే ఈ సిరీస్ కూడా జరగనుంది. ముక్కోణపు సిరీసకు పాకిస్థాన్, న్యూజిలాండ్ పూర్తిస్థాయి జట్లతో బరిలోకి దిగుతున్నాయి. కానీ ఎస్ఏటీ20 లీగ్, గాయాల బెడదతో బలహీనపడిన జట్టుతో సఫారీలు అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. దక్షిణాఫ్రికా జట్టులో ఏకంగా ఆరుగురు అన్‌క్యాప్డ్ ఆటగాళ్లున్నారు. పాకిస్థాన్‌కు రిజ్వాన్, న్యూజిలాండ్‌కు శాంట్నర్, దక్షిణాఫ్రికా జట్టుకు బవుమా కెప్టెన్లుగా వ్యవహరిస్తున్నారు.

# ఎల్ఐసీ లాభం రూ.11,056 కోట్లు




**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగంలోని భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) డిసెంబరుతో ముగిసిన తృతీయ త్రైమాసికంలో రూ.11,056 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికం (రూ.9,444 కోట్లు)తో పోల్చితే లాభం 17 శాతం వృద్ధి చెందింది. డిసెంబరు త్రైమాసికంలో వ్యయ నిష్పత్తి తగ్గటం ఎంతగానో కలిసి వచ్చిందని ఎల్ఐసీ పేర్కొంది. కాగా త్రైమాసిక సమీక్షా కాలంలో నికర ప్రీమియం ఆదాయం రూ.1,17,017 కోట్ల నుంచి రూ.1,06,891 కోట్లకు తగ్గింది. మరోవైపు మొత్తం ఆదాయం కూడా రూ.2,12,447 కోట్ల నుంచి రూ.2,01,994 కోట్లకు తగ్గింది. ఈ కాలంలో వ్యయా లు రూ.18,194 కోట్ల నుంచి రూ.14,416 కోట్లకు తగ్గాయి. వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తుల్లో మార్పులు చేయటంతో పాటు వ్యూహాత్మకంగా వ్యవహరించటం ఎంతగానో కలిసివచ్చిందని ఎల్ఐసీ ఎండీ, సీఈఓ సిద్ధార్థ మొహంతి తెలిపారు.

# రూ.50,000లకే ఈ బుల్లి కారును మీ ఇంటికి తీసుకెళ్లండి

ఎలక్ట్రిక్ కార్ల ధరలు ఎంత ఎక్కువ ఉన్నాయో మీకు తెలుసు కదా? ప్రస్తుతానికైతే భారతదేశంలో అత్యంత చౌకైన ఎలక్ట్రిక్ కారు ఏందంటే డౌట్ లేకుండా కామెట్ అని చెప్పొచ్చు. ఈ కారును మీరు వెంటనే బుక్ చేసుకుంటే కేవలం రూ. 50,000 డౌన్ పేమెంట్ చెల్లించి ఇంటికి తీసుకెళ్లిపోవచ్చు. వివిధ వేరియంట్లు, రంగుల్లో లభించే కామెట్ ఫీచర్ల గురించి ఇక్కడ తెలుసుకుందాం రండి. చైనీస్-బ్రిటిష్ వాహన బ్రాండ్ కంపెనీ కామెట్ భారతదేశంలో అత్యంత చౌకైన ఎలక్ట్రిక్ కారు. ఇటీవల ఈ కంపెనీ ఎలక్ట్రిక్ కారు ధరలను పెంచింది. అయినప్పటికీ ఇప్పటికీ కామెట్ నే చౌకైన కారు. తక్కువ ధరకే ఎలక్ట్రిక్ కారు కొనాలనుకుంటే ఇది మీకు మంచి అవకాశం. ఈ కారు ఆన్-రోడ్ ధర, గురించి తెలుసుకుందాం. మీరు గాని ఈ కారు కొనాలనుకుంటే కేవలం రూ.50,000 డౌన్ పేమెంట్ చెల్లించి ఇంటికి తీసుకెళ్లొచ్చు. దీని కోసం మీరు బ్యాంకు నుండి రూ.7 లక్షల లోన్ తీసుకోవాలి. 8 % వడ్డీ రేటుతో 4 సంవత్సరాల లోన్ తీసుకుంటే మీరు ప్రతి నెలా రూ.17,130 చెల్లించాలి. మొత్తం 4 సంవత్సరాలలో బ్యాంకుకు రూ.8,22,240 చెల్లించాల్సి ఉంటుంది. వడ్డీ రేటు, డౌన్ పేమెంట్, లోన్ వ్యవధి మీ క్రెడిట్ స్కోర్, వివిధ బ్యాంకుల నిబంధనలను బట్టి మారవచ్చు. కాబట్టి లోన్ తీసుకునే ముందు బ్యాంకు రూల్స్ పూర్తిగా తెలుసుకోండి. కామెట్ నాలుగు వేరియంట్లలో లభిస్తుంది. అవి ఎగ్జిక్యూటివ్, ఎక్సైట్, ఎక్స్‌క్లూజివ్, 100వ వార్షికోత్సవ ఎడిషన్. దీని డిజైన్ పోలి ఉంటుంది. కామెట్ ప్లాట్‌ఫారమ్‌పై ఆధారపడి ఉంటుంది. ఇది నగరాల్లో నివసించే వారికి చాలా బాగుంటుంది. అవసరాలకు తగ్గట్టుగా దీన్ని వాడుకోవచ్చు. 145/ 70 టైర్ సైజుతో 12 అంగుళాల చక్రాలు ఉన్నాయి. ముందు భాగంలో డిస్క్ బ్రేక్‌లు, వెనుక భాగంలో డ్రమ్ బ్రేక్‌లు లభిస్తాయి. కామెట్ పొడవు 2974 వెడల్పు 1505 ఎత్తు 1640 వీల్‌బేస్ 2010 ఉంటుంది. టర్నింగ్ రేడియస్ కేవలం 4.2 మీటర్లు. ఇది ట్రాఫిక్ రద్దీగా ఉండే రోడ్లలో డ్రైవింగ్ చేయడానికి సులువుగా ఉంటుంది. ఇరుకైన ప్రదేశాలలో కూడా పార్కింగ్ చేయవచ్చు.




కామెట్ క్లోజ్డ్ ఫ్రంట్ గ్రిల్, ఫుల్ వెడల్పు స్ట్రిప్, స్లీక్ హెడ్‌ల్యాంప్‌ల వంటి ఫీచర్లను కలిగి ఉంది. పెద్ద డోర్లు, స్పోర్టీ అల్లాయ్ వీల్స్, ఫ్లాట్ రియర్ కూడా ఉన్నాయి. 10.25 అంగుళాల స్క్రీన్, టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, డిజిటల్ క్లస్టర్ కూడా ఉన్నాయి. వివిధ ఫీచర్లను యాక్సెస్ చేయడానికి వినియోగదారులు తమ పరికరాలను కనెక్ట్ చేయవచ్చు. మ్యూజిక్, టర్న్-బై-టర్న్ నావిగేషన్, వాతావరణ సమాచారం, లైవ్ ట్రాఫిక్ అప్‌డేట్‌లను అందిస్తుంది. ఈ కారు నీలం, ఆకుపచ్చ, నారింజ, ఎరుపు రంగులలో లభిస్తుంది. కామెట్ కారులో 17.3 బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఈ కారు 42 శక్తిని, 110 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనితో పాటు ఈ కారులో 3.3 చార్జర్ కూడా ఉంది. దీని సహాయంతో ఈ కారు ఐదు గంటల్లో 80 % వరకు ఛార్జ్ అవుతుంది. పూర్తిగా ఛార్జ్ కావడానికి దాదాపు ఏడు గంటలు పడుతుంది. అయితే 7.4 ఫాస్ట్ చార్జర్ సహాయంతో ఈ కారు కేవలం 2.5 గంటల్లో సున్నా నుండి 80% వరకు ఛార్జ్ అవుతుంది. ఈ కారు ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 230 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ పేర్కొంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పుష్ప-2 థ్యాంక్స్ మీట్.. బన్నీ ఏం మాట్లాడబోతున్నారు



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పుష్ప 2 ది రూల్' డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.1800 కోట్లు వసూలు చేసి రికార్డు సృష్టించింది. ఈ సినిమా విడుదలైన రోజు చోటుచేసుకున్న పరిణామాల రీత్యా చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం థాంక్స్ మీట్ కోసం ఏర్పాట్లు చేస్తోంది. శనివారం 5 గంటల నుంచి ఈ కార్యక్రమం మొదలు కానుంది. అల్లు అర్జున్, సుకుమార్, మైత్రి మూవీ మేకర్స్ టీమ్‌తోపాటు ఇతర చిత్ర బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంటారని సమాచారం.సంధ్య థియేటర్ ఘటన తర్వాత బన్నీ ఏ పబ్లిక్ మీటింగ్‌కు హాజరు కాలేదు. 'తండేల్' ప్రీ రిలీజ్‌కు ఆయన వస్తారని ప్రకటించారు. కానీ గ్యాస్ సంబంధిత సమస్యతో ఈ వేడుకకి హాజరు కాలేకపోయాని అల్లు అరవింద్ తెలిపారు. ఈ క్రమంలోనే నేడు జరగనున్న థాంక్స్ మీట్‌కు అల్లు అర్జున్ హాజరుకానున్నారని వార్తలు వస్తుండటంతో అందరి దృష్టి దీనిపై పడింది. అల్లు అర్జున్ స్పీచ్‌లో ఎలాంటి అంశాలు ప్రస్తావిస్తారా అని సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. సంధ్య థియేటర్ ఘటన, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాల గురించి ఆయన సింపుల్‌గా మాట్లాడవచ్చని టాక్ నడుస్తోంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా టీమ్ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప-2 బెనిఫిట్ షో ప్రదర్శించగా డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో థియేటర్‌కు వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు ఫ్యాన్స్ ఎగబడటంతో తొక్కిసలాట జరిగింది. ఈక్రమంలో రేవతి, ఆమె తనయుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. రేవతి మృతిచెందగా.. శ్రీతేజ్ ప్రస్తుతం కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు.


# అర్జున్ రెడ్డి సీక్వెల్ కు రంగం సిద్ధం, విజయ్ దేవరకొండ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో మరో సినిమా?




విజయ్ దేవరకొండ ను ఓవర్ నైట్ స్టార్ ను చేసిన సినిమా అర్జున్ రెడ్డి. సందీప్ రెడ్డివంగా డైరెక్ట్ చేసిన ఆసినిమా టాలీవుడ్ లో సంచలనంగా మారింది. విజయ్ దేవరకొండ ఇమేజ్ ను అమాంతం పెంచేసింది. చిన్న హీరోగా..సైడ్ క్యారెక్టర్లు చేస్తూ వస్తున్న విజయ్ దేవరకొండ.. ఈసినిమాతో ఒక్క సారిగా మాస్ హీరోగా అవతారం ఎత్తాడు. ఈసినిమాలో విజయ్ రఫ్ అండ్ రగ్డ్ లుక్ లో ఆయన చేసే పనులు.. ఓ వర్గం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అంతే కాదు యూత్ ను ఈ సినిమా ఊర్రూతలూగించింది.
పిచ్చెక్కిపోయారు యంగ్ స్టార్స్. విజయ్ కు లేడీ ఫాలోయింగ్ కూడా అమాంతం పెరిగిపోయింది. విజయ్ ను పిచ్చిగాప్రేమించడంమొదలు పెట్టారు. అర్జున్ రెడ్డి సినిమా వల్ల అటు విజయ్ కు ఇటు సందీప్ రెడ్డికి ఇద్దరికి డిమాండ్ పెరిగిపోయింది. సందీప్ రెడ్డి ఆ ఇమేజ్ ను వాడుకుని బాలీవుడ్ ను దున్నేస్తున్నాడు. ఇక విజయ్ మాత్రం ఆసినిమా తరువాత చేసిన గీత గోవిందం తప్పించి... ఆతరువాత వచ్చిన సినిమాలన్నీ వరుసగా ప్లాప్ లు అవ్వడంతో విజయ్ ఇమేజ్ కాస్త గట్టిగానే డ్యామేజ్ అయ్యింది.
ప్రస్తుతం విజయ్ ను చాలా వరకూ ఆడియన్స్ మర్చిపోయారనేచెప్పాలి. సాలిడ్ సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న విజయ్ దేవరకోండ.. చాలా ప్రయత్నాలు చేశాడు. ఎన్నో ప్రయోగాలు కూడా చేశాడు. ప్రతీ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేశాడు. కాని సాలిడ్ సక్సెస్ మాత్రం అందుకోలేకపోయాడు. మునుపటి క్రేజ్ ను దక్కించుకోవడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న విజయ్ దేవరకొండ.
తన హిట్ డైరెక్టర్లను కూడా రిపిట్ చేస్తున్నాడు. గీత గోవిందం సినిమాతో తనకు సూపర్ హిట్ అందించిన పరశు రామ్ తో ఫ్యామిలీ స్టార్ సినిమా చేశాడు విజయ్. కాని ఈసినిమా కూడా రౌడీ హీరోకు ఊరటను ఇవ్వలేకపోయింది. దాంతో తన ఉనికిని కాపాడుకోవడం కోసం విజయ్.. మళ్ళీ అర్జున్ రెడ్డి కాంబినేషన్ ను రిపిట్ చేయాలని అనుకుంటున్నట్టు తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగాతో అర్జున్ రెడ్డి సీక్వెల్ ను ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. అయితే ఇందులో నిజం ఎంత ఉందో తెలియదు.కాని.. ప్రస్తుతానికి ఇది రూమర్ గానే ఉంది. అయితే ఇది నిజమైనా.. ఈ కాంబినేషన్ ఇప్పట్లో కలిసే అవకాశం లేదనే చెప్పాలి. ఎందుకంటే సందీప్ రెడ్డి వంగా వరుస సినిమాలు కమిట్ అయ్యి ఉన్నాడు. అటు ప్రభాస్ తో పాన్ ఇండియా మూవీ త్వరలో స్టార్ట్ కాంబోతోంది. అది జరుగుతుండగానే అల్లు అర్జున్ తో మూవీ స్టార్ట్ అయ్యే అవకాశం కూడా ఉంది.

# రాంచరణ్ సినిమాని వెనక్కి నెట్టాలనుకోవడం తప్పు..ఆయనపై డైరెక్ట్ అటాక్ కి దిగిన అల్లు అర్జున్, అసలేం జరిగింది ?





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలు గతంలో చాలా సార్లు వైరల్ అయ్యాయి. కొన్నిసార్లు వివాదానికి దారితీశాయి. టాలీవుడ్ లో థియేటర్ల సమస్య అప్పుడప్పుడూ తలెత్తుతూ ఉంటుంది. పెద్ద చిత్రాలు ఒకేసారి రెండు మూడు రిలీజ్ అయితే ఇలాంటి పరిస్థితి తలెత్తుతుంది. ఈ సమస్యపై గతంలో లెజెండ్రీ డైరెక్టర్ దాసరి నారాయణరావు చాలాసార్లు మాట్లాడారు. ఒకేసారి సినిమాలు రిలీజ్ చేయడం వల్ల ఇండస్ట్రీకి నష్టం అని దాసరి తెలిపారు. అయితే 2015లో రాంచరణ్ నటించిన బ్రూస్ లీ, అనుష్క నటించిన రుద్రమదేవి చిత్రాల మధ్య వివాదం నెలకొంది. రుద్రమదేవి చిత్రంలో అల్లు అర్జున్ గోన గన్నారెడ్డి పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. బ్రూస్ లీ, రుద్రమ దేవి చిత్రాలు కేవలం వారం రోజుల గ్యాప్ లో రిలీజ్ అయ్యాయి. రుద్రమదేవి చిత్రం 2015 అక్టోబర్ 9న రిలీజ్ కాగా,, బ్రూస్ లీ చిత్రం అక్టోబర్ 16న రిలీజ్ అయింది. దీనితో రుద్రమ దేవి చిత్రం చాలా థియేటర్లు కోల్పోవలసి వచ్చింది. రుద్రమదేవి చిత్రం బాగా ఆడుతున్న సమయంలో బ్రూస్ లీ చిత్రాన్ని రిలీజ్ చేయడం కరెక్ట్ కాదని దాసరి అన్నారు. మరో వారం ఆలస్యంగా బ్రూస్ లీ వచ్చి ఉంటే రుద్రమదేవి చిత్రానికి మంచి వసూళ్లు వచ్చేవి అని తెలిపారు. స్టార్ హీరోల చిత్రాలకు పండుగలు అవసరం లేదు. వాళ్ళు ఎప్పుడు వస్తే అప్పుడే పండుగ. చేతకాని వాళ్ళు మాత్రమే తమ చిత్రాలని పండుగలకు రిలీజ్ చేద్దాం అనుకుంటారు అంటూ దాసరి విమర్శలతో విరుచుకుపడ్డారు. దీనితో అల్లు అర్జున్ డైరెక్ట్ గా దాసరికి కౌంటర్ ఇచ్చారు. రాంచరణ్ చిత్రాన్ని వెనక్కి నెట్టాలనుకోవడం తప్పు అని తెలిపారు. ఎందుకంటే మూడు నెలల ముందే బ్రూస్ లీ రిలీజ్ డేట్ ప్రకటించారు. రుద్రమ దేవి చిత్రం సెప్టెంబర్ లోనే రిలీజ్ కావలసింది. కానీ వాయిదా పడింది. అందువల్లే బ్రూస్ లీ చిత్రంతో అనుకోకుండా క్లాష్ ఏర్పడింది. ఎవరిదీ తప్పు లేదు. కాబట్టి బ్రూస్ లీ చిత్రాన్ని ఆలస్యం రిలీజ్ చేయాలని చెప్పడం భావ్యం కాదని అల్లు అర్జున్ అన్నారు.

# పక్కనోడి సినిమాని తొక్కేసే హీరోలు ఉన్నారు, ఎలా కుట్ర చేస్తారో తెలుసా.. ఫస్ట్ టైం ఓపెన్ అయిపోయిన చైతు





అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన తండేల్ చిత్రం శుక్రవారం రోజు థియేటర్స్ లోకి వచ్చింది.చైతు, సాయి పల్లవి లవ్ సీన్స్ పై మంచి రెస్పాన్స్ వస్తోంది. అయితే లాంగ్ రన్ లో వసూళ్లు ఎలా ఉంటాయో చూడాలి. ఎందుకంటే ఈ చిత్రం 80 కోట్ల భారీ బడ్జెట్ లో రూపొందించబడింది. చందూ ముండేటి దర్శకత్వంలో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మించారు. అల్లు అరవింద్ సమర్పకుడిగా వెనుక ఉండి ఈ చిత్రాన్ని నడిపించారు. నాగ చైతన్య తండేల్ ప్రమోషన్స్ లో భాగంగా పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ ఇంటర్వ్యూలో నాగ చైతన్య టాలీవుడ్ లో జరుగుతున్న నెగిటివ్ పబ్లిసిటీ, పిఆర్ టీమ్స్ హడావిడి, మీమ్ పేజెస్ గురించి నాగ చైతన్య ఓపెన్ అయ్యారు. టాలీవుడ్ లో నెగిటివ్ పిఆర్ సాగుతున్నట్లు చైతు అంగీకరించారు. ఒక హీరో సినిమా రిలీజ్ అవుతుంటే కావాలనే పిఆర్ టీమ్స్ తో నెగిటివ్ పోస్ట్ లు పెట్టించడం, మీమ్స్ క్రియేట్ చేయడం లాంటివి జెరుగుతున్నాయని చైతు ఓ ప్రశ్నలో భాగంగా అంగీకరించారు. అయితే తాను మాత్రమే ఈ నెగిటివ్ పిఆర్ కి దూరంగా ఉంటానని తెలిపారు. పక్కనోడి సినిమాని తొక్కేసి ఎదగాలనుకునే హీరోలు ఉన్నట్లు చైతు అంగీకరించారు. ప్రతి హీరో పి ఆర్ టీమ్ కోసం ఖర్చు చేయడం సహజం. అది వాళ్ళ పబ్లిసిటీకి మాత్రమే ఉపయోగపడేలా చూసుకోవాలి. అంతే కానీ పక్కనోడి సినిమాని తొక్కేసేలా ఉండకూడదు అని తెలిపారు. నా వరకు నేను నా చిత్రం రిలీజ్ అయినప్పుడు పిఆర్ కోసం ఖర్చు చేస్తాను అని చైతు తెలిపారు. కొందరు హీరోలు నెగిటివ్ పిఆర్ వెళ్లిరావచ్చు,

# ఫస్ట్ సినిమాతోనే రూ.100కోట్లు కొల్లగొట్టింది కట్ చేస్తే అన్నీ ఫ్లాప్ సినిమాలే, ఎవరా హీరోయిన్?



మొదటి సినిమాతోన వంద కోట్లు కొల్లగొట్టింది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. మరి ఆ హీరోయిన్ ఎవరు? ఆ కథేంటో చూస్తే సినిమా హిట్ అయితే అందులో నటించిన నటీనటులు, టెక్నీషియన్ల జీవితాలు మారిపోతాయి. హీరోహీరోయిన్ల కెరీర్‌లపై చాలా ప్రభావాన్ని చూపిస్తాయి. సినిమా హిట్ అయితే ఓవర్‌నైట్‌లో స్టార్స్ అయిపోతారు. ఇటీవల కాలంలో టాలీవుడ్‌లో చాలా మంది హీరోయిన్లు, హీరోలు ఇలానే ఓవర్‌నైట్‌లో స్టార్స్ అయిపోయారు.కట్ చేస్తే ఆ తర్వాత అన్నీ ఫ్లాప్ సినిమాలే పడటంతో ఫేడౌట్ అయ్యే పరిస్థితి నెలకొంది. అందులో భాగంగా ఓ హీరోయిన్ ఫస్ట్ సినిమాతోనే వంద కోట్ల హీరోయిన్ అనిపించింది. తర్వాత వరుసగా ఫెయిల్యూర్స్ చవిచూసింది. మరి ఆమె ఎవరు? ఆ కథేంటో చూద్దాం. మొదటి సినిమాతోనే వంద కోట్ల క్లబ్‌లో చేరిన హీరోయిన్ కృతి శెట్టి. సినిమాతో తెలుగు ఆడియెన్స్ కి పరిచయమైన విషయం తెలిసిందే. మెగా హీరో వైష్ణవ తేజ్ కూడా ఈ మూవీతోనే హీరోగా పరిచయం అయ్యారు. దర్శకుడు బుచ్చిబాబు సైతం దర్శకుడిగా పరిచయం అయ్యారు.ఇలా అంతా కొత్తవాళ్లు కలిసి చేసిన ఈ చిత్రంలో విజయ్ సేతుపతి నెగటివ్ రోల్‌ని పోషించడం విశేషం. ఈ సినిమా కరోనా సమయంలోనే విడుదలై భారీ విజయాన్ని సాధించింది.
వంద కోట్లకుపైగా కలెక్షన్లని వసూలు చేసింది. ముగ్గురిని స్టార్స్ చేసింది. హీరో, హీరోయిన్, దర్శకుడు సక్సెస్ అయ్యారు. అయితే కృతిశెట్టికి ఆ తర్వాత వరుసగా హీరోయిన్‌గా ఆఫర్లు వచ్చాయి. ఒకేసారి సినిమా అవకాశాలు క్యూ కట్టడంతో తాను కూడా ఓకే చెప్పింది. పెద్ద హీరోల సినిమాల్లో ఛాన్స్ లంటే ఎవరు మాత్రం నో చెబుతారు. కృతి శెట్టి అదే చేసింది. కానీ ఆ తర్వాత సినిమాలన్నీ నిరాశ పరిచింది. నానితో చేసిన శ్యామ్ సింగరాయ్ యావరేజ్‌గా ఆడింది. నాగచైతన్యతో చేసిన కూడా యావరేజ్‌గా ఆడింది.

# జైలర్, క చిత్రాల నటుడి భార్య సీమంతం ఫోటోలు.. అతడికి 47, ఆమెకి 45.. ఈ వయసులో తల్లిదండ్రులుగా




కామెడీ నటుడు రెడిన్ కింగ్స్లీ తన 47వ ఏట, 2023లో తన ప్రేయసి, సీరియల్ నటి సంగీతను వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం సంగీత గర్భవతి. వారి సీమంతం వేడుకకు ముందు తీసిన కొన్ని ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.తెలుగు సినిమాల్లో కామెడీ నటుడిగా ఎంట్రీ ఇచ్చే ప్రతి ఒక్కరూ స్థిరమైన స్థానాన్ని సంపాది ంచుకోలేరు. ప్రతిభ, తనదైన శైలి ఉన్నవారే విజయం సాధిస్తారు.రెడిన్ కింగ్స్లీ తనదైన ప్రత్యేకమైన శైలిని కలిగి ఉన్నారు. డ్యాన్సర్‌గా కెరీర్ ప్రారంభించిన రెడిన్ కింగ్స్లీ, వ్యాపారవేత్తగా మారి, ప్రస్తుతం విజయవంతంగా కొనసాగు తున్నారు. సినిమాపై ఆయనకున్న ఆసక్తిని రెట్టింపు చేసింది దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్. సింబుతో ఆయన దర్శకత్వం వహించిన వేట్టై మారన్ సినిమాలో రెడిన్ కింగ్స్లీకి కామెడీ పాత్ర ఇచ్చారు. కానీ, ఆ సినిమా విడుదల కాలేదు. నయనతారతో నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన కోలమావు కోకిల సినిమాలో కూడా రెడిన్ కింగ్స్లీ కామెడీ పాత్రలో నటించారు. ఈ సినిమా నయనతారకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ సినిమా మంచి వసూళ్లు సాధించింది.ఆ తర్వాత శివకార్తికేయన్‌తో 'డాక్టర్' సినిమాను దర్శకత్వం వహించిన నెల్సన్, రూ.100 కోట్ల వసూళ్ల దర్శకుడిగా మారారు. విజయ్‌తో ఆయన దర్శకత్వం వహించిన బీస్ట్ సినిమా పరాజయం పాలైంది.

# రెండు భారతీయ చిత్రాలకు నిరాశే.. స్క్విడ్ గేమ్2 కొట్టేసింది



సినీ పరిశ్రమలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుక ఘనంగా జరిగింది. శాంటా మోనికాలోని బార్కర్ హ్యాంగర్‌లో క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుక వేదికైంది. వివిధ భాషలకు చెందిన చిత్రాలు వివిధ కేటగిరీల్లో పోటీపడగా వాటిలో కొన్ని సినిమాలు విజేతలుగా నిలిచి అవార్డులు సొంతం చేసుకున్నాయి ఈ అవార్డుల్లో సమంత, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రలో రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన 'సిటడెల్ : హనీ బన్నీ' వెబ్ సిరీస్ పోటీపడింది. ఉత్తమ విదేశీ భాష సిరీస్‌ల జాబితాలో నామినేట్ అయిన 'సిటడెల్' అవార్డును గెలుచుకోలేకపోయింది.దీనిపై 'స్క్విడ్ గేమ్2' ఉత్తమ విదేశీ భాషా సిరీస్‌గా అవార్డును సొంతం చేసుకుంది. దీంతో స్క్విడ్ గేమ్ బృందానికి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్'కూడా ఉత్తమ విదేశీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో పోటీపడింది. ఈ చిత్రం కూడా నిరాశ మిగిల్చింది. దీంతో మన దేశం నుంచి ఈ పోటీల్లో నిలిచిన రెండూ అవార్డులు గెలుచుకోలేకపోయాయి.

# టైటిల్ కోసం కసరత్తులు మొదలు



మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. తదుపరి షెడ్యూల్ కూడా త్వరలోనే మొదలు కానుంది. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఆయనపై కూడా లుక్ టెస్ట్ నిర్వహించారని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉందట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌ని తీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది. 'మహారాజ్' 'గరుడ' అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా 'జనరేషన్' అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. ఈ కథకు తరతరాల లింక్ ఉంది. అందుకే అలాంటి టైటిల్ యాప్ట్ అని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఏ విషయాన్నీ రాజమౌళి బయటకు రానివ్వడం లేదు. ప్రియాంక చోప్రాని ఎంచుకున్న సంగతి కూడా అధికారికంగా ప్రకటించలేదు. మీడియాలో ఎన్ని కథనాలు వచ్చిన రాజమౌళి అండ్ కో నుంచి ఎలాంటి స్పందన లేదు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861